ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 129 పేజీలు: 16 వెల: 6.50

అభివృద్ధితోపాటు సామాజిక అభ్యున్నతి: ప్రధాని

ఉక్రెయిన్‌పై 479 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా 5లో

# సంస్కరణలకు ప్రజల మద్దతు

● విశాఖను ముంబయిలా తీర్చిదిద్దే చర్యలు ● వాట్సప్ గవర్నెన్స్‌తో సమర్థంగా సేవలు ● పేదరికం లేని ఏపియే ప్రభుత్వ లక్ష్యం ● 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూన్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా విధానంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణలకు ప్రజలను మంచి మద్దతు లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖనగరానికి అనేక పరిశ్రమలు, ఐటీసంస్థలువస్తున్నాయి. విశాఖ రైల్వేజోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం- బనకచర్ల అనుసంధానం చేస్తామన్నారు. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందన్నారు. ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాల (విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్లు)ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగాఉన్నదేశం ఇండియా అనిఅన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్‌టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఎపిని తయారు చేస్తామని.. అందుకే పి4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు.
ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరోకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు.పరిశ్రమల అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు >>2


సోమవారం వర్చువల్‌గా స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు


సోమవారం ఏలూరులో రేషన్ షాపును తనిఖీచేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## 80 శాతం మందికి రేషన్
# సరఫరా పూర్తి

వృద్ధులు, దివ్యాంగులకు ప్రతినెలా 5వ తేదీ లోపు ఇంటివద్దనే రేషన్ అందజేత

12 నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం: మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు,జూన్,9: ప్రభాతవార్త:** ఖచ్చితమైన తూకంతో రేషన్ సరుకులు అందిస్తామని, ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నది కూటమి ప్రభుత్వమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం ఏలూరులోని షాపు నెం. 74 చౌక ధరల దుకాణాన్ని, స్థానిక ఈదర సుబ్బమ్మ నగరపాలక ఉన్నత పాఠశాలను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి మంత్రి >>2

## ప్రైవేటును మించి ప్రభుత్వ
# విద్యను తీర్చి దిద్దుతాం

## షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేష్

**పార్వతీపురం (మన్యం జిల్లా),జూన్ 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ విద్యా వ్యవస్తను ప్రైవేటు రంగానికి మించి అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తెస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అహర్నిశలు కష్టపడుతున్నామని, సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియేట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డ్స్-2025 లో భాగంగా మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన 95 మంది, ఇంటర్మీడియేట్‌లో ప్రతిభ కనబర్చిన 26 మందికి మంత్రి లోకేష్ అవార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మెరుగైన ఫలితాల సాధనకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పుస్తకాలు,మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టామని అన్నారు. ఇది సంస్కరణల్లో తొలి అడుగు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బిడ్డలూ.. మీ ప్రతిభను గుర్తించే బాధ్యత నాది అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి మీ పాఠశాలలకు సేవ చేయాలని సూచించారు. మీ జూనియర్‌లకు గైడ్ చేయడం ద్వారా వారికి స్ఫూర్తి నివ్వాలని అన్నారు. ఈ రోజు మీరు సాధించిన విజయాలు భారతదేశానికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదరికం నుంచి బయటపడటానికి చదువే ఏకైక మార్గమని ఆయన నొక్కి చెప్పారు. జీవితంలో ఏం కోల్పోయినా చదువును ఎవరూ దూరం చేయలేరని అన్నారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు కొత్త జీవితం ప్రారంభమవుతుందని ఒకసారి మీరు పక్కదారి పడితే జీవితాలు నాశనం అవుతాయని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తన తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. యువగళం పాదయాత్రలో చంద్ర >>2


సోమవారం పార్వతీపురంలో ఉత్తమ విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేస్తున్న మంత్రి నారా లోకేష్

# శరవేగంగా రహదారుల నిర్మాణం

## ఈ యేడాది 1040 కి.మీ. జాతీయ రోడ్ల లక్ష్యం: సిఎం

**విజయవాడ జూన్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంతటా రహదారుల నిర్మాణంలో ఒక నిర్దిష్ట కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. జాతీయరహదారుల అనుసంధానంతో రాష్ట్రీయరహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే జంక్షన్లుకు అనుసంధానం రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు, దీని వలన రాష్ట్రానికి పటిష్టమైన రవాణా వ్యవస్థతో పాటు ఆర్ధికపరంగా ఆదాయ వనరులు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించతలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని చెప్పారు.
సోమవారం సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి... ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ >>2



ఆర్‌బీఐ రీటెయిల్ డైరెక్ట్ మొబైల్ యాప్ ప్రయోజనాలు:
- గవర్నమెంట్ సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి ప్రవేశం చేతి వేళ్లలోనే
- తక్షణమైన లాగిన్, సరళమైన యూజర్ ఇంటర్‌ఫేస్ మరియు సులువైన గమనాగమనము
- వివిధ రకాల చెల్లింపు మార్గాలు - యూపీఐ, నెట్ బ్యాంకింగ్ మరియు NACH
- మెచ్యూరిటీకి గ్యారెంటీడ్ రాబడులు, బ్రోకరేజ్ ఉండదు, ఏ ఇతర రుసుములూ ఉండవు

మరిన్ని వివరాల కొరకు https://rbiretaildirect.org.in సందర్శించండి
మాకు వ్రాయండి: support@rbiretaildirect.org.in
జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## తెలంగాణ హైకోర్టులో మళ్లీ శ్రీలక్ష్మి విచారణ
### ఓబులాపురం మైనింగ్ కేసు



**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్‌కేసులో ప్రస్తుత ఎపి సీనియర్ ఐఎఎస్ అధికారిణి, నాటి గనుల శాఖ కార్యదర్శి శ్రీలక్ష్మి పాత్రపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం నుంచి విచారణ జరగనుంది. 2022లో ఓబుళాపురం గనుల గోల్ మాల్‌లో శ్రీలక్ష్మి పాత్రపై సిబిఐ సమర్పించిన ఆధారాలు సరిగ్గాలేవని తెలంగాణ హైకోర్టు ఆమెను ఈకేసునుంచి డిశ్చార్జ్ చేయడం తెలిసిందే. దీనిపై సిబిఐ అధికారులు సుప్రీం కోర్టులో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టును సిబిఐ సుప్రీం కోర్టులో సవాల్ చేయడంతో దీనిపై స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం తెలంగాణ హైకోర్టుతీర్పును పక్కనపెట్టింది. దీంతో >>2

## పిఎస్‌ఆర్‌కు హైకోర్టు షాక్
# బెయిలు పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్‌ఆర్ ఆంజనేయులుకు ఎపి హైకోర్టు షాక్ ఇచ్చింది. ఎపిపిఎస్సీ గ్రూప్ 1 ప్రశ్నా పత్రాల మూల్యాంకనం కేసులో సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్‌ఆర్ ఆంజనేయులుతోపాటు ఏ2 దాత్రి మధు బెయిల్‌పిటిషన్‌ను హైకోర్టు >>2


విశాఖ రైల్వే జీఎం కార్యాలయం, ఇన్‌సెట్‌లో జీఎం సందీప్ మాథుర్

## ఆగస్టు 15 నుంచి
# విశాఖ జోన్ నిర్వహణ
## 21న ప్రకటించనున్న ప్రధాని మోడీ

### జిఎం సందీప్ మాథుర్ త్వరలో బాధ్యతల స్వీకరణ

**గుంతకల్లు రైల్వే,జూన్ 9,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15నుండి ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ నిర్వహణ కార్యకలాపాలు ప్రారంభంకానున్నట్లు రైల్వే బోర్డు అధికార అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం కేంద్రప్రభుత్వం ఎపిలో కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు నాటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ 2019-24 మధ్య ఒఎస్‌డిలను కేంద్రం నియమించింది. ఈ సమయంలో ఇద్దరు అధికారులు ఓఎస్‌డిలుగా విధులు నిర్వర్తించి డిపిఆర్‌ను రూపొందించి రైల్వే బోర్డుకు సమర్పించారు.దీంతో రైల్వే శాఖ విశాఖ రైల్వేజోనల్ ప్రధాన కార్యాలయం >>2

# నేటినుంచి మళ్లీ వర్షాలు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఎండలతోమండిపోతోంది. తీవ్ర ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆదివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం పలు జిల్లాల్లో సగటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు ఉన్నాయి.రాష్ట్రంలో సోమవారం మాదిరిగానే మంగళవారం ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని, గాలిలో తేమ శాతం తక్కువగా ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. ఇదే సందర్భంలో రాయలసీమ, కోస్తాలో కొన్నిచోట్ల వర్షాలు కురిశాయి. 11వ తేదీ నుంచి ఒక మోస్తరు మొదలుకొని భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.ఈ నెల 14వ తేదీ వరకు ఎపిలోని పలుప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి వెల్లడించింది. ఈ నెల 11వ తేదీన బంగాళాఖాతంలో మొదటి అల్పపీడన, ఆ తర్వాత 14న రెండో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఆదివారం ఏర్పడిన ఉపరితల ఆవర్తనం రానున్న మరో రెండు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది బంగాళాఖాతంలో ఉత్తరం వైపుగా పయనిస్తుందని, దీని ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు.

10-6pg2exHMNWJQE.qxd:10-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1





బెర్లిన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద సోమవారం యోగా ప్రదర్శన జరిగిన దృశ్యం

# పెట్టుబడుల సాకారం దిశగా అడుగులు

## వచ్చే ఆరు నెలలూ శకుస్థాపనలే: మంత్రి భరత్

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్ తెలిపారు. పారిశ్రామికవేత్తల పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో రాష్ట్ర బ్రాండింగ్ దెబ్బతిందని పేర్కొన్నారు. 'ఎక్స్' వేదికగా మంత్రి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్ది నెలల పాటు బ్రాండింగ్‌ను పునరుద్దరించడానికే సరిపోయిందన్నారు. గత ప్రభుత్వంలో పెట్టుబడులు పెడతామని వచ్చిన వారితో కనీసం మాట్లాడటంకూడా కష్టమైంది. మేం అలా కాదు. పారిశ్రామికవేత్తలు చెప్పేది వింటున్నారు. సానుకూలంగా ఆలోచిస్తున్నాం. వారికి ఎప్పటికప్పుడు సమాధానాలు పంపుతున్నాం. గతంలో పెట్టుబడులుతోవచ్చి వెనక్కి వెళ్లినవారు కూడామళ్లీ సంప్రదింపులు జరుపుతున్నారు అని పేర్కొన్నారు. ఒప్పందాలు కుదుర్చుకొని అంకెలు చెప్పడం కాకుండా...అవి నిర్మాణాలు ప్రారంభించే దిశగా చర్యలుచేపట్టింది. యేడాదిలో ప్రభుత్వం నిర్వహించిన 6 ఎస్ఐపీబీ సమావేశాల్లో పెట్టుబడుతు, మౌలిక సదుపాయాలు, ఏపీఐఐసీ. ఐటీ రంగాల్లో రూ.2,96,157 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. వాటితో ఒప్పందాన్ని కుదుర్చుకునే సమయంలో పరిశ్రమ స్థాయిని బట్టి ఉత్పత్తిలోకి తెచ్చేందుకు గడువు నిర్ధేశించింది. అందుకనుగుణంగా పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరిపి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం 76 భారీ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చింది. వాటి ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు అంగీకరించాయి. వాటిలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ప్రతిపాదనలు మినహాయించి...పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ రంగాల్లో రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలపై పరి శ్రమల శాఖ దృష్టి పెట్టింది. ప్రాజెక్టులను కేటగిరీలుగా విభజించి, వాటి పర్యవేక్షణ భాధ్యతలను అధికారులకు అప్పగిస్తారు. ప్రాజెక్టులకు ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన అనుమతులను వేగంగా పూర్తి చేయడంతో పాటు శంఖుస్థాపనలు చేసేందుకు ఉన్న అడ్డంకులను వీరు పరిష్కరిస్తారు.

# 6 వేలు దాటిన కరోనా కేసులు

## 65కు చేరిన మృతులు

**న్యూఢిల్లీ, జూన్ 9:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత నెల రోజుల నుంచిమళ్లీ కోవిడ్19 కొత్త కేసులు పెరుగుతున్నాయి. సింగపూర్, హాంకాంగ్‌ల తర్వాత ఆసియాలో భారత్‌లోనే అత్యధికంగా కేసులు నమోదు కావడం గమనార్హం. ఇక, దేశంలో ప్రస్తుతం కరోనా యాక్టివ్ కేసులు 6,500కి చేరువలో ఉన్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. సోమవారం ఉదయం 10 గంటల వరకు గత 24 గంటల్లో కొత్తగా 358 మందికి వైరస్ నిర్ధారణ అయింది. అత్యధికంగా కేరళలో కేసులు నమోదుకాగా, ఆ తర్వాతి గుజరాత్, పశ్చిమ్ బెంగాల్, ఢిల్లీ, మహారాష్ట్రలో ఉన్నట్లు తెలిపింది. కేరళలో గడిచిన 24 గంటల్లో ఏడు కేసులు నమోదుకాగా అక్కడ మొత్తం కేసుల సంఖ్య 1957కి చేరింది. గత 24 గంటల్లో ఒక్క కరోనా మరణం కూడా నమోదుకాలేదని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఈ ఏడాది కరోనాతో ఇప్పటి వరకూ 65 మంది మృతిచెందారు. మహారాష్ట్రలో అత్యధికంగా 18 మంది చనిపోయారు. తర్వాతి కేరళ 15, కర్ణాటక 9, ఢిల్లీ 7, తమిళనాడు 6, ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ లలో రెండు, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా 42 కేసులు నమోదుకాగా అక్కడ యాక్టివ్ కేసులు 728కి చేరాయి. కొత్తగా అరుణాచల్ ప్రదేశ్, మిజోరామ్, చండీగఢ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్‌లో కరోనా కేసులు నమోదయ్యాయి. గడచిన 24 గంటల్లో 624 మంది కరోనా నుంచి కోలుకున్నారు. దీంతో జనవరి 2025 నుంచి ఇప్పటి వరకూ కరోనా నుంచి 6,861 మంది కోలుకున్నట్లు కేంద్రం వెల్లడించింది.

## మళ్లీ శ్రీలక్ష్మి విచారణ

>> పాటు ఓబుళాపురం గనుల గోల్‌మాల్‌లో శ్రీలక్ష్మీ పాత్రపై మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలని గత మే నెలలో సిబిఐని ఆదేశించింది, కాగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు ఓబుళాపురం గనుల గోల్‌మాల్‌లో శ్రీలక్ష్మీ పాత్రపై మరోసారి విచారణను సిద్ధమవుతోంది. మంగళవారంనుంచి ఈ విచారణ మొదలు కానుంది. కాగా ఇదే కేసులో శిక్షలు పడి చంచల్‌గూడ జైల్లో వున్న బిజెపి ఎంఎల్‌ఎ గాలి జనార్ధన్ రెడ్డి సహా ఇతర నిందితులు సిబిఐ కోర్టు తీర్పును సవాల్ చేయడంపైనా హైకోర్టులో విచారణ జరగనుంది.

## తీర్చి దిద్దుతాం

>> గిరి నియోజక వర్గంలో ఒతల్లి ఆవేదన చూశాక డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని గుర్తించి డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ ప్రారంభించినట్లు ఆయన వివరించారు. డ్రగ్స్‌పై మన ప్రభుత్వం యుద్ధం చేస్తున్నదని స్పష్టంచేశారు.

### వారం - వర్జ్యం

తేది : 10-06-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
చతుర్దశి ఉ.11.34
అనూరాధ సా.5.59
వర్జ్యం రా.12.05-1.50
దు.ఉ.8.12-9.04, 2) రా.11.55-12.47
శుభసమయం : ఉ.5.15-6.00
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగులకు ఎదురైన ఒత్తిడులు సన్నిహితుల సాయంతో తొలగించుకొంటారు.

**వృషభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మిథునం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. ఎంతోకాలంగాఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**కర్కాటకం :** కొత్త పనులు చేపడతారు. మీ అంచనాలు, ఊహలు నిజమవుతాయి. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**తుల :** వృత్తి-వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ధన, వస్తు లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యక్తులు పరిచయమై సహాయసహకారాలు అందిస్తారు.

**ధనుస్సు:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షల యత్నాలు ముమ్మరంచేస్తారు.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



థానేలోని ముంబ్రా రైల్వేస్టేషన్‌లో కదులుతున్నరైలు నుండి పడి నలుగురు మరణించి ఘటన జరిగిన ప్రదేశం

# లోకల్ రైలులో నుంచి పడి ఐదుగురు మృతి

## ముంబ్రాలో దుర్ఘటన.. పదిమందికి తీవ్ర గాయాలు

**ముంబై, జూన్ 9:** మహారాష్ట్రలోని ముంబ్రాలో సోమవారం దారుణం జరిగింది. కదులుతున్న లోకల్ రైలులో నుంచి 10 మందికి పైగా ప్రయాణికులు అమాంతం కింద పడిపోయారు. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. థానే జిల్లాలోని ముంబ్రా - దివా స్టేషన్ల మధ్య ఈ ఘోరంజరిగింది. వీరు ప్రయాణిస్తున్న రైలులో రద్దీ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. పరిమితికిమించి ప్రయాణికులు రైలు ఎక్కడం వల్ల లోపల చోటులేకుండా ఫుట్‌బోర్డుపై అధిక మంది వేలాడుతూ ప్రయాణించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో రెండు రైళ్లు వ్యతిరేక దిశల్లో ఒకదానికొకటి దాటుతుండగా ఫుట్‌బోర్డుపై వేలాడుతున్న పది మంది పట్టుతప్పి కింద పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

రైలు ముంబ్రా స్టేషన్ గుండా వెళుతుండగా క్రాసింగ్ సమయంలో పైకి క్రిందికి వెళ్లే రెండు రైళ్ల ఫుట్‌బోర్డులపై నిలబడి ఉన్న ప్రయాణికులు ఢీకొనడం ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. వ్యతిరేక దిశల్లో వెళ్లే రైళ్లలో ఫుట్ బోర్డు అంచున నిలబడిన ప్రయాణించే ప్రయాణికులు ఢీకొని బ్యాలెన్స్ కోల్పోయారని సెంట్రల్ రైల్వే సీపీఆర్ఓ స్వప్నిల్ ధన్‌రాజ్ నీలా తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారిని థానే సివిల్ హాస్పిటల్, కళ్యాణ్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. క్షతగాత్రుల్లో కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రైల్వే యంత్రాంగం ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించింది.

ఈ ప్రమాదం కారణంగా పలు సెంట్రల్ రైల్వే స్థానిక రైలు సర్వీసులు రద్దయ్యాయి. ముంబయి దివా విభాగంలో కార్యకలాపాలు కొంతకాలంగా నెమ్మదిగా ఉండటం వల్ల ప్రయాణికులకు అసౌకర్యానికి గురవుతున్నారు. త్వరలోనే సేవలను పునరుద్ధరించడానికి రైల్వేలు చర్యలు చేపట్టింది. కాగా ప్రతిరోజూ 80 లక్షల మంది ప్రయాణికులు ముంబై లోకల్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు.

# శరవేగంగా రహదారుల నిర్మాణం

>> రహదారులు గతఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టుల నిర్మాణం**

రాష్ట్రంలో మొత్తం 8,744 కి.మీ వరకు రహదారులు ఉండగా... వీటిలో 4,406 కి.మీ మేర ఎన్‌హెచ్‌ఏఐ రహదారులు, పీఐయూఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కి.మీ. రహదారులు, అలాగే ఎన్‌హెచ్(ఆర్ అండ్ బి) కింద 3,697 కి.మీ. రహదారులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3,483 కి.మీ వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నారు. వీటిలో ఎన్‌హెచ్‌ఏఐ కింద 1,392 కి.మీ. రహదారులు, 2,091 కి.మీ ఎంవోఆర్‌టీహెచ్ రహదారులు ఉన్నాయి. ఇందులో ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి లక్ష్యం నిర్దేశించారు.

**గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

గుంతలు లేని రహదారులు కోసం గత ఏడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ముఖ్యమంత్రి ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయి. 19,475 కి.మీ. మేర రహదారుల్లో గుంతలన్ని పూడ్చి.. మరమ్మతులయ్యాయి. మిగిలినరహదారుల మరమ్మతులు జూలై 31నాటికి పూర్తికానున్నాయి.

# రేషన్ సరఫరా పూర్తి

>> నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ జరిపారు . ఒకవైపు రైతుబొమ్మతో పాఠశాలకు సరఫరాచేసిన 25 కేజీల కొత్త బియ్యం బస్తాలను, రాగిపిండి, బెల్లంపొడి ప్యాకెట్లను మంత్రి పరిశీలించారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు, ఇంటర్ నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును ఆయన సమీక్షి ంచారు. దుకాణంలో నిత్యావసరవస్తువుల నిల్వలను పరిశీలించారు. బోర్డుపై డీలర్‌కు సంబంధించిన నెంబర్లను ఎస్ఓపి ప్రకారం ప్రదర్శించకపోడటంపై డీలర్ రాజులపాటి గంగాధరరావునును మంత్రి నిలదీశారు. షాపును సున్నంవేసి మంచి వాతావరణంలో ఉంచవలసిన బాధ్యత ఉందని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి ఇంకా డోర్ డెలివరీ పూర్తిచేయకపోవడంపై మంత్రి డీలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత రేషన్ షాపులను క్షేత్రస్థాయిలో పర్యటించి జవాబుదారీతనం పెంచాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. రేషన్ పంపిణీలో నిర్లక్ష్యానికి తావులేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతినెలా 5వ తేదీలోపే నూటికి నూరుశాతంపంపిణీ చేయాలని స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఏమైనా సమస్యలుంటే మాదృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపు ఉదయం, సాయంత్రం వేళల్లో రేషన్ షాపు నుంచి లబ్దిదారులు వారికి అనుకూలమైన సమయాల్లో సరుకులు తీసుకునేలా సౌకర్యం కల్పించామన్నారు. మొత్తంమీద 80 శాతం ప్రక్రియ పూర్తయిందన్నారు. సర్వర్ సాంకేతిక లోపాలు, ఇతర కారణాలు మూలంగా రేషన్ నిలుపుదల చేయవద్దని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, వాట్సాప్‌లో ఫోటో తీసుకొని సంతకం చేసుకుని సరుకులు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు. ఆతర్వాత రీకన్సలైజేషన్ సమయానికి ఈఫోస్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగిందన్నారు.

అదే విధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో చదివే విద్యార్థులకు మరింత నాణ్యతగా భోజనం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం అందించే ప్రక్రియను ఈనెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే 25 కేజీల పరిణామం కలిగి క్యూఆర్ కోడ్ తో బియ్యం ప్యాకెట్లను పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. దీనినిమిత్తం ప్రతి బస్తాకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని, పలానా రైతు చేనులో పండించిన పంట ఈ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు తెలిసేలా సమాచారం పొందుపరిచా మన్నారు. ఈనెల 12న ప్రారంభించి ఆ కార్యక్రమానికి ఆయా రైతులను సంబంధిత పాఠసాలలకు ఆహ్వానించి బియ్యం పంపిణీ చేస్తామన్నారు.

# బెయిలు పిటిషన్ కొట్టివేత

>> సోమవారం కొట్టేసింది. అనారోగ్య కారణాల రీత్యా రెండు వారాల మధ్యంతర బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని పిఎస్ఆర్ ఆంజనేయులను హైకోర్టు ఆదేశం చింది. ఒకవేళ పిఎస్ఆర్ ఆంజనేయులు ట్రయల్ కోర్టును ఆశ్రయిస్తే.. తాజా మెడికల్ రిపోర్టులను తెప్పించుకుని, పరిశీలించి.. ఆయన బెయిల్ పిటిషన్‌ను రెండు వారాల్లో పరిష్కరించాలని ట్రయల్ కోర్టును ఎపి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే పిఎస్ఆర్ ఆంజనేయులు, దాత్రి మధులు రిమాండ్‌లోఉన్నారు. ఇదే కేసులో ఏ1గాఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులు రిమాండ్‌ను ట్రయల్‌కోర్టు ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిం చింది. ఆయన రిమాండ్ జూన్ 5వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయనను అదే రోజు కోర్టులో హాజరు పర్చారు. దీంతో ఆయన రిమాండ్‌ను జూన్ 19వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. అదీకాక ఎపిపిఎస్సీ మ్యూల్యాంకనం కేసులో అంతా పిఎస్ఆర్ ఆంజనేయులు చుట్టునే తిరుగుతోంది. గత వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో ఎపిపిఎస్సీ కార్యదర్శిగా ఆయన పని చేశారు. గ్రూప్ 1 మ్యూల్యాంకనంలో నిబంధనలకు విరుద్దంగా మరో ప్రదేశంలో ప్రైవేట్ వ్యక్తుల చేత మ్యూల్యాంకనం చేయించారనే విమర్శలు వెల్లువెత్తాయి. దీనికి సంబంధించి ఏ1 పిఎస్ఆర్ ఆంజనేయులు, ఏ2 దాత్రి మధులను పోలీసుల అరెస్ట్ చేశారు. దాత్రి మధు విచారణ సమయంలో కీలక అంశాలను రాబట్టినట్లు తెలుస్తోంది. పిఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకే తాను పని చేసినట్లు దాత్రి మధు పోలీసుల ఎదుట చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ పత్రాల మ్యూల్యాంకనం సమయంలో ఆహార ఖర్చుల కింద రూ. 20 లక్షలు, అలాగే మరో కోటికి పైగా నగదు దాత్రి మధుకు పిఎస్ఆర్ ఆంజనేయులు నిధులు మంజూరు చేసినట్లు విచారణలో తెలింది. ఇక పిఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు విచారిస్తున్నారు. ఆ సమయంలో పోలీసులకు ఆయనే ఎదురు ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తోంది. అదీకాక ఆయన జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలుమార్లు అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.

# రాజకీయ పార్టీలు నడిపే మీడియాపై చర్చ జరగాలి

## మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్

**విజయవాడ,జూన్9ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో, రాష్ట్రంలో విలువలతో కూడిని జర్నలిజాన్నిప్రోత్స హించాలని మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు. మొఘల్‌రాజపురంలోని మీడియా అకాడమి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ మీడియాలో నైతిక విలువలు చాలా ముఖ్యమని ఎవరికి వారు ఆ విలువలను పాటిస్తే సమస్యలు రావన్నారు. కొందరు అనైతిక జర్నలిజాన్ని ప్రోత్స హిస్తున్నారన్నారు. శుక్రవారం మీడియా చానెల్ చర్చాగోష్టిలో కృష్ణంరాజు పాల్గొంటూ చేసిన వ్యాఖ్యలు సందర్భోచితం కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని దేవతల రాజధాని అన్న మాటలను కృష్ణంరాజు కించపరుస్తూ మాట్లాడారన్నారు. అమరావతిని వేశ్యల రాజధాని అని మాట్లాడం సమంజసం కాదన్నారు. సంబంధిత ఛానల్ డిబేట్‌లో రాజధాని మహిళలను కించ పరుస్తూ మాట్లాడం సమంజసం కాదన్నారు. అసలు టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో వచ్చిన వార్తలో కొన్ని రాష్ట్రాల్లో సెక్స్ వర్కర్స్ ఎక్కువన్న వార్త వచ్చింది కాని అమరావతి పేరు లేదన్నారు. జర్నలిజంలో సందర్భం చాలా ముఖ్యమైందని, సందర్భం లేకుండా మాట్లాడారంటే ముందస్తు పథకంలో భాగంగా ఈ వ్యవహారం నడిచినట్లు అర్థమైతుందన్నారు. ఆ ప్రాంత వాసులకు కోపం వచ్చిన సందర్భంగా సమస్య తీవ్రమైందన్నారు. ఎవరు రాజకీయాలు జోడించాలో తెలుసుకోవాల్సిన పరిస్థితి పౌర సమాజంపై ఉందన్నారు. చర్చ నిర్వహించిన వ్యక్తి చానెల్ మేనేజ్ మెంట్‌కు క్షమాపణలు చెపుతామంటున్నారు. ఆ మీడియాని నడుపుతున్న వాళ్లు ఓ రాజకీయ పార్టీని కూడా నడుపుతున్నారని, వారు పౌర సమాజానికి వ్యతిరేకంగా ఉంటారన్నారు. రాజకీయ పార్టీని నడిపే వ్యక్తులు మీడియాని నడిపితే, అందులో పనిచేసే ఉద్యోగులు ఆ వ్యక్తుల కోసం పనిచేస్తారు కాని, సమాజం కోసం పనిచేయరన్నారు. అందుకే పరిస్థితులు ఇలా ఉన్నాయని, అది సమాజానికి నష్టమన్నారు. సమాజానికి మేలు చేసే మీడియా ప్రజలకు కావాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాహితంగా మీడియా ఏవిధంగా ఉండాలో, ఏవిధంగా ఉండకూడదో తెలిపే లా చర్చ ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు నడిపే మీడియాపై చర్చ జరగాలని, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో చర్చలు జరిపితేనే మంచీ, చెడులకు తేడా తెలుస్తుందన్నారు.

దేశంలో, రాష్ట్రంలో మీడియా అకాడమీ దీనికి వేదికగా ఉంటుందన్నారు. ఆ చర్చలను లాజికల్‌గా ఒక ముగింపుకు తీసుకెళదామ న్నారు. జరిగిన డిబేట్‌ను ఇంటర్నెట్ నుంచి డిలీట్ చేయాలని, తీసివేసినట్లు ఒక ప్రకటన ఇవ్వాలని ఆమీడియా యాజమాన్యానికి తెలియజేస్తున్నా నన్నారు. రాజకీయ పార్టీలు నడుపుతూ అదే చేతితో మీడియా నడిపే వారి నుంచి నిజాయితీ ఆశించలేమన్నారు. ఆ మీడియా యజమాని ప్రయోజనాల కోసం పనిచేస్తుంది కానీ ప్రజా ప్రయోజనాల కోసం కాదన్నారు. ఇతర మీడియా సంస్థలనూ, ఇలాంటి రాజకీయ కుటుంబాలు నడిపే మీడియా సంస్థలనూ ఒకే గాటన కట్టడం కుదరదన్నారు.

# విశాఖ జోన్ నిర్వహణ

>> నిర్మాణానికి తగినంత భూమిని సమకూర్చమని గత వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని రైల్వే శాఖ కోరగా నాటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో విశాఖ రైల్వే జోన్ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది అన్న చందంగా తయారైంది. ఈ విషయమై మీడియా పలుమార్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రైల్వే జోన్ ఏర్పాటుపై జరుగుతున్న జాప్యంపై ప్రస్తావించగా అప్పటి (2019-24) రాష్ట్ర ప్రభుత్వం భూమిని సమకూర్చమని కోరామని, కేంద్రప్రభుత్వానికి (రైల్వే శాఖకు) భూమి సమకూర్చితే రైల్వే జోన్ ప్రక్రియ మొదలు పెడతామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అనేక సందర్భాల్లో మీడియాకు చెప్పేవారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కూటమి అధికార పగ్గాలు చేపట్టడంతో విశాఖ రైల్వే జోన్‌పై తిరిగి ఆశలు చిగురించాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ప్రత్యేక దృష్టి సారించి ముడసర్లోవ వద్ద భూమిని కేటాయించడంతో ఈ ఏడాది జనవరిలో 8న విశాఖలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. తాజాగా రైల్వే బోర్డులో సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునికీకరణ ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సందీప్ మాథూర్‌ను దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్‌గా నియమించింది. ఆయన త్వరలో ప్రస్తుత ఓఎస్‌డి చంద్రశేఖర్ నుంచి జిఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. రానున్నరోజుల్లో జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఆపరేటింగ్, సేఫ్టీ, కమర్షియల్, ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్స్, విద్యుత్, రైల్వే విద్యుదీకరణ, ప్రాజెక్టులు, మెకానికల్, మెడికల్, పర్సనల్, అకౌంట్స్, అకౌంట్స్ కన్స్ట్రక్షన్స్, ఎస్అండ్‌టి నిర్వహణ, ఎస్అండ్‌టి ప్రాజెక్టులు, సెక్యూరిటీ, స్టోర్స్, రైల్వే భద్రత కమిషనరేట్ (సిఆర్ఎస్), ఆర్ఆర్‌సి, ఆర్ఆర్‌బి, క్రిస్, రిసిల్, కంకార్, ఆర్‌విఎన్‌ఎల్, రైట్స్ విభాగాలకు సంబం ధించిన ప్రిన్సిపల్ హెచ్‌ఓడిలను నియమించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుండి అధికారికంగా విశాఖ రైల్వే జోన్ నిర్వహణ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈ మేరకు ప్రకటన చేయనున్నట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం.

# సంస్కరణలకు ప్రజల మద్దతు

>> ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పరిపాలనా విధానాల్లో తాము తీసుకుని వస్తున్న మార్పులకు ప్రజలనుంచి అనుహ్య స్పందన లభిస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకప్పుడు పాలనను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లామన్నారు. ఇప్పుడు ఏకంగా ప్రజల చేతుల్లోకే పరిపాలన వెళ్లిందన్నారు. పాలన సంస్కరణల్లో మనం తీసుకున్న ప్రతి రంగం విజయవంతమైందన్నారు. వాటప్స్ గవర్నెన్స్‌తో ప్రజలు ప్రభుత్వం నుంచి అవసరమైన సేవలు అందుకుంటున్నారన్నారు. ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలి. ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలి. కేవలం 25 ఏళ్లలోనే అమెరికన్ల కంటే రెండింతలు ఆదాయం సంపాదించింది మన తెలుగువారే అయినందుకు నాకు గర్వంగా ఉంది. నేనూ, ప్రధాని మోడీ, మిత్రులు పవన్ కల్యాణ్ ఆలోచించేంది ఒకటే. మన రాష్ట్రం, దేశం బాగుండాలని. ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటే, దేశాన్ని నడిపించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ని కోరకుంటున్నాను. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం కళ తప్పిందన్నారు. టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్‌లో అదే కీలకంగా మారనుందన్నారు. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయన్నారు. కాబట్టి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని రాష్ట్రం ముందుకు సాగాలన్నారు. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తామని గుర్తు చేశారు. దీపం2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని వివరించారు.

**10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర2047**

పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యంమానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఉండాలనేది మన అంతిమ లక్ష్యం. రాష్ట్రంతో పాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం చేశాం. 26 జిల్లాలకు గాను 5 ఏళ్ల రోడ్‌మ్యాప్ రూపొందించాం. లక్ష్యాలను సాధించడం కోసం యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర విజన్2047తో పాటు ఈ నాలుగేళ్లలో ఏమి చేస్తాం అనేది ప్లాన్ చేసుకోవాలి. అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత**

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కు, అలాగే అమరావతిలో రతన్ టాటా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. సేవల రంగంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. ఆదాయం పెరిగితే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలం. టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నాం. మానవతా దృక్పథంతో పరిపాలన సాగాలి. తల్లికివందనం ఈ నెలలో ప్రారంభిస్తున్నాం. ఆగస్ట్ 15న ఫ్రీ బస్ ఇస్తాం. దీపం పథకంలో భాగంగా ఇక నుంచి అకౌంట్‌కు నేరుగా డబ్బు జమచేస్తాం. రాష్ట్రం పునర్నిర్మాస్తామని మాట ఇచ్చాం. జీరో పావర్టీ పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాలను... మార్గదర్శులు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో రిఫరల్ విధానం తీసుకొచ్చి ఎక్కువ మంది మార్గదర్శులను పరిచయం చేసే అధికారులను అవార్డులు ఇస్తాం. ప్రధానంగా 10 రంగాల అభివృద్ధి 1.వ్యవసాయం, 2.పాడి, మత్స్య హార్టికల్చర్ రంగాలు, 3.పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్, 4.సేవల రంగం ఐటి, 5.ఆరోగ్యం, వైద్య సౌకర్యాలు, 6.విద్య నైపుణ్య అభివృద్ధి, 7.పర్యావరణం సహజ వనరుల పరిరక్షణ, 8.మౌలిక వసతులు - రోడ్లు, నీటి పథకాలు, ఇల్లు, 9. పట్టణాభివృద్ధి గ్రామాభివృద్ధి, 10.పాలన సామర్థం, డిజిటల్ గవర్నెన్స్...ఇలా 10 రంగాలను ప్రధానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు.

**రామ్మోహన్ నాయుడును అభినందించిన సిఎం**

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు... జీరో పావర్టీ పి4 కార్యక్రమం కింద 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి తెలిపారు. రామ్మోహన్ నాయుడిని అభినందించిన ముఖ్యమంత్రి.. మిగిలిన ప్రజాప్రతినిధులు కూడా దత్తత తీసుకుని మార్గదర్శి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్టు

## ఎపికి తరలింపు



**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలో ఆయన ఇంటి వద్ద అరెస్టు చేశారు. ఎపి రాజధాని అమరావతిపై సాక్షి టివిలో ఇటీవల జరిగిన చర్చావేదిక సందర్భంగా మరో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అ నుచిత వ్యాఖ్యలు ఎపిలో దుమారం రేపడం తెలిసిందే. దీనిపై ఎపి మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు జర్నలిస్టు కృష్ణంరాజుతో పాటు కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి యాజమాన్యంపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో 79, 196 (1), 353 (2), 299, 356 (2), 61 (1), బి ఎన్ ఎస్ 3(1), ఎస్సీ, ఎస్టీ పీఓఏ చట్టం కింద కేసు నమోదుచేశారు. ఈ ఉదంతంలో అమరావతి రాజధాని గురించి మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు విజయవాడలోగల తనఇంటికి తాళంవేసి కుటుంబ సభ్యులతో అజ్ఞాతంలో వెళ్లగా పోలీసులు గాలిస్తున్నారు. ఈ చర్చా వేదికకు యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం ఉదయం ఆయన ఇంటి వద్ద అరెస్టు చేశారు. కాగా తన అరెస్టు సందర్భంగా కొమ్మినేని పోలీసులను కొన్ని ప్రశ్నలు అడిగారు. అయితే వీటికి వారు ఎలాంటి సమాధానాలు ఇవ్వకుండా మీపై తుళ్లూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈకేసులో మీరునిందితులుగా వున్నందున అరెస్టు చేస్తున్నాం.. దయచేసి సహకరించండి...అని చెప్పి తమవెంట ఎపికి తీసుకువెళ్లారు. ఆయన్ను నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. సోమవారం రాత్రిఇక్కడే ఉంచారు. మంగళవారం ఉదయం మంగళగిరి కోర్టులో హాజరుపరచనున్నారు.

10-6Pg3exHMNWJQEPRK.qxd:10-6Pg3exHMNWJQEPRK.qxd 1/1/02 5:56 AM Page 1



## స్మార్ట్ మీటర్లపై విచారణకు మంత్రి గొట్టిపాటి ఆదేశం

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు ఇళ్ల వల స్మార్ట్ మీటర్లు అమర్చిన తరువాత విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పందిం చారు. క్షేత్రస్థాయిలో స్మార్ట్ మీటర్ల పనితీరు ఎలా ఉంది? విద్యుత్‌బిల్లులు అధికంగా రావడానికి అసలు కారణమేంటి అనే విషయాలపై సమగ్ర దర్యాప్తునకు మంత్రి ఆదేశించారు. స్మార్ట్ మీటర్లతో బిల్లు ఎక్కువ వస్తున్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది. దీనికి గల కారణాలను తెలుసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. స్మార్ట్ మీటర్ల పని తీరు కూడా నిశితపరిశీలన జరుగుతుంది. ఎవరిపైనా అదన స రంగా ఒక్క రూపాయి భారం మోపేది లేదు అనిమంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

## ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడుగా మణిబాబు

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడ బార్ అసోసియేషన్‌హాల్లో రాష్ట్ర ప్రాక్టీస్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడుగా అద్దంకి మణిబాబు నియమితులయ్యారు.రాష్ట్ర అధ్యక్షులు గౌరీ మణి, ప్రధాన కార్యదర్శి కె.వి రంగారావుల అద్దంకి ఎన్నికను ధృవీకరించారు. మణిబాబు నందిగామ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్య దర్శిగాను ఉన్నారు. మీడియాతో మణిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న టువంటి వేలాదిమంది న్యాయవాదులకు ఈ వెల్ఫేర్ సొసైటీ ఒక తల్లిలాంటిదని, న్యాయ వాదులకు అనేకమైన ప్రయోజనాలు కల్పిం చడంలో ముందుంటుందన్నారు. జిల్లాఅధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు గౌరీ మణికి ప్రధాన కార్యదర్శి కెవి రంగారావుకి అభి నందనలు తెలుపుతూ వారి నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయనని తెలిపారు.

## దంపతులపై యువకుల దాడి

**విజయవాడ,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలో దారుణం జరిగింది. రైల్వే ఉద్యోగులైన భార్యాభర్తలపై మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. విజయవాడలో రైల్వే ఉద్యోగం చేస్తున్న ఆనంద్,సునీత విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఉండవల్లికి తిరిగివస్తుండగా మార్గమధ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు బైక్‌ను ఢీకొట్టారు. దీంతో సునీతవారిని గట్టిగా ప్రశ్నించింది. దీంతో మరో గ్యాంగ్‌ను అక్కడికి రప్పించి వారిని తీవ్రం గా కొట్టి అక్కడి నుంచి పరారయ్యారు.

## బాలిక దారుణ హత్యపై వైఎస్ జగన్ అసహనం

**విజయవాడ,జూన్,9,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం జిల్లాలో బాలిక దారుణ హత్యపై వైఎస్ జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఇది ప్రభుత్వ అసమర్ధ విధానానికి నిదర్శనమని సోషల్ మీడియాలో "ఎక్స్"లో ఈ మేరకు ఆయన పోస్టు చేశారు. "రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండా పోయింది. అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్యచేశారు. ఈనెల జూన్ 3న తమ కుమార్తె కనిపించడంలేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ అమ్మాయిని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అసలు రాష్ట్రంలో కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద అసలు దృష్టి ఉందా? కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజలరక్షణపట్ల బాధ్యత అనేది ఉందా? తన్మయి హత్యాఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి అని ఆయన పోస్టులో పేర్కొన్నారు.

# అలిపిరిలో ఇక నిశిత తనిఖీ

### సివిఎస్ఓ మురళీకృష్ణ ఆదేశాలతో భద్రతా సిబ్బందిలో మార్పు: ఎయిర్‌గన్ పట్టివేత

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారమైన తిరుపతి అలిపిరి సప్తగిరి తనిఖీకేంద్రం లో భద్రతను మరింత పటిష్టం చేస్తూ టిటిడి ముఖ్య నిఘాభద్రత అధికారి కెవి మురళీకృష్ణ సంస్కరణలు మూడురోజుల్లో ప్రస్ఫుటమయ్యాయి. డీఎంబిటుక్కుమున్నా అలిపిరి తనిఖీ కేంద్రంలో గుర్తింపేలా భద్రత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీని ఫలితంగా సోమవారం ఉదయం బెంగళూరుకు చెందిన ఒయువకుడు బెలూన్లను పేల్చే ఎయిర్‌గన్‌తో రావడంతో తనిఖీల్లో పట్టుబస్తున్నారు. సరదాగా లగేజీ బ్యాగ్‌లో దీన్ని తనవెంట తెచ్చుకు న్నానని, తిరుమలకు తీసుకెళ్ళకూడదని తనకు తెలియదని వివరణ ఇచ్చుకున్నాడు. అక్కడ విధుల్లో ఉన్న భద్రత సిబ్బందిపై అధికారులకు సమాచారం అందించడంతో ఆదేశాలతో ఆ యువకుడ్ని తిరుపతినుండి వెనక్కుపంపారు. దీంతో అలిపిరిలో తనిఖీల్లో బలోపేతం అయ్యాయని సివిఎస్ఓ మురళీకృష్ణ తెలిపారు. తనిఖీ కేంద్రంలో విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినా, సాదాసీదాగా అనుమతించినా ఆ షిఫ్టులో ఉన్న



వారిపై చర్యలు తప్పవనే సంకేతాలు పంపారు. దేశ విదేశాల నుండి భక్తులు ఏడుకొండల వెంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు రావడానికి అలిపిరి తనిఖీ కేంద్రం ముందుగానే గరుడ ఆర్చి ప్రవేశ ద్వారం, ఆ తరువాత దీనికి కొంత పక్కనే భక్తుల కాలినడక మార్గం ఉన్నాయి. ఇవన్నీ దాటుకుని వస్తే సప్తగిరి తనిఖీ కేంద్రం (అలిపిరి టోల్‌గేట్)లో 12 వరుసల ప్రవేశ మార్గాలు ఉన్నాయి. ఈ మార్గాల్లో విజిలెన్స్‌తో బాటు యాత్రికుల వాహనాలు తనిఖీ చేసుకుని వచ్చేలా 8వరు సలు, రెండు వరుసలు ద్విచక్రవాహనాలకు, మూడవరు సలు ఆర్టీసి బస్సులకోసం నిర్వహిస్తున్నారు. ఇక్కడ తెల్లవారుజా మున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా వాహనాల తనిఖీలతో బాటు యాత్రికులను,లగేజీలను నిశితంగా తనిఖీ చేస్తుంటారు.

ఇందుకోసం టిటిడి సెక్యూరిటీ సిబ్బందితోబాటు ఎస్పీ ఎఫ్,ప్రైవేటు సెక్యూరిటీ, విజిలెన్స్ సెక్యూరిటీగలు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు. తనిఖీ కేంద్రం పూర్తిగా అలిపిరి విఎస్ఓ,(ఏవిఎస్ఓ హోదాలో విజిలెన్స్ అధికారి) పర్యవేక్షణలో ఉంటుంది. భక్తులు తమవెంట తీసుకువచ్చే లగేజీలను తనిఖీ చేయడం ప్రధానంగా జరుగుతుంటుంది. యాత్రికులు తెచ్చే ప్లాస్టిక్ సీసాలు, హాన్స్, ధూమపానం ప్యాకెట్లు లాగేయడం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఎయిర్‌గన్ సంఘటన రేకెత్తించింది. అయితే భద్రత సిబ్బంది అప్ర మత్తతో దీన్ని తిరుమలకు అనుమతించకపోవడంతో పెద్ద ఉపద్రవం తప్పింది. ఇదివరకు అలిపిరి తనిఖీ కేంద్రంలో అడుగడుగునా భద్రతా లోపాలు కొట్టొచ్చినట్లు ప్రస్ఫుటమయ్యాయి. ఈ విషయాన్ని 'వార్త'నాలుగురోజులు క్రిందట ప్రధానంగా సివిఎస్ఓ దృష్టికి తీసుకెళ్లింది. అదే సమ యంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరు మామిళ్ల వెంకయ్యచౌదరి, సివిఎస్ఓ మురళీకృష్ణ అలిపిరి తనిఖీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ వేలాదిమంది భక్తుల లగేజీలను మరింత వేగంగా స్కానింగ్ తనిఖీ చేసేలా ఆధునాతనమైన పరికరాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వేగంగా లగేజీలను, భక్తులను తక్కువ సమయంలో తనిఖీ చేయడం,స్కాన్ చేయడం ఇప్పుడు భద్రతకు బలోపేతంగా మారింది.



సిలికాన్‌వాలీ వాలీ ఏకోసిస్టం ఏర్పాటుపై అధికారులతో సోమవారం సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

## 30న క్వాంటమ్ మిషన్‌పై వర్క్ షాప్

### సిలికానాంధ్ర తరహాలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రత్యేక గుర్తింపు పొందాలి: సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** సిలికాన్ వ్యాలీలా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ రంగ నిపుణులతో సమీక్షించారు. అమరావతిలో క్వాంటమ్ వాలీ ఎకో సిస్టం ఏర్పాటుపై అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అంటే నాడు నిర్మించిన బిల్డింగ్ ఎలా ఐకానిక్‌గా నిలిచిందో అమరావతిలో నిర్మించే క్వాంటమ్ వ్యాలీ అలా ప్రత్యేకంగా నిల వాలని సిఎం అన్నారు. క్వాంటమ్ మిషనుకు ముఖ్యమంత్రి నేతృత్వం వహి స్తారు. ఇంకా ఐటీ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఐటీ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, మిషన్ డైరెక్టర్, నిపుణుల కమిటీ మిషన్‌లో భాగస్వా మిగా ఉంటారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషను రెండు దశలుగా పూర్తి చేయనున్నారు. 2025-27 మొదటి దశగా, 2027-2030 రెండవ దశగా చేపడతారు. ఈ మిషన్‌కు వచ్చే 5 ఏళ్లలో రూ.4,000 కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనావేశారు. క్వాంటమ్ ఆధారిత పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నెలకొల్ప డంలో ఏపీ పైలెట్ రాష్ట్రంగా వ్యవహరిస్తోంది. త్వరలోనే ఈ క్వాంటమ్ మిషన్ కోసం డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ స్టేట్ క్వాం టమ్ మిషన్‌కు ఐబీఎం సారథ్యం వహిస్తుంది. ఈ నెలలో జరిగే క్వాంటమ్ మిషన్ వర్క్‌షాపునకు ఐటీ, ఫార్మా, ఆగ్రో, హెల్త్, యూనివర్సిటీలు, కాల జీలు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు, ఇన్నోవేటర్లను ఆహ్వానించనున్నారు.

# 'దివ్యరథంపై గోవిందరాజులు'

### గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుపతి

**తిరుపతి,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవ స్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం భూదేవిశ్రీదేవిసమేత గోవింద రాజస్వామి దివ్యరథంపై భక్తులను కటాక్షించాడు. ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి ఉభయదేవేరులతో కలసి వెలుపలకు వచ్చిన స్వామివారిని దివ్యరథంపై వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరం హారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలు దేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందా..గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. "రథస్తం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే"అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారథి, మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో తిరుపతి నగర వీధుల్లో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయసంఘటనలు జరగకుండా ఇంజనీరింగ్ అధికారులు, పోలీసు, భద్రత సిబ్బంది గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ రథోత్సవంలో జియ్యర్‌స్వాములు,ఎప్ఎసిఎఒ బాలాజీ, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, సిఎస్ఓ సురేంద్ర, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం పాల్గొన్నారు.



# రూ.కోటి విరాళంతో శ్రీనివాసుని సుప్రభాతసేవ,విఐపి దర్శనాలు

### దాతలకు ప్రత్యేక పథకం ప్రకటించిన టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి కోటి రూపాయలు విరాళాలిచ్చే దాతలకు తిరు మల తిరుపతి దేవస్థానం పలు ప్రయోజనాలు చేకూరు స్తోంది. భారీ మొత్తంలో భూరీగా విరాళాలిచ్చిన దాతలకు జీవితకాలంలో దాతతోబాటు మరో నలుగురికి ప్రతి ఏడాదిలో మూడురోజులు సుప్రభాతసేవ దర్శనాలు, 3మూడురోజులు విఐపి బ్రేక్ దర్శనాలు, నాలుగురోజుల పాటు సుపథం ప్రవేశ దర్శనం ద్వారా ఆ దేవదేవుని దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించారు. ఈ ప్రయోజనాలతో బాటు ఒకసారి 10 పెద్ద లడ్డూలు, 20 చిన్నలడ్డూలు, ఒక దుప్పట,రవికె, 10 మహాప్రసాదం ప్యాకెట్లు బహుకరిస్తారు. ఏడాదిలో ఒకసారి దాతలైన భక్తులకు వేద ఆశీర్వచనం వంటి సౌకర్యం పొందవచ్చు. తిరుమలలో 3వేల రూపాయలు అద్దెతో కూడిన వసతి గదుల సదుపాయం మూడురోజులు కల్పిస్తారు. జీవిత కాలంలో దాతకు ఒకసారి ఐదు గ్రాముల బంగారు డాలర్, 50గ్రాముల వెండిడాలర్‌ను తగిన ఆధారాల్ని కార్యాలయంలో చూపి పొందవచ్చు.

**మదినిండా దేవదేవుని దర్శనం:** ఒక్కసారి గోవింద.. గోవిందా..నామంతో మనస్ఫూర్తిగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మదిలో తలచుకుని మొక్కుకుంటే తమ కష్టాలు తీరిపోతాయని హిందూ భక్తుల ప్రగాఢ



విశ్వాసం. ఆనందనిలయంలో కొలువైనా వేంకటేశ్వర స్వామిని ఎన్నిసార్లు దర్శనం చేసుకున్నా మళ్ళీ మళ్ళీ ఆ దివ్యమంగళ రూపాన్ని చూడాలనే తాపత్రయం భక్తులకు కలుగుతుంది. సామాన్య భక్తులు ఆ దేవుని క్షణకాల దర్శనం కోసం పరితపిస్తుంటే ధనవంతులైన, కోటీశ్వ రులైన భక్తులకు, దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం బహుళప్ర యోజనాలు చేకూరుస్తోంది. గతంలో కోటి రూపాయలు,1.50కోట్ల రూపాయలు దాతలు విరాళమిస్తే వారికి ఏడాదిలో ఆరుమందికి ఉదయాస్తమాన సేవద ర్శనం టిక్కెట్ (తెల్లవారూజా మున సుప్రభాతం నుండి సాయంత్రం సహస్రదీపాలం కారసేవ వరకు)ఆలయం లోపల కులశేఖరపడివద్ద నుండి వేంకటేశ్వరస్వామి కొలువైన ముందుకు వెళ్ళి తనివితీరా దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించింది. అంతేగాక ఆ భక్తులకు సుప్రబాతం, తోమాల, అర్చన సేవలు కొందరు గృహస్థ భక్తులు, విఐపి బ్రేక్‌కు మరికొందరు గృహస్థభక్తులను దాత తీసుకెళ్ళే ప్రయోజనం ఉండేది. ఆ విరాళాల్లో కొంత మార్పుచేసి కోటి రూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడాదిలో మరిన్ని ప్రయోజ నాలు, దేవుని దర్శనం, వసతి,ప్రసాదాలు అందించేదిశగా కార్యాచరణ రూపొం దించి అమలుచేస్తారు. తిరుమలలో ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల్లో మినహాయించి మిగిలిన రోజుల్లో కోటి విరాళమిచ్చిన భక్తులు తమకుకల్పించిన ప్రత్యేక సౌకర్యా లను సద్వినియోగం చేసుకునే వెసలుబాటు కల్పించారు.

**రూ.కోటి విరాళాలివ్వాల్సిన పథకాలు:** దాతలు కోటిరూపా యలు విరాళాలివ్వాల్సిన టిటిడి ట్రస్ట్‌లలో కాటేజీ డొనేషన్ స్కీం, ఎస్వీప్రాణదానట్రస్ట్, ఎస్వీ విద్యాదన ట్రస్ట్, బర్డ్ ట్రస్ట్, ఎస్వీ అన్నదానట్రస్ట్, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయాస్‌ట్రస్ట్, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్, శ్రీవాణి ట్రస్ట్, ఎస్వీబిసిట్రస్ట్, బాలాజీఆరోగ్యవరప్రసాదిని స్కీమ్‌లకుదాతలు విరాళాలు చెల్లించి సౌకర్యాలను పొందవచ్చని టిటిడి తెలిపింది. దాతలు టిటిడి వెబ్‌సైట్"డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. టిటిదేవస్థానమ్స్. ఎపి. జివొవి,ఇన్"లో ఆన్‌లైన్ ద్వారా విరాళాలు చెల్లించవచ్చు. ఆఫ్‌లైన్‌లో దాతలు విరాళాలను ఇఒ టిటిడి పేరున డిడి, చెక్‌లను తిరుమలలోని దాతల విభాగంలో (డోనార్‌సెల్) అందజేయవచ్చు.

## కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు

### మాజీ మంత్రి విడదల రజిని




**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏడాది కాలంగా కూటమి పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ పీఏసీ మెంబర్ విడదల రజిని మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యా లయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నిత్యం ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి పరాకాష్టే సీనియర్ పాత్రికే యుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అని ధ్వజమెత్తారు. "అనంతపురం జిల్లాలో తన్మయి అనే ఇంటర్ విద్యార్థిని కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆరు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రోజు సదరు విద్యార్థిని దారుణమైన స్థితిలో హింసకు గురై చనిపోయినట్లుగా గుర్తించామని పోలీసులు ప్రకటించారు. పోలీసులకు ఫిర్యాదు అందిన ఆరు రోజుల్లోనే వారు సరైన రీతి లో దీనిపై దర్యాప్తు చేసి ఉంటే, ఈ రోజున తన్మయి అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యేదేనా? పోలీసుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థిని ప్రాణాలు కోల్పో యింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆమె కోసం గాలించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? దీనిపై అం దరూ ప్రశ్నిస్తుంటే, దానిని కప్పిపుచ్చు కునేందుకు అనేక సాకులను తెర మీదికి తీసుకువస్తున్నారన్నారు.

## అరాచకానికి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్

### వైఎస్సార్సీ అధినేత వైఎస్.జగన్

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా ఆంధ్ర ప్రదేశ్ మారిపోయిందని వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్ ఆరోపించారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని,మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నా రంటూ సోమవారం "ఎక్స్" వేదికగా జగన్ ట్వీట్ చేశారు. ఏడాది కాలంగా చంద్రబాబు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరె వ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగా తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని ఆరోపిం చారు. చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వఅద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారన్నారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహ జంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకం గానూ మాట్లాడుతూ ఉంటారని, కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొన సాగడం లేదా? అని ప్రశ్నించారు.

## గంజాయి ముఠా అరెస్టు: నలుగురిపై కేసు నమోదు

**అన్నవరం, జూన్ 9, ప్రభాత వార్త:** గంజాయి రవాణా చేస్తున్న నలుగురు ముఠాను అన్నవరం పోలీసులు సోమవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి 6లక్షల 65 వేల 500 రూపాయల విలువ చేసే 131.1కేజీల ఆరు గంజాయి మూటలతో పాటు, మూడు కార్లు, నాలుగు సెల్ ఫోన్లు, 16,500 నగదు స్వాదీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మద్యా హ్నాం పదకొండు గంటల ప్రాంతంలో శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామ శివారు పుంతరోడ్డు నందు గంజాయి తరలించే ముఠాను పక్కా సమాచారం తో పోలీ సులు అరెస్టు చేసారు. వీరిలో అల్లూరి సీతారా మరాజు జిల్లాకు చెందిన జి. మాడుగుల మండలం, మగలూరు గ్రామానికి చెందిన పాంగి కృష్ణారావు (41), గడ్డరాయి గ్రామానికి చెందిన జగ్గందొర గోపాల్ (24), సింగర్భ పంచాయితీ కి చెందిన గొల్లోరి మత్స్యరాజు లు ఒరిస్సా రాష్ట్రం, మల్కనగిరి పరిసర అటవీ ప్రాంతం నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి, రాజమండ్రి సుబ్బారావు పేటకు చెందిన కోమలి రామ కృష్ణ (బాబి 30) కు విక్రయించుటకు ఈ ప్రాంతానికి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కోమలి రామకృష్ణ ఇక్కడ కొనుగోలు చేసిన గంజాయిని హైదరాబాద్, మహారాష్ట్ర ప్రాంతాలకు తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తుంటాడని,



వీరిపై గతంలో పలు గంజాయి కేసులు ఉన్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పి బింధుమాదవ్ పర్యవేక్షణలో, పెద్దాపురం డిఎస్పీ డి. శ్రీహరిరాజు అధ్వర్యంలో సిఐ బి. సూర్య అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తు లో పాల్గొన్న అన్నవరం ఎస్ఐ జి శ్రీహరిబాబు, అదనపు ఎస్ఐ ఎల్ ప్రసాద్ లను జిల్లా ఎస్పి బింధుమాదవ్ అభినందించారు.

## అనంతలో దిగజారుతున్న శాంతి భద్రతలు

### వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో:** జిల్లా కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లు పంచాయితీ కేంద్రాలుగా మారాయని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలిక తన్మయి హత్య అత్యంత బాధాకరమన్నారు. తన కుమార్తె కనిపించడం లేదంటూ 4వ తేది తన్మయి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినా సకాలంలో స్పందించక పోవడం వల్ల హత్యకు గురైన స్థితిలో తన్మయి కనిపించడం కలచివేసే సంఘటన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో లాండ్ ఆర్డర్ గాడి తప్పిందని విమర్శించారు. ఎస్పి, డిఎస్పిలు చెబితే వినే పరిస్థితి పోలీసుల్లో లేదని ఎమ్మెల్యేలు, కూటమి నేతలు చెప్పినా వాటికే పోలీసులు స్పందిస్తున్నారని విమర్శించారు. తన్మయి విషయం లో అనుమానితుల పేర్లు చెప్పినా అరెస్టు చేయకుండా ఉదాసీనంగా వ్యవహరిం చారని విమర్శించారు. వైసిపి పాలనలో మహిళల రక్షణకు దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్‌లు తీసుకొస్తే కూటమి పాలనలో వాటిని నిర్వీర్యం చేశారని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వేలాది మంది మహిళలు గల్లంతయ్యారని చెప్పిన పవన్ కళ్యాణ్ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో 72 మందికిపైగా మహిళలు అదృశ్యమైతే ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారాయని, ఎప్పుడు ఎవరి ఆస్తులను కబ్జా చేస్తారో, ఎవరిపై ఎవరు దాడి చేస్తారో అన్న భయం ప్రజల్లో వ్యక్తం అవుతోందన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఇవన్నీ జరుగుతున్నాయని, ప్రజా ప్రతినిధులకు వీటిలో వాటాలు కూడా వెళ్తున్నాయని విమర్శించారు. తన్మయి కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత నార్పల సత్యనారాయణరెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, కార్పోరేటర్ శేఖర్‌బాబు, వైసిపి నాయకులు మల్లెల వేణుగోపాల్, ఎగ్గుల శ్రీనివాసులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి హత్యకేసు: పోలీసుల అదుపులో ఇద్దరు

### ఘటనా స్థలంలో క్లూస్ టీమ్స్‌తో పరిశీలన

### సంఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడిన హోం మంత్రి

### జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద వైసీపీ నిరసన





జిల్లా ఎస్పీ జగదీష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం , తన్మయి తల్లిదండ్రులకు లక్ష రూపాయలు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంలోని రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయ (19)దారుణ హత్య సంఘటనలో ఇద్దరు కిరాతకుల్ని పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. ఈ సంఘటనలో నరేష్, దినేష్ అనే యువకులపై అనుమానంతో పోలీసులు అదుపులో తీసుకొని వివిధ కోణాల్లో విచారణ చేపట్టినట్లు సమాచారం. తన్మయను దారుణంగా ఎందుకు హత్య చేశారు? గుర్తుపట్టలేని స్థితిలో ఉండేవిధంగా మొహం పైనే బీరు బాటిల్స్‌తో ఎందుకు కొట్టి హత్య చేశారు? మూడవ తేదీ నుంచి ఎక్కడికి తీసుకెళ్లారు ? హత్యకు గల కారణాలు ఏమిటన్నది వివిధ కోణాల్లో అనంతపురం వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన రాష్ట్రంలోనే చర్చనీ యాంశం కావడంతో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత స్పందిస్తూ జిల్లా ఎస్పీ జగదీష్‌తో మాట్లాడి కేసును వేగవంతం చేయాలని ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థి తన్మయిను దారుణంగా హత్య చేయడాన్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, సవిత తదితరులు వేరు, వేరు ప్రకట నలలో తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో హత్యకు గురైన తన్మయ తల్లిదండ్రులు, బంధువులతో కలిసి అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు కలిసి అనంతపురం ఎస్పీ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి సంఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్పీ జగదీష్‌కు వినతి పత్రం సమర్పించారు. విద్యార్థి తన్మయి తండ్రి లక్ష్మీపతి మీడియాతో మాట్లా డుతూ గత మంగళవారం అనంతపురంలోని మా ఇంట్లో నుంచి తన్మయ వెళ్లిపోయింది. బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఎక్కడ వెతికినా ప్రయోజనం లేకపో యింది. కాల్ లిస్ట్ చెక్ చేసి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పారు. ఓ అబ్బాయి మీద అనుమానం ఉందని చెప్పినా పోలీసులు పట్టించుకోలేదు. కాల్ లిస్ట్ వచ్చాక చూద్దామన్నారు. దారుణం జరిగిపోయింది. ఈ సంఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి అని అమ్మాయి తండ్రి డిమాండ్ చేస్తున్నారు. తన్మయి తల్లి విలేకరులతో మాట్లాడుతూ.. తన కుమార్తె తన్మయను నమ్మించి తీసుకెళ్లిన యువకుడ్ని చంపేయండి. వాడు ఎంత మందిని ఇలా చేశాడో తెలియదు. మాకు న్యాయం చేయండి అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు కూడా గిరిజన విద్యార్థి ఎరుకల తన్మయను దారుణంగా హత్య చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఇదిలా ఉండగా అనంత పురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందిస్తూ బాధిత ఎరుకల తన్మయ కుటుంబానికి లక్ష రూపాయల సహాయాన్ని స్థానిక టిడిపి నాయ కులు ద్వారా అందజేశారు.

## గిన్నిస్ లక్ష్యంగా విశాఖలో భారీ ఏర్పాట్లు

### స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు




సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతున్న కృష్ణబాబు

**విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లాలో విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జీ. వీరపాండియన్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ల సమక్షంలో, ఈనెల 21వ తేదీన జరిగే "యోగాంధ్ర" కార్యక్రమానికి సంబం ధించి జిల్లాస్థాయి అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ ఈ భారీ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం దక్కించుకునే అవకాశం ఉందని, అందుకే ప్రతి ఒక్కరు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ప్రధాన వేదిక నుంచి భీమిలి వరకు జరిగే ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు విద్యుద్దీకరణ, ఇంటర్నెట్, ఎల్ఇడి స్క్రీన్‌లు, సీసీ కెమెరాలు, డ్రోన్లు, రవాణా, పార్కింగ్, త్రాగునీరు తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలనిఅధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వీఎంఆర్‌డిఏ కమిషనర్ కే. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, రాష్ట్రఅధికారులు సూర్య తేజ్, దినేష్ కుమార్, అభిషిత్, ఇతరజిల్లా అధికారులు, వివిధ ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.


మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలిప్‌మాసింగర్

# అవినీతే అసలు సమస్య!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నోచట్టాలు చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. ఉక్కుపాదంతో అణిచివేస్తామని పాలక పెద్దలు పదేపదే ప్రకటిస్తున్నారు. అయినా ఏదో ఒకరూపంలో అవినీతి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే కొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతోంది. అభివృద్ధి, అవినీతి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. దేశవ్యాప్తంగా కానీ, తెలుగు రాష్ట్రాల్లో కానీ అవినీతిని అదుపు చేసేందుకు తీసుకుంటున్న చర్యలు సఫలీకృతం కావడం లేదు. కిందిస్థాయిలో చిరు ఉద్యోగుల్లో ఉన్న అవినీతిని అదుపు చేసేందుకు దాడులు చేసి, వలపన్ని పట్టుకొని చర్యలు తీసుకుంటున్నా ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. చట్టంఅందరికి సమానం అనే ఉపన్యాసాలు ఇస్తున్నా అవినీతి చట్టం మాత్రం కింది ఉద్యోగులకు ఒక రకంగానూ, ఉన్నత స్థాయిలో ఉద్యోగులకు మరో రకంగా ఉంటున్నది. ఉన్నతస్థాయిలో అవినీతిని అరికట్టడానికి కొంతమేరకు వెనుకంజ వేస్తున్నారనే చెప్పొచ్చు. అంతేకాదు ఆ స్థాయిలో జరిగే అవినీతి అంత సులభంగా బయటకుపొక్కదు. సాక్ష్యాలులభించవు. రుజువు చేయడం కష్టతరమైన పనే. అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చి పుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకాని అది ఫొటోలతోనో, ప్రత్యేక్ష సాక్షులతో రుజువు చేయడం సాధ్యమయ్యే పనికాదు. లంచం ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్న వారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సి వస్తుంది. ఈ అవినీతే ఉన్నత స్థాయి లో అధికంగా ఉంటుంది. రాజకీయ అవినీతి కూడా ఏమాత్రం తక్కువస్థాయిలో లేదు. మరొక రకం అవినీతి బాహాటంగా, ప్రజల ముందు ఉగ్రరూపం ధరించి చేస్తు న్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇదే ఏ ప్రభు త్వాన్ని అయినా అప్రతిష్టపాలు చేస్తుంది. గతంలో పాలించిన కొందరు నేతలు ఇలా అప్రతిష్టపాలైన విషయం అందరికి తెలిసిందే. ఇక ఏయే విభాగంలో బహిరంగ అవినీతి జరుగుతుందో పాలకులకు తెలియంది కాదు. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో అవినీతి పెరగడం ప్రభుత్వానికి కచ్చితంగా అప్రతిష్ట తెచ్చిపెడుతుంది. కష్టపడకుండా వీలైనంత తొందరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఉన్నతస్థాయిలో పెరిగిపోవడం కొందరు అధికారుల ఆశ మితిమీరడంతో ఈదుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. రాజకీయ అండదండలుంటే తమను ఏమీ చేయలేరనే ధైర్యం కొందరిలో పెరిగిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇందులో పరువు, ప్రతిష్ట గురించి ఆలోచించడం లేదు. దానికి తగ్గట్లు పాలకులు మాటలు చెప్తున్నారే తప్పచేతల్లో నిక్కచ్చిగా వ్యవహరించకపోవడం వల్ల అవినీతికి అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. నిన్న మధ్యప్రదేశ్‌లో బయటపడిన కుంభకోణం విస్తుపోయేలా చేస్తున్నది. ఏకంగా యాభైవేల మంది బోగస్ ఉద్యోగుల పేరుతో 230కోట్లకుపైగా ప్రజాధనాన్ని భోంచేశారంటే ఒకరోఇద్దరో చేసే పనికాదు అది. కింది నుంచి పైవరకుఎందరో పాత్రఉంటుంది. వాస్తవంగా ఉద్యోగాలు చేస్తున్న వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు గత ఆరు నెలలుగా జీతాలు అందకపోడంతో ఈ భారీ మోసం బయటపడింది. దర్యాప్తులో ఏమేరకు బయటకు వస్తుందో వేచిచూడాలి. దిగజారిపోతున్న మానవతా విలువల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదనమౌనరోదనగా మిగిలిపోతున్నది. రెవెన్యూ, పోలీసుశాఖతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి కూడా భిన్నంగాలేదు. ధర్మాస్పత్రిలో ఉచిత చికిత్స కరవై పోతున్నది. ప్రధానంగా భూముల ధరలు ఊహించనివిధంగా పెరగడంతో రెవెన్యూ శాఖలో లంచాలు లక్షలకోట్లల్లో జరుగుతున్నాయి. ప్రభుత్వం చేపట్టేసంక్షేమ కార్యక్రమాల్లో కూడా ఈ అవినీతి పరుల చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అవినీతిశాఖ అధికారులు కూడా చిరు ఉద్యోగులనే వలవేసి పట్టుకుంటున్నారు తప్ప పెద్దపెద్ద చేపల జోలికి వెళ్లడం లేదు. పెద్దపెద్ద పదవుల్లో కీలక స్థానాల్లో ఉన్న అవినీతిపరులపై చర్యలు తీసుకోగలిగితే కిందిస్థాయిలో కొంత భయభక్తులు ఏర్పడతాయి. గతంలో ఎన్టీరామా రావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతిని అరికట్టేందుకు ప్రయత్నం జరిగింది. ఆ ప్రభావం కొంత కన్పించింది. ముఖ్యమంత్రికి తెలుస్తుందేమోనన్న భయం ఆనాటి నాయకుల్లో ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల ఆర్థికపరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. వేలాది రూపాయలు వడ్డీ రూపేణ చెల్లిస్తున్నారు. ఇందులోనూ ప్రతిపైసా ప్రజలే చెల్లిస్తున్నారనే వాస్తవాన్ని పాలకులు విస్మరించరాదు. ఇలా అప్పులు తెచ్చుకుంటున్న నిధులు అవినీతిపరులుకాకుండా చూడాల్సి నబాధ్యత పాలకులపై ఉంది. అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నుల రూపేణా ముక్కుపిండిఎన్నివేల కోట్ల రూపాయలు వసూలు చేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

యుద్ధానికి ఎవరూ కారణాలను అన్వేషించరు. ఫలితం ఏమిటనే అందరూ ప్రశ్నిస్తారు.



సెనెకా

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

# మాజీ జడ్జిలు సమాజానికి దిక్సూచి కావాలి

**కోర్టులలో ఏర్పడిన ఖాళీలను ఎప్పటికప్పుడు వెంటనే భర్తీచేయడమే కాకుండా మిగులు ఉండేలా చూడాలి. ప్రభుత్వానికి అదొక చట్టబద్ధమైన బాధ్యతగా చేయాలి. ఆ మేరకు సకాలంలో న్యాయస్థానాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడం ఉద్దేశపూర్వక నేరంగా పరిగణిస్తూ అవకాశం ఉంటే సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేయాలి. అలాగే మాజీ న్యాయమూర్తులు సైతం ఎలాంటి పదవులు ఆశించకుండా అవకాశం, ఆసక్తి ఉంటే అటు ప్రజలకి ఇటు ప్రభుత్వానికి తమ విశేష అనుభవాలతో మంచి సలహాలిస్తూ సమాజానికి దిశానిర్దేశం చేయాలి. సలహా కమిటీలకు సైతం అధికార, ప్రతిపక్షాలు, స్వచ్ఛందసంస్థలు ఆహ్వానిస్తే తప్ప గౌరవ పదవులకు అంగీకరించకూడదు. న్యాయవ్యవస్థ పరువు ప్రతిష్టలకి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఇతరుల కంటే మాజీ న్యాయమూర్తులపై ఎక్కువగా ఉంటుంది.**

డి వి.లక్ష్మీనారాయణ

ఇటీవల పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ఓక్ తన పదవీ విరమణ వీడ్కోలు సందర్భంగా ఇక తను ఎలాంటి పదవులు స్వీకరించనని పేర్కొన్నారు. అలాగే తను సైతం పదవీ విరమణ తదుపరి ఎలాంటి ప్రభుత్వ పదవులు చేపట్టకూడదని నిశ్చయించుకున్నానని ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ సైతం వెల్లడించారు. వీళ్లనిర్ణయాలు న్యాయవ్యవస్థలో ఒక మంచి సంప్రదాయాన్నినెలకొల్పాయి. వీళ్ల ఆలోచనలు తటస్థంగా ఉండే న్యాయమూర్తులకు ఒక మంచి జ్ఞానోపదేశంగా భావించవచ్చు. ఏదో ఒక పదవి పట్టుకొని వేలాడే ఆలోచన ఉన్నవారికి ఈ నిర్ణయం రుచించకపోవచ్చు. పదవి వ్యామోహంతో పదవుల కోసం అన్ని విలువలు, హుందాతనాన్ని పక్కన పెట్టి పరుగులు తీసే వారికి ఈ న్యాయమూర్తుల నిర్ణయం బాగా చేదుగానే ఉంటుంది. ఈ సందర్భంగా గతం పరిశీలిస్తే మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గొగోయ్ పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్యసభ సభ్యునిగా కేంద్ర ప్రభుత్వం నియమించడం పలు విమర్శలకు, ఎన్నో సందేహాలకు స్వాగతం పలికింది. అలాగే భారత ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా పదవీవిరమణ చేసిన సదాశివంను కేరళ గవర్నర్‌గా రాజకీయ నియామకంపై చెలరేగిన ఆరోపణలు న్యాయవ్యవస్థ ప్రతిష్టకి మసి బారింది. లోక్‌పాల్, కేంద్ర,రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లు, జాతీయ, రాష్ట్ర, జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థ చైర్మన్లు, ప్రెస్ కౌన్సిల్ చైర్మన్, రాష్ట్రాలలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారాల పోరాల చైర్మన్లు, విద్యుత్ అంబుడ్స్మన్లు ఇంకా ఇలాంటి అనేక విచారణ సంస్థలకు జిల్లా కోర్టులు, హైకోర్టులు, సుప్రీంకోర్టులో పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులను నియమిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆయా చట్టాలలో నిబంధనలు రూపొందించారు. ఇవన్నీ శాశ్వత పదవులు కావు. తాత్కాలిక గౌరవ పదవులు మాత్రమే. ఈ గౌరవ పదవులు అనేకం రాజకీయ నియామకాలుగానే ఎంపిక జరుగుతోందని అపవాదు ఉంది. పదవిలో ఉండగానే పాలకుల మనోగతానికి అనుగుణంగా మనసెరిగి మసులుకోవటానికి వీలుగా గౌరవ పదవులు పాలకులకు రాజబాటగా ఉన్నాయని గుసగుసలు పెద్దగానే వినబడుతున్నాయి. కేంద్ర స్థాయిలోనే కాదు రాష్ట్రాలలో, కొన్ని జిల్లాస్థాయిలో అనేక సంస్థలకు పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు వాటిలో గౌరవ పదవుల కోసం పరుగులు తీస్తున్నారు. మనల్ని ఏదైనా పదవివెతుక్కుంటూ వస్తే అందులో సంపూర్ణఆనందం ఉంటుంది. అలాకాకుండా యాచించి, కొనుగోలు చేసి, పైరవీలు చేసి పొందే పదవులు తాత్కాలిక ఆనందాన్ని మాత్రమే ఇస్తాయి. పైగా ఎన్నో విమర్శలను ఎదుర్కోవాలి. దేవుడు తెలివి తేటలు, సిరి సంపదలు, ఉన్నత పదవులు ఇచ్చినా గాని సంతృప్తి లేకుండా గౌరవ పదవుల కోసం, ఇతరత్రా ప్రయోజనాల కోసం ప్రాకులాడటం గౌరవ న్యాయమూర్తుల స్థాయికి తగిన పని కాదు. నిజానికి సమాజానికి ఏదైనా సేవ చేయాలనుకుంటే కేవలం పదవులే అవసరం లేదు. ఏ పదవులు లేకుండా ఎంతోమంది ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా నిశ్శబ్ద ఉచిత సేవలు అందిస్తున్న వారిని చూస్తున్నాము. లోగడ 40 సంవత్సరాల క్రితం ఏదైనా గౌరవ పదవికి ఎంపిక చేయాలంటే ఆయా రంగాలలో అనుభవం, నిజాయితీలను ప్రాతిపదికగా తీసుకుని ప్రభుత్వం ఆహ్వానించేది. ఆ రోజుల్లో అలా పదవులు అర్హులను వెతుకుంటూ వచ్చేవి. ఉదాహరణకు ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి లోకాయుక్తగా పదవీ విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తి స్వర్గీయ ఆవుల సాంబశివరావుని ప్రభుత్వం ఎంతగానో ఒప్పించి నియమించింది. ప్రభుత్వ ఆహ్వానాన్ని గౌరవించి



లోకాయుక్తగా బాధ్యతలు నిర్వహించి ఆ పదవికి వన్నెతెచ్చారు. తదుపరి కాలక్రమంలో పరిస్థితులు అన్నీ మారిపోయినాయి. న్యాయమూర్తులు పదవీ విరమణకి కొంతకాలం ముందుగానే తన హోదాకు తగిన గౌరవ పదవులు ఏమీ ఉన్నాయో వాకబుచేసి పాలకుల మనసెరిగి వారి ఆశీస్సులు పొంది పదవి విరమణ చేసిన వెంటనే గౌరవ పదవులు పొందటం అనేది ఒక రుజువు చేయలేని నిజం. అందువలన ఈ గౌరవ పదవులకు ఆ పదవులలో తిష్ట వేసిన పెద్దలపట్ల ప్రజలలో ఏమాత్రం గౌరవభావం లేదు. కొనుగోలు చేసి పదవులు పొందిన చోట న్యాయం సైతం సహజంగానే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. కాగా పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు కొందరు విశ్రాంతి తీసుకుంటూ ప్రశాంత శేషజీవితం కొనసాగిస్తుండగా మరి కొందరు తమ నిస్వార్థసేవలు మరికొంత కాలం సమాజానికి అందించాలనే సంకల్పంతో వృద్ధాప్యం కారణంగా శారీరక ఆరోగ్యం సహకరించకపోయినా గానీ పలువురు మాజీ న్యాయమూర్తులు గౌరవ పదవుల బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి మహోన్నత సేవలు అందిస్తున్నారు. తద్విరుద్ధంగా పలువురు గౌరవ పదవుల కోసం క్యూ కడుతూ పదవీ విరమణ అనంతరం గౌరవ పదవుల కోసం ప్రాకులాడుతూ ఏదో విధంగా పదవులు చేజిక్కించుకుంటున్నారు. జిల్లా న్యాయమూర్తి స్థాయి నుండి హైకోర్టు ,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వరకు పదవీ విరమణ అనంతరం అనేక గౌరవ పదవులలో మాజీ న్యాయమూర్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతలు అప్పగిస్తున్నాయి. సుమారు 200 దాకా గౌరవ పదవులకు మాజీలతో భర్తీ చేస్తున్నారు. వివిధ న్యాయస్థానాలలో అవసరమైన మేరకు ఎప్పటికప్పుడుప్రభుత్వాలు న్యాయమూర్తులను నియమించకపోవడం కారణంగా రెగ్యులర్ కోర్టులకే పెద్దసంఖ్యలో ఖాళీలు ఏర్పడుతున్నాయి. దాంతో న్యాయస్థానాలుగా పరిగణించే పలు సంస్థలకుగౌరవ న్యాయమూర్తిగా పదవీవిరమణ చేసిన వారిని నియమించటం తప్పనిసరి అయింది. దాంతో ఈ గౌరవ పదవులకు గిరాకీ ఏర్పడింది. తదుపరి పోటీ అనివార్యమై ప్రభుత్వం మాజీలు పరస్పరం ఒకరికి ఒకరు సహకరించుకొనే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఫలితంగా ఆరోపణలకి ఆ మడ దూరంలో ఉండాల్సిన న్యాయవ్యవస్థ ఆరోపణల ఊబిలో కూరుకుపోతోంది. గౌరవపదవులు పొందిననాయమూర్తులు పలువురు న్యాయవ్యవస్థ విలువల పతనానికి ఇంధనంగా మారారు. సర్వీసులో ఉండగా ఎంతో నిక్కచ్చిగా నిజాయితీగా ఉండేవారు సైతం ఈ గౌరవపదవులు పొందాక స్థాయిమరిచి దిగజారిన వ్యవహారాలలో మునిగితేలుతున్నారు. అందుకు కారణం ఈ గౌరవ పదవులు నిర్దిష్ట కాలానికి పరిమితం. ఏమైనా ఆరోపణలొచ్చినా గాని కనీసచర్యలు సైతంఉండవు, సరికదా పదవి నుండి తొలగించాలన్న ఎంతో క్లిష్టమైన న్యాయ ప్రక్రియఉంటుంది. బాధిత సామాన్యుల వల్ల కాదు. ఒక్క అధికార పార్టీకి మాత్రమే సాధ్యపడుతుంది. అధికార పార్టీకి ఎలాంటి ఇబ్బంది లేనంతకాలం పదవీగండంభయం ఉండదు. కాలపరిమితి తీరిపోయేవరకు తిరుగులేదు. ఒకవేళ తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం కన్నెర్ర చేసిన గాని భయపడాల్సింది ఏమీలేదు. సంపాదించుకున్న సొమ్మంతా మూటకట్టుకొని ఇంటిదారి పట్టవచ్చు. ఎందుకంటే అదిశాశ్వత పదవికాదు కాబట్టి పెన్షన్ ఎలాగువస్తుంది. మరొకరాజకీయ నాయకుల ద్వారా ఇంకొక గౌరవ పదవి పొందే అవకాశం ఎలాగూ ఉంటుంది. ఏ స్థాయిలో అయినా న్యాయమూర్తులుగా పదవీ విరమణ చేసినవారిని కేవలం ఏదైనా సలహా కమిటీకి లేదాసంఘటన విచారణ కమిటీకి చైర్మన్‌గా గౌరవ పదవికి మాత్రమే నియమించాలి. రెండు నుండి ఐదు సం॥రాల కాలపరిమితికీ ఉండే న్యాయస్థానాలకు రాజకీయపరమైన పదవులకు మాజీ న్యాయమూర్తులను నియమించకుండా చట్టసవరణ చేయాలి. ఇక న్యాయస్థానాలకు సర్వీసులో ఉన్న న్యాయమూర్తులను మాత్రమే నియమించాలి. అందుకు అనుగుణంగా కోర్టులలో ఏర్పడినఖాళీలను ఎప్పటికప్పుడు వెంటనే భర్తీచేయడమే కాకుండా మిగులు ఉండేలా చూడాలి. ప్రభుత్వానికి అదొక చట్టబద్ధమైన బాధ్యతగా చేయాలి. ఆ మేరకు సకాలంలో న్యాయస్థానాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడం ఉద్దేశపూర్వక నేరంగా పరిగణిస్తూ అవకాశం ఉంటే సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేయాలి. అలాగే మాజీ న్యాయమూర్తులు సైతం ఎలాంటి పదవులు ఆశించకుండా అవకాశం ఆసక్తిఉంటే అటుప్రజలకి ఇటు ప్రభుత్వానికి తమ విశేషఅనుభవాలతో మంచిసలహాలిస్తూ సమాజానికి దిశానిర్దేశం చేయాలి. సలహా కమిటీలకు సైతంఅధికార, ప్రతిపక్షాలు, స్వచ్ఛందసంస్థలు ఆహ్వానిస్తే తప్ప గౌరవ పదవులకు అంగీకరించకూడదు. న్యాయవ్యవస్థ పరువు ప్రతిష్టలకి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఇతరుల కంటే మాజీ న్యాయమూర్తులపై ఎక్కువగా ఉంటుంది. ●

# ప్రగతి ఉన్నా.. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు!

మహమ్మద్ ఆరిఫ్

సుమారు 4.2 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారతదేశం రూపాంతరం చెందింది. జపాన్‌ను వెనక్కి నెట్టి అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానాన్ని ఆక్రమించింది. మరి కొన్నేళ్లలో జర్మనీని సైతం అధిగమించే అవకాశముంది. అయితే ఇది ఒకవైపు మాత్రమే. మరోవైపు నామినల్ పర్ క్యాపిటా జీడీపీలో మాత్రం భారత్ తీవ్రంగా వెనకబడి ఉంది. 196 దేశాలతో పోల్చుకుంటే 143వ స్థానంలోఉంది. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం భారత దేశ తలసరి ఆదాయం 2,880 డాలర్లు మాత్రమే. అంటే సుమారు రెండున్నర లక్షల రూపాయలు. జీడీపీలో టాప్5లోని దేశాల్లో ఉన్న తలసరి ఆదాయం కంటే ఇది ఎంతో తక్కువ. టాప్ 5జీడీపీ దేశాల్లో ఉన్న పర్ క్యాపిటా జీడీపీతో పోల్చుకుంటే భారతదేశం ఎంతో వెనకబడి ఉంది. 30.34 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో మొదటి స్థానంలో ఉన్న అమెరికా 89,108 డాలర్ల (సుమారు రూ.75 లక్షలు) పర్‌క్యాపిటా జీడీపీతో తలసరి ఆదాయంలో 12వ స్థానంలో ఉన్నది. 19.53 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో రెండో స్థానంలో ఉన్న చైనా 13,657 డాలర్ల (సుమారు రూ. 11.65 లక్షలు)తో తలసరి ఆదాయంలో 70వ స్థానంలో ఉన్నది. 4.92 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో మూడో స్థానంలో ఉన్న జర్మనీలో పర్ క్యాపిటా జీడీపీ 55,952 డాలర్లు (రూ.47.67 లక్షలు) కాగా, తలసరి ఆదాయంలో ఆ దేశం 19వ స్థానంలో ఉన్నది. అదే భారతదేశానికి వస్తే 4.187 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో నాలుగో స్థానంలో ఉండగా, పర్ క్యాపిటా జీడీపీ మాత్రం 2,897 డాలర్లు (రూ. 2.5 లక్షలు) మాత్రమే. ప్రపంచ ర్యాంకింగ్ లో 143వ స్థానంలో ఉంది. మరోవైపు ఇటీవల భారత్ అధిగమించిన జపాన్ 4.186 ట్రిలియన్ డాలర్లు కాగా, ఆ దేశం 34,146 డాలర్ల (సుమారు రూ. 28.92 లక్షలు)తో పర్ క్యాపిటా జీడీపీలో 28వ స్థానంలో ఉండడం గమనార్హం. దీంతో జీడీపీ ఆధారంగా దేశాలఆర్థిక వ్యవస్థలను పోల్చడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మొదటి నుంచి భారతదేశంలో ఆర్థిక అసమానతలు వెంటాడుతున్నాయి. హారూన్ ఇండియా రిచ్ లిస్ట్ అంచనా ప్రకారం భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉన్నది. అదే సమయంలో 50 శాతానికి పైగా దేశ జనాభా రోజుకు రూ.300 కంటే తక్కువ ఆదాయం పొందుతున్నది. భారతదేశంలో ఒక శాతం జనాభా వద్ద 40 శాతం సంపద పోగుబడి ఉంటే.. 50 శాతం జనాభా వద్ద ఆరు శాతం సంపద మాత్రమే ఉన్నది. జీడీపీ లెక్కింపు ప్రక్రియ ప్రామాణికతపై అనేక అనుమానాలు ఉన్నాయి. మార్కెటేతర కార్యకలాపాలు, సెకండ్ హ్యాండ్ వస్తువుల అమ్మకాలు, ఇంకా అనేక రకాల కార్యకలాపాలు జీడీపీలో ఉండవు. రిజిస్టర్డ్ మార్కెట్లకు రాని వ్యవసాయ ఉత్పత్తులు అందులోకిరావు. జీడీపీని లెక్కించాలంటే వినిమయవ్యయం, ప్రభుత్వ వ్యయం, పెట్టుబడి వ్యయం, నికరఎగుమతులను లెక్కలోకి తీసుకుంటారు. అత్యధిక శాతమున్న అసంఘటిత రంగాన్ని ఇందులో లెక్కలోకితీసుకోరు. ఇంకా చాలారంగాలు జీడీపీ గణాంకాల్లో ప్రతిఫలించవు. దీంతో జీడీపీ పెరిగినా.. ఖర్చుచేయగలిగే ఆదాయం పడిపోవచ్చు. ప్రజల జీవితాలతో సంబంధం లేకుండా సంపద సృష్టి జరగవచ్చు. జీడీపీ పెరుగుదలను కొన్నిదేశాలు సంపదసృష్టిగా ప్రచారం చేసుకున్నా సగటు జీడీపీ పెరుగుదల పురోగతి కాకుండా తిరోగమనం కూడా కావచ్చు. జీడీపీ అనేది ఉత్పత్తిద్వారా వస్తున్న సంపదను మాత్రమే లెక్కిస్తుంది. జీడీపి లెక్కల ద్వారా సంపద సృష్టిజరిగి అందరూ లాభపడతారని భ్రమకలిగిస్తారు. దీంతో జీడీపీ దాస్తున్న విషయాలను తెలుసుకోవాలంటే ఇతర సూచికలపై ఆధారపడాల్సిందే. ఆకలి, శాంతి, పర్యావరణ పనితీరు, వాయు కాలుష్యం, లింగ అసమానత, మానవ అభివృద్ధి తదితర సూచికలను పరిగణనలోకి తీసుకుంటేనే ఆ దేశ నిజమైన అభివృద్ధిని లెక్కించవచ్చు. ●

# ఫీజుల నియంత్రణపై నిర్లక్ష్యమెందుకు?

డాక్టర్ మోటె చిరంజీవి

నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. స్కూల్‌లు ప్రారంభం కానున్నాయి. దోపిడి మొదలైంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్ల, బుక్స్ సపరేట్ అని, యూనిఫామ్‌కు, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సు ఫీజు సపరేటని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు పాఠశాలల యాజమాన్యాలు. తమ పిల్లలను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కోరిక కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేలవరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి వెనక్కి వెళ్లలేక, చేర్పించే సాహసం చేయలేక, తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నేడు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, దోపిడీచేస్తూ అక్షరాలను వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డు అదుపు లేకుండాపోయింది. వీటిని నిరోధించాల్సిన అవసరం విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వ నిబంధనలు, విద్యా హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ 6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్ 11 ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల




వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారివివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్ లేదా బిఇడీ అర్హత ఉండాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్ లేదా బీఇడీ అర్హత ఉండి టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు. గ్రామీణ ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతి పాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసి ఇస్తే జరిమానా ఉంటుంది. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యాజమాన్యానికి భారీఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతులు లేకుండా స్కూళ్లనుప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి. 20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రతా పారిశుద్ధం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీ ఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. మరుగుదొడ్లు,స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి, పరి శుభ్రత చర్యలు పాటించాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి. ప్లే స్కూలు రోజుకు మూడు నుంచి నాలుగు గంటల్లోపు మాత్రమే నిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆట వస్తువుతోనే బోధన ఉండాలి. చిన్నపిల్లలకు అవసరమైనటువంటి మందులు అందుబాటులో ఉండాలి. వైద్య నిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. ప్రవేశ పత్రము, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకు ఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50శాతం తల్లులు, 25శాతం ఉపాధ్యాయులు, 25శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలను నమోదు చేయాలి. ●

# ప్రజావాక్కు



### భక్తుల పరిరక్షణే దేవ సేవ

మనదేశంలో పుణ్యక్షేత్రాలకు ఉన్న గౌరవం అంతులేనిది. ఈ దేవస్థానాలు ఆధ్యాత్మిక శాంతిని అందించడమేకాక, సమానత్వానికి ప్రతీకలుగా నిలవాలి. కానీ, ప్రస్తుత పరిస్థితిలో వాటిలో వి.ఐ.పి దర్శనాల పేరుతో కలుగుతున్న విభేదాలు భక్తుల మనసులను బాధిస్తున్నాయి. టికెట్లను కొనగలిగేవారికే సౌకర్యాలు, ప్రాధాన్యతలు కల్పించడం అన్యాయంగా మారుతోంది. పుణ్యక్షేత్రాల్లో ప్రోటోకాల్ పరంగా రాజకీయ నాయకులు, అధికారులు, ఇతర ప్రముఖులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం వల్ల సాధారణ భక్తులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా పండుగలసమయంలో, కల్యాణోత్స వాలు, బ్రహ్మోత్స వాలువంటి ప్రత్యేకతిథుల్లో భక్తుల సంఖ్య పెరిగే సమయంలో తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్ల తొక్కిసలాటలు సంభవిస్తున్నాయి. భక్తుల పరిరక్షణే దేవ సేవగా గుర్తించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### గోశాలలో మృతి

ఒకట, రెండా ఏకంగా 31 కోడెలు వేములవాడ రాజన్న గోశాలలో మృతిచెందడం విషాదకరం, ఆశ్చర్యకరం, అనుమానస్పదకరం. కచ్చితంగా విషాహార ద్వారాసంభవించిన మరణాలనిపిస్తోంది. పశువుల డాక్టర్లు ఏమని నిర్ధారించారో తెలియదు. దీన్ని రాజకీయం చేయద్దని పాలకపక్షం అంటోంది. ప్రతిపక్షాలు ఈవిషయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు. హిందువులకు ఆవు పవిత్రజంతువు. దీన్ని బ్రహ్మ సృష్టించలేదంటారు. క్షీరసాగర మథనంలో ఉద్భవించిన కామధేనువు సంతతే ఇవి. పూర్వులు ఆవుపాలు తాగే జీవించారు. ఈ సంతతి తరిగి పోయిన తరువాత బర్రె పాలను అలవాటు చేసుకున్నాం.

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి సికింద్రాబాద్

### ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

భూమి అభివృద్ధి కార్యక్రామాలవల్ల భూమి చదును పనుల వల్ల రైతు కోణంలో ఉపాధి హామీపని రైతులకు ఉపయోగకరంగా మారుతుంది. బీడు భూమిని సాగులోకి తేవడం వల్ల రైతు భూమి పంటకు యోగ్యంగా మారడం వల్ల రైతు సంపద కూడా పెరుగుతుంది. ప్రభుత్వం ఇటువంటిపనినిప్రోత్స హించాలి. ఉపాధిహామీతో యువతకు ఉపాధి లభించేలా, రైతుకు సహాయపడేలా చేయాలి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పాఠశాలలకు పత్రికల నిధులు

కేంద్రం ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీ ఎంశ్రీ) పథకంలో భాగంగా ఎంపిక చేయబడిన పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రత్యేకంగా పత్రికలు కొనుగోలు నిధులను ముందస్తుగా విడుదల చేసింది. ఒక్కో పాఠశాలకు ఏడాదికి రూ. 10వేలు మంజూరయ్యాయి. ఈ నిధులతో తెలుగు, ఇంగ్లీష్ , హిందీ దిన పత్రికలు, వార, మాస పత్రికలు, మ్యాగజైన్లు కొనుగోలు చేయవచ్చు. పాఠశాల దశ నుంచే పత్రికల పఠనం విద్యార్థులకు ప్రయోజనకరం కానుంది. విద్యార్థులు సమకాలీన అంశాలపై పట్టు సాధించగలుగుతారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని ఉన్నత పాఠశాలలకు ప్రత్యేకంగా పత్రికా నిధులు విడుదల చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### డిఏ బకాయిలు చెల్లించాలి

కరోనా సమయంలో నిలిపివేసిన 18 నెలల డిఏ బకాయిల చెల్లింపు విషయంలో నేషనల్ కౌన్సిల్ అఫ్ జాయింట్ కన్సల్టెటివ్ మెషినరీ స్టాండింగ్ కమిటీ 63 వ సమావేశంలో ప్రభుత్వంతిరిగి చెల్లించాలి అనివాక్కాణించడం కొంచెం సహృదయనతో ఆలోచించవలసిన విషయం. ఆ సమయములో చాలా కుదేలైన అర్థికవ్యవస్థ వల్ల ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. అంతేకాని ఎవ్వరి జీతాలు ఆపలేదు కదా. సరిఅయిన పనులు లేకదుర్భరస్థితిలో ఉన్నజనాలను, వ్యవస్థలనుచూసాం. అందువల్ల 8వ వేతన సంఘం పూర్తిగా అమలు చేయడానికి అడిగే హక్కు తప్పకుండా ఉన్నా కష్ట సమయంలో ఒక ఔదర్యం చేసి దానికి తిరిగి వెల కట్టడం సమంజసమా ఆలోచించాలి.

- గార్లపాటి సీతారామయ్య,హైదరాబాద్

### విద్యార్థుల విజ్ఞాన విహారయాత్రలు

జూన్ 12 నుండి తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలు పునః ప్రారంభం కాబోతున్నాయి. విద్యార్థుల విజ్ఞానఅభివృద్ధికి గాను వివిధ ప్రాంతాలలో విహారయాత్రలకు వెళ్లి ఆయా చారిత్రక ప్రదేశాలనుచూసేవిధంగా తెలంగాణ రాష్ట్రవిద్యాశాఖ బస్సులలో, రైళ్లలోరాయితీ ప్రయాణ సౌకర్యంకల్పించాలి. విద్యార్థులకు క్షేత్రస్థాయిలో చూసిన చారిత్రాత్మక ప్రదేశాలు, కట్టడాలు, నదులు, పర్వతాలు, దేవాలయాలు వంటి ప్రదేశాలను చూడడానికి గాను ప్రభుత్వం 5వ తరగతి నుండి ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు కూడా విజ్ఞాన విహారయాత్రలకు రూపకల్పన చేసి ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థికవృద్ధితోపాటు సామాజిక అభ్యున్నతి

## కేంద్రంలో 60% మంది ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వర్గాలవారే

## వికసిత్ భారత్ లక్ష్యసాధనగా ముందుకు

## 11 యేళ్ల పాలనపై ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 9:** ఎన్‌డిఎ పదకొండేళ్ల పాలనలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించిందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. వాతావరణ మార్పులు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో ప్రపంచ గళంగానూ మారిందని పేర్కొన్నారు. తన నేతృత్వంలోని మూడోవిడత ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుపరిపాలన, పరివర్తనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించామని ప్రధాని మోడీ అన్నారు. సామాజిక న్యాయానికి సైతం అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేసిన ప్రధాని మోడీ, తమ మంత్రి మండలిలో 60 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే ఉన్నట్లు తెలిపారు. ఈ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు మంత్రి పదవులు కేటాయించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఎన్‌డీఎ 11 ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకూ ప్రజల కేంద్రంగానే పాలన సాగించినట్లు మోడీ వివరించారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా తాము ముందుకుసాగుతున్నట్లు వెల్లడించారు. మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాల ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక స్వర్ణ యుగం అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.

ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంబన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్‌వన్‌గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోడీ ప్రభుత్వం నిరూపించిందని అమిత్ షా పేర్కొన్నారు. 2014లో ప్రధానిగా మోడీ దేశ పగ్గాలు చేపట్టినప్పుడు భారత్ విధాన పరంగా అచేతనంగా ఉంది. గత ప్రభుత్వాలకు విధానాలు లేవు, నాయకత్వం లేదు. మోసాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. పాలనా వ్యవస్థ దిశానిర్దేశం లేకుండా ఉండేది. కానీ గత 11 ఏళ్లలో కనిష్ట ప్రభుత్వం, గరిష్ఠ పాలన ద్వారా దేశ అభివృద్ధి వేగం, స్థాయి రెండూ మారాయని అమిత్‌షా అన్నారు. మోడీ రైతులు, మహిళలు, వెనుకబడినవారు, దళితులు, అణగారిన వర్గాలను పాలనలో భాగంచేశారు. బుజ్జగింపులకు బదులుగా సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే పని సంస్కృతిని సృష్టించారని అమిత్‌షా పేర్కొన్నారు. మోడీ జాతీయ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో నక్సలిజం చివరి దశలో ఉంది. జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంది. భారత్ ఇప్పుడు ఉగ్రవాదుల స్థావరాల్లోకి చొరబడి వారిని అంతమొందిస్తోంది. ఇది మోడీ ప్రభుత్వ హయాంలో మారుతున్న భారత చిత్రాన్ని చూపిస్తోందని అమిత్ షా అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించపడుతుందని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ సవరణ బిల్లు, మహిళా బిల్లు, పెద్దనోట్లరద్దు ఎన్‌డీఎ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలని తెలిపారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లైనా సందర్భంగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు గురించి నడ్డా వివరించారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనేమంత్రంతో గత 11 ఏళ్లుగా ముందుకు సాగుతున్నామని నడ్డా తెలిపారు. 2014లో తాము అధికారంలో చేపట్టినప్పుడు భారత్ ప్రపంచంలో పదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండగా, ప్రధాని మోడీ దార్శనికతతో ప్రస్తుతం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందనిఅన్నారు.

ఇకనుంచి ఉగ్ర దాడులను యుద్ధం గానే భావిస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆయన, దేవుడు ఆయనకు కాస్త బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ఆపరేషన్ సిందూర్, విదేశాంగ మంత్రి జైశంకర్‌పై రాహుల్ ఆరోపణల నేపథ్యంలో నడ్డా రాహుల్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# జవాబుదారీతనం లేని 11 యేళ్ల పాలన

## ఎన్‌డిఎ పాలనపై రాహుల్, ఖర్గేల ధ్వజం



**న్యూఢిల్లీ,జూన్ 9:** కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోడీ సర్కార్ 11 యేళ్ల పాలనలో ఎటువంటి జవాబుదారీతనం లేదని, ప్రచారం మాత్రమే ఉందని ఆరోపించారు. ప్రస్తుతం గురించి మాట్లాడటం మానేసి, ఇప్పుడు 2047 కలలు కంటోందని ఆరోపించారు. మహారాష్ట్రలోని థాణెలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి జారిపడి నలుగురు మరణించడం, ఆరుగురు గాయపడడంపై రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో కేంద్రం తీరుపై విమర్శనాస్త్రాలు సంధించారు.

మోడీ ప్రభుత్వం 11ఏళ్ల పాలన సంబరాలు జరుపుకుంటుండగా, ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశ వాస్తవికత ప్రతిబింబిస్తుంది. రైలు నుండి పడి అనేక మంది మరణించారు. భారతీయ రైల్వేలు కోట్లాది మంది జీవితాలకు వెన్నెముక. కానీ నేడు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారింది. మోడీ సర్కార్ 11 ఏళ్ల పాలనలో జవాబుదారీతనం, మార్పు లేదు. ప్రచారం మాత్రమే ఉంది. 2025 గురించి మాట్లాడటం మానేసి, 2047 గురించి మాట్లాడుతోంది. థాణె రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని రాహుల్ గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. గడచిన 11ఏళ్లలో మోడీ ప్రభుత్వం దేశ ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ, సామాజిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బ కొట్టిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అలాగే రాజ్యాంగంలోని ప్రతి పేజీలో నియంతృత్వ సిరా మాత్రమే పూసిందని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్‌లో మోడ సర్కార్‌పై మండిపడ్డారు. దేశంలోని అన్ని రాజ్యాంగబద్ధమైన సంస్థలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు బలహీనపరిచి, వాటి స్వయం ప్రతిపత్తిపై దాడి చేశాయి. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వెళ్లి ప్రభుత్వాలను కూల్చేసిన పార్టీ బిజెపి. గత 11 యేళ్లలో రాష్ట్రాల హక్కులను కాషాయ పార్టీ విస్మరించింది. అలాగే సమాఖ్య నిర్మాణం బలహీనపడింది. ద్వేషం, బెదిరింపులు, భయానక వాతావరణాన్ని వ్యాప్తి చేయడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయని వారి హక్కులను హరించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. గత 11 ఏళ్లలో దేశంలో ఎస్‌సి, ఎస్‌టి, ఓబీసీలు, మైనార్టీలు, బలహీన వర్గాలపై దోపిడీ పెరిగిందని ఖర్గే ఆరోపించారు. వారి రిజర్వేషన్లు, సమాన హక్కులను హరించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. మణిపుర్‌లో కొనసాగుతున్న హింస బిజెపి పరిపాలనా వైఫల్యానికి అతిపెద్ద సాక్ష్యమన్నారు. యుపిఎ హయాంలో సగటున 8 శాతంగా ఉన్న దేశ జిడిపి వృద్ధి రేటును 56 శాతం వద్ద ఉంచామని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అలవాటుగా వల్లెవేస్తున్నాయని మండిపడ్డారు.

ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీని నెరవేర్చడానికి బదులుగా, యువత నుంచి ఏటా కోట్లాది ఉద్యోగాలు లాక్కుంటున్నారు. ద్రవ్యోల్బణం కారణంగా ప్రజా పొదుపులు 50ఏళ్లలో అత్యల్ప స్థాయికి చేరుకున్నాయి. ఆర్థిక అసమానతలు గత 100 ఏళ్లలో అత్యధికంగా ఉన్నాయి. నోట్ల రద్దు, జీఎస్‌టీ, ప్రణాళిక లేని లాక్ డౌన్‌లు అసంఘటిత రంగాన్ని దెబ్బతీశాయన్నారు. కోట్లాది మంది ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయని, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, నమామి గంగే, 100 స్మార్ట్ సిటీలు వంటి కార్యక్రమాలు విఫలమయ్యాయి. భారతీయ రైల్వే నాశనమైంది. యుపిఎ శ్రమించి నిర్మించిన మౌలిక సదుపాయాల వద్ద మోడీ రిబ్బన్లు మాత్రమే కత్తిరిస్తున్నారని ఖర్గే విమర్శించారు.



# కలహాండిలో అవినీతి ఐఎఎస్!

## రూ.10 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో ఒక యువ ఐఎఎస్ అధికారి లంచం తీసుకుంటూ విజిలెన్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. కలహాండి జిల్లా ధర్మగఢ్ సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న 2021 బ్యాచ్‌కు చెందిన ధీమాన్ చక్మ, ఒక వ్యాపారి నుంచి రూ. 10 లక్షలు లంచం తీసుకుంటున్న సమయంలో విజిలెన్స్ అధికారులు ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ధీమాన్ చక్మ స్థానిక వ్యాపారిని ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటానని బెదిరించి, మొత్తం రూ. 20 లక్షలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ వ్యాపారవేత్త ముందుగా రూ.10 లక్షలు చెల్లించినప్పటికీ, ఆ తర్వాత విజిలెన్స్ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ధీమాన్ ప్రభుత్వ నివాసంలో వ్యాపారి నుంచి మిగిలిన రూ. 10 లక్షల లంచం తీసుకుని, ఆ డబ్బును టేబుల్ డ్రాయర్‌లో పెడుతుండగా విజిలెన్స్ అధికారులు ఆయనను పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన రూ. 10 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో ఆయన నివాసం నుంచి వివిధ డినామినేషన్లలో ఉన్న 26 కట్టల కరెన్సీ నోట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే విజిలెన్స్ అధికారులు ధీమాన్ అధికారిక నివాసంలో ఇంకా లోతుగా సోదాలు నిర్వహించగా, అదనంగా మరో రూ. 47 లక్షల నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ మొత్తంలో నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై అవినీతి నిరోధక చట్టం 2018, సెక్షన్ 7 కింద కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ధీమాన్ చక్మ వాస్తవానికి త్రిపురలోని కాంచన్‌పూర్‌కు చెందినవారు. ఆయన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారిగా కూడా పనిచేశారు. 2020 యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 482వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు.

# హింసాత్మకంగా మారిన లాస్‌ఏంజెల్స్

## వలసదారులు, నేషనల్ గార్డుల మధ్య తీవ్ర ఘర్షణ




**లాస్‌ఏంజెల్స్, జూన్ 9:** అమెరికాలోని లాస్ ఏంజిల్స్ నగరం వారాంతంలో ఉద్రిక్తతలు, హింసకు కేంద్రంగా మారింది. ఫెడరల్ ప్రభుత్వం నగరవ్యాప్తంగా చేపట్టిన ఇమ్మిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ప్రదర్శనకారులకు, నేషనల్ గార్డ్ దళాలు, పోలీసులకుమధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నగరంలోని డౌన్‌టౌన్ లాస్ ఏంజిల్స్, బోయల్ హైట్స్ ప్రాంతాలు నిరసనలకు ప్రధాన వేదికలుగా మారాయి. వందలాది మంది ఆందోళనకారులు మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌తో పాటు ఇతర ఫెడరల్ భవనాల వైపు దూసుకెళ్లారు. కొందరు నిరసనకారులు రద్దీగా ఉండే 101 ఫ్రీవేపైకి ప్రవేశించి, ఇరువైపులా ట్రాఫిక్‌ను పూర్తిగా స్తంభింపజేశారు. దీంతో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగారు. అధికారులపై వస్తువులు విసిరే వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేస్తామని లాఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుహెచ్చరించారు. గుంపులను చెదరగొట్టడానికి ఫ్లాష్ బ్యాంగ్‌లు, టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘర్షణల సమయంలో పలువురు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గాయపడినట్లు ఫెడరల్ అధికారులు తెలియజేశారు. ఒక్క శుక్రవారం రాత్రే కనీసం 29 మంది నిరసనకారులను అరెస్టు చేసినట్లు సమాచారం. ఫెడరల్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆపరేషన్లకు వ్యతిరేకంగా ప్రదర్శనకారులు, వలసదారుల హక్కుల సంఘాలు ఈ నిరసనలకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ చర్యలు స్థానిక సమాజాలలో భయాందోళనలు, ఆగ్రహాన్ని రేకెత్తించాయని వారు ఆరోపించారు.

కాలిఫోర్నియాకు 2వేల మంది నేషనల్ గార్డ్ దళాలను మోహరించడాన్ని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సమర్థించుకున్నారు. నిరసనకారులను హింసాత్మక గుంపులుగా అభివర్ణించిన ఆయన, ఫెడరల్ ఆస్తులను కాపాడతామని, నగరంలో శాంతిభద్రతలను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. అయితే, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ మాత్రం ట్రంప్ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే చర్య అని, ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇది రాష్ట్ర సార్వభౌమాధికారానికి తీవ్ర భంగం అని న్యూసమ్ పేర్కొన్నారు. వెస్ట్‌లేక్, పారామౌంట్ వంటి ఇతర ప్రాంతాలకు కూడా ఈ నిరసనలు వ్యాపించాయి. ఈ వారాంతపు ఘటనలు ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న నగరానికి, ఫెడరల్ అధికారులకు మధ్య సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి. శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సమాజ పెద్దలు, అధికారులు పిలుపునిస్తున్నారు.

# నా కొడుకుతో గొడవలో ట్రంప్‌దే విజయం

## మస్క్ తండ్రి ఎరాల్ మస్క్ స్పందన



**వాషింగ్టన్, జూన్ 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య విభేదాలు తీవ్రంగా మారిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ బహిరంగంగానే పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. దీనిపై తాజాగా మస్క్ తండ్రి ఎరాల్ మస్క్ స్పందించారు. గత కొన్ని నెలలుగా పరిపాలనకు సంబంధించిన విషయాల్లో మస్క్, ట్రంప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు. అయితే ట్రంప్ తీసుకువచ్చిన బిల్లు నేపథ్యంలో మస్క్ తీవ్ర అసహనానికి గురయ్యాడని.. అందుకే అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయంలో వారిద్దరి మధ్య గొడవ వచ్చిందని పేర్కొన్నారు. అందమైన భారీ బిల్లును ట్రంప్ తీసుకురావడాన్ని మస్క్ వ్యతిరేకించారని ఎరాల్‌అన్నారు. కాంగ్రెస్, సెనెట్‌లలో ఓట్లు పొందాలంటే ట్రంప్ అటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని విషయాన్ని మస్క్ అర్థం చేసుకోవట్లేదని పేర్కొన్నారు. ట్రంప్ దేశానికి అధ్యక్ష స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ వివాదంలో తన కుమారుడిపై ఆయనే గెలిచే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికయినా ఇద్దరు వివాదాలను పక్కనపెట్టి కలిసి పని చేయాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.మే నెలలో అమెరికా ప్రభుత్వం తీసుకొచ్చిన రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడంతో ట్రంప్‌తో దూరం పెరిగింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయానికి తాను కారణమని మస్క్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తోసిపుచ్చారు. తానెవరి సాయంలేకుండా నెగ్గానని సమాధానమిచ్చారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డోజ్) నుంచి తప్పించి నందుకే మస్క్‌కు అంత ఆక్రోశమని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇదే సమయంలో టెస్లా అధినేత కూడా సంచలన ఆరోపణలు చేశారు. లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టయిన్ కేసులో ట్రంప్ పాత్ర ఉందని, అందుకే ఆ కేసు ఫైళ్లను పూర్తి స్థాయిలో ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆరోపించారు. తర్వాత ఈ పరిణామాలపై అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రశ్నించగా.. తానుబిజీగా ఉన్నానంటూదాటవేశారు. అంతేకాదు.. మస్క్ గురించి తాను ఆలోచించడం లేదన్నారు.



# ఉక్రెయిన్‌పై 479 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా

## యుద్ధంలో అతిపెద్ద డ్రోన్ దాడి ఇదే..

**మాస్కో, జూన్ 9:** తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులు చేసిన నాటి నుంచి రష్యా మరింత కఠినంగా స్పందిస్తోంది. తాజాగా ఈ మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా.. 479 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడింది. ఈ విషయాన్ని కీవ్ వాయుసేన ధ్రువీకరించింది. దీంతోపాటు 20 క్షిపణులను కూడా తమ దేశంపై ప్రయోగించినట్లు పేర్కొంది. మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లో ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించింది. మాస్కో ప్రయోగించిన వాటిల్లో 277 డ్రోన్లు, 19 క్షిపణలను మార్గమధ్యంలోనే తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మొత్తంలో కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే లక్ష్యాలను తాకినట్లు వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై.. తెల్లవారే వరకు కొనసాగుతాయి. చీకట్లో చాలా వరకు యుఎవిలను గుర్తించడం కష్టం కావడంతో.. ఈ వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఇటీవల మాస్కో పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకొంటున్నట్లు విమర్శలున్నాయి. ఇప్పటివరకు రష్యా దాడుల్లో 12,000 మంది ఉక్రెయిన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు రష్యా మాత్రం తాము కేవలం సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతోంది.

**రష్యా నేవీ సరికొత్త వ్యూహం..**

రష్యా నౌకాదళం కోసం సరికొత్త వ్యూహాన్ని ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఆమోదించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ దళంగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషేవ్ వెల్లడించారు.

ఈ ప్లాన్ గురించి మరే వివరా లను ఆయన వెల్లడించలేదు. చైనా, అమెరికా తర్వాత మూడో అతిపెద్ద నేవీ రష్యా వద్దే ఉంది. కానీ, ఇటీవల ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధంలో దానికి తీవ్ర స్థాయిలో ఎదురుదెబ్బలు తగిలాయి. ప్రస్తుతం మాస్కో వద్ద 79 జలాంతర్గాము లున్నాయి. వీటిల్లో 14 అణుశక్తితో పనిచేస్తాయి. ఇక 222 యుద్ధనౌకలు కూడా ఆ దేశ అమ్ముల పొదిలో ఉన్నాయి. తాజాగా పుతిన్ ఆమోదించిన వ్యూహం ప్రకారం 2050 నాటికి రష్యా నౌకాదళాన్ని శక్తిమంతంగా తీర్చిదిద్దాల్సి ఉంటుంది. ఇక మరోవైపు చైనా నౌకాదళం వేగంగా ఎదుగుతోందని అమెరికా రక్షణ శాఖ నివేదిక పేర్కొంది. 2030 నాటికి దాని వద్ద 460 నౌకలు ఉంటాయని పేర్కొంది.

# ట్రంప్‌కూ తప్పని తడబాట్లు!

## విమానం ఎక్కుతూ మెట్లపై తూలి పడబోయిన అమెరికా అధ్యక్షుడు



**న్యూజెర్సీ, జూన్ 9:** రెండోసారి అధ్యక్ష పీఠం అధిరోహించిన డొనాల్డ్ ట్రంప్ టైమ్ అస్సలు బాగులేదు. ఎన్నికల్లో తన వెన్నంటి నిలిచి విజయంలో కీలకంగా వ్యవహరించిన మిత్రుడు ఎలాన్ మస్క్ ఆయనకు శత్రువయ్యాడు. ట్రంప్ విధానాలు, నిర్ణయాలను బాహటంగా వ్యతిరేకిస్తూ కంట్లో నలుసుగా మారిపోయాడు మస్క్. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్టు సమాచారం. ఇంకో వైపు పని ఒత్తిడితో అల్లాడిపోతున్నారు. దీంతో ఆయన తాజాగా, విమానం ఎక్కుతూ తుళ్లిపడబోయారు. త్రుటిలో ఆయన మెట్ల మీద నుంచి కిందపడిపోయేవారు.అదృష్టం బాగుండి ట్రంప్‌కి పెద్దప్రమాదంతప్పింది. డొనాల్డ్ ట్రంప్ న్యూజెర్సీలోని మారిస్‌టౌన్ మున్సిపల్ విమానాశ్రయంలో విమానం ఎక్కుతూ తూలిపడ్డారు. మెట్లపై నుంచి ఎక్కుతూ కుడిచేత్తో రెయిలింగ్ పట్టుకున్నారు. ఈ క్రమంలో ఓ మెట్టు చివరన కాలు పెట్టడంతో జారిపడ్డారు. ఆ వెంటనే నిలదొక్కని రెయిలింగ్‌ను పట్టుకుని ఉండటం వల్ల మోకాళ్లపై కింద పడపోకుండా నియంత్రించుకున్నారు. అనంతరం పైకి లేచి, చకచకా అక్కడినుంచి పైకివెళ్లి విమానం ఎక్కారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలో ఆయన తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లిపోయినట్టుతెలుస్తోంది. అటు, మిత్రుడు ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌నకు షాకిచ్చిన విషయం తెలిసిందే. తడబాటుకు ముందు ట్రంప్ ముఖంలో ఏదో తెలియని బాధ స్పష్టంగా కనిపిస్తోంది. ఆయన దీర్ఘంగా ఆలోచిస్తూ మెట్లు ఎక్కడంతో తడబడ్డారు. కేవలం ట్రంప్ మాత్రమే కాదు, ఆయన పక్కనే ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా తడబడటం గమనార్హం. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు వ్యంగ్యంగా కామెంట్ చేస్తున్నారు.గతేడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో డెమొక్రాట్ నేత జో బైడెన్ మానసిక స్థితి గురించి కామెంట్లు చేసిన ట్రంప్.. ఇప్పుడు తన పరిస్థితి గురించి ఏమంటారు? అని ప్రశ్నిస్తున్నారు.

# దక్షిణాదిపై బలవంతంగా హిందీ అమలు!

## నటుడు, ఎంఎన్ఎం అధినేత కమల్‌హాసన్

**చెన్నై,జూన్ 9:** దేశంలో భాషా విధానంపై చర్చలు కొనసాగుతున్న వేళ, ప్రముఖ నటుడు కమల్ హాసన్ దక్షిణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మరోసారి స్పష్టం చేశారు. తన తాజా చిత్రం థగ్ లైఫ్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, భాష అనేది స్వచ్ఛందంగా నేర్చుకోవాల్సిన విషయమని, విద్య అనేది అడ్డంకులు లేని అభ్యాసంగా ఉండాలని తెలిపారు. భాష ఏకరూపతను అమలుచేసే సాధనంగా మారకూడదని అన్నారు. విద్యను అభ్యసించడానికి అడ్డంకులు సృష్టించకుండా సులువైన మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఒకే జాతీయ భాషను బలవంతంగా రుద్దడం కంటే ఇంగ్లిష్, స్పానిష్ లేదా చైనీస్ వంటి అంతర్జాతీయ భాషలపై దృష్టి సారించడం ద్వారా ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు పొందవచ్చని కమల్ సూచించారు. జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా సూత్రాన్ని తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ భాషలను పక్కనపెట్టి హిందీని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తోందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండించింది. ఇటీవల కమల్ హాసన్ మరో దక్షిణాది భాష అయిన కన్నడ మూలాలపై చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పడానికి ఆయన నిరాకరించడంతో ఆయన నటిస్తున్న థగ్ లైఫ్ చిత్రం కర్ణాటకలో విడుదల కాలేదు.

# పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్ అపహరణ?



**టెల్‌అవీవ్, జూన్ 9:** మానవతా సాయంతో గాజాకు బయల్దేరిన పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్‌ను ఇజ్రాయెల్ దళాలు అడ్డుకున్నాయి. ఆమెతోపాటు మరికొందరు హక్కుల కార్యకర్తలు ప్రయాణిస్తున్న నౌకను ఐడిఎఫ్ కమాండోలు చుట్టుముట్టారు. తమను ఇజ్రాయెల్ దళాలు కిడ్నాప్ చేశాయంటూ గ్రెటా థన్‌బర్గ్ ఆరోపించారు. ఈ మేరకు ఇన్‌స్టాలో ఓ విడియో విడుదల చేశారు. ఫ్రీడం ఫ్లోటిల్లా సభ్యులతో కలిసి గాజా వెళ్తుండగా తమను అడ్డుకొని బంధించారని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజం తమకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్రిటిష్ జెండాతో ఉన్న ఈ నౌక పేరు మద్లీన్. పాలస్తీనా అనుకూల ఫ్రీడయ్ ఫ్లోటిల్లా కొయలేషన్ అనే సంస్థ చేపట్టిన మిషన్‌లో భాగంగా దీన్ని నిర్వహిస్తోంది. ఈ నౌకలో గ్రెటా థన్‌బర్గ్, మెంబర్ ఆఫ్ యూరోపియన్ పార్లమెంట్ రీమా హసన్‌తో పాటు మొత్తం 12 మంది ఉన్నారు. వీరంతా గాజా పౌరుల కోసం ఆహారం, బేబీ ఫార్ములా తీసుకొని జూన్ 6న సిసిలీ ప్రాంతం నుంచి బయల్దేరారు. ఈ సాయంత్రానికి గాజా స్ట్రిప్ చేరుకోవాల్సి ఉండగా.. సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ ఆర్మీ అంతర్జాతీయ జలాల్లో వీరిని అడ్డుకుంది. అనంతరం నౌకను ఇజ్రాయెల్ పోర్టుకు మళ్లించాయి.

అయితే, గాజా నలువైపులా ఆంక్షలు ఉండటంతో వీరి నౌకనను అదుపులోకి తీసుకున్నట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. దీనిపై ఇజ్రాయెల్ విదేశీ మంత్రిత్వ శాఖ స్పందించింది. అది మానవతా సాయం అందించడం కోసం వస్తోన్న నౌక కాదని, కేవలం సెలబ్రిటీల 'సెల్ఫీ' యాత్ర అని ఆరోపించింది. అందులో ఆహార పదార్థాలు కూడా చాలా తక్కువ మొత్తంలోనే ఉన్నాయని పేర్కొంది.

## కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఐ.వాణి బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం, జూన్ 9 ప్రభాతవార్త

కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) నూతన సూపరింటెం డెంట్‌గా అదనపు డీఎంఈ క్యాడర్‌లో ప్రసూతి, స్త్రీల విభాగం ప్రొఫెసర్ డా.ఐ.వాణి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం సాయంత్రం 4:30 గంటలకు ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్, హెచ్ఓడి డా.పి.శివానంద నుండి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతల అప్పగింత కార్యక్రమానికి హాజరైన ఆసుపత్రిలోని ముఖ్య అధికారులు, సిబ్బందిలో సీఎస్ఆర్ఎంఓ డా.యు.శ్రీహరి (ఎండి హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్), అడ్మినిస్ట్రేటర్ బి.వి.రమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా.జి.మెహర్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్లు డా.డి.రాధాకృష్ణన్, డా.వి.రవి, డా.ఎల్.లోకనాథ్ రావు, డా.జి.వాసవి లత, అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎస్.సుమతితో పాటు వైద్య మినిస్టరియల్ సిబ్బంది ఉన్నారు. అదనపు డీఎంఈ క్యాడర్ లో సూపరింటెండెంట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత డా.ఐ.వాణి మాట్లాడుతూ రోగుల సంరక్షణ, ట్రీట్మెంట్ ప్రమాణాలను మెరుగుపరచడమే తన ముందున్న ప్రధమ లక్ష్యమని, తద్వారా కేజీహెచ్ ఉన్నతి సాధించి సంస్కరణల ద్వారా ఆసుపత్రి ప్రతిష్టను ఇనుమడింపజేయడంలో అందరి సిబ్బందీ సహాయ సహ కారాలు అందజేయాలని తద్వారా కేజీహెచ్‌ను మరింత ఉన్నతికి తీసుకెళ్దామని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## ఎన్డీఏ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్తాం..

### వికసిత భారత్ జిల్లా కో-కన్వీనర్ మూల వెంకటరావు



విశాఖపట్నం, జూన్ 9 ప్రభాతవార్త

2014 నుండి 2025 వరకు దేశంలో విజయ వంతంగా సాగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ సుపరిపాలనను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు బిజెపి బీసీ నేత, వికసితభారత్ జిల్లా కో కన్వీనర్ మూల వెంకటరావు తెలియజేశారు. ఆదివారం ఉదయం మాధవధార జాతీయ రహదారిలో గల బొత్స స్క్వేర్‌లో జిల్లా పార్టీ అధ్యక్షుడు పరశురామ్ రాజు ఆధ్వర్యంలో జరిగిన వికసితభారత్ 2047 సదస్సులో ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి మాధవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు పరశురామ్ రాజు పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా మీడియా ఇంచార్జ్ కేశవ్ కాంత్, వికసిత్ భారత్ కార్యక్రమాల జిల్లా కో కన్వీనర్ మూల వెంకట్రావు తదితర ప్రముఖులు పాల్గొని వికసిత భారత్ 2047 అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరా లను మూల వెంకటరావు మీడియాకు వెల్లడించారు. దేశంలో యూపీఏ, ఎన్డీఏ పాలనల మధ్య వ్యత్యాసం, ఎన్డీఏ పాలనలో జరుగుగుతున్న అభివృద్ధి, ప్రపంచంలో భారత్ సాధించిన విజయాలను ప్రజలకు వివరించేం దుకు జూన్ 9 నుండి జూలై 23 వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్యులు ఇంజనీర్లు విద్యావేత్తలతో సమావేశాలు నిర్వహించి దేశంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామ న్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి దేశభక్తిని పెంపొందిస్తామని చెప్పారు. నగరాలు పట్టణాలు పల్లెల్లో వీధి సమావేశాలు నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. మారుతున్న భారత్ .. నా అనుభవం అనే అం శంపై డిజిటల్ పోటీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే మెజారిటీ ప్రజలు ఆయుష్మాన్ భవ రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చైతన్యం కలిగిస్తామని తెలిపారు.

## అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై, ప్రసారం చేసిన ఛానెల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డా.చక్రవర్తి, జీవీఎంసీ 33వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తిరుమల దేవి చక్రవర్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కే.సతీష్‌కు ఫిర్యాదు చేసారు. గౌతమ బుద్దుడి ఆనవాళ్లు ఉన్న నేల అమరావతి. అలాంటి బౌద్ధం విలసిల్లిన ప్రాంతాన్ని ఛానెల్‌లో సమాజంలో పలకడానికి ఇబ్బంది పడే పదజాలంతో చేసిన వాఖ్యలు, లక్షలాది ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా వాఖ్యానించిన, ప్రసారం చేసిన ఛానెల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గందా సత్య,పొట్నూరు మీనాక్షి,సింగంపల్లి మాధవి,లంకా కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## గాన గంధర్వ బాలుకు స్వర 'నీరాజనం'

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

స్వరార్చన, డీఎన్ఆర్ మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ద్వారకా నగర్ పౌర గ్రంధాలయంలో ఎస్‌పి బాలు జయం తిని పురస్కరించుకుని నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యాంతం అందరిని అలరించింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబు, కృష్ణలు నటించిన పలు చిత్రాలోని గాన గంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం పాటలతో సినీ సంగీత విభావరిని నిర్వహించారు. ఈ సంధర్భంగా గాయని గాయకులు డి.భూపతి రావు, భయ్యా శ్రీనివాస్, కృష్ణం రాజు, నర్సింగ రావు, ఎంవిఆర్, నేరెళ్ల రమేష్, రంజిత, మాధురి, సుజాత, ఈశ్వరి తదితరులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.




## 12వ వార్డులో యోగాంధ్రపై అవగాహన ర్యాలీ



ఆరిలోవ, జూన్ 9, ప్రభాతవార్త

ఈ నెల 21న బీచ్ రోడ్‌లో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 12వ వార్డులో అన్ని సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగ చేయడం వల్ల మనం ఎంతో ఆరోగ్యంగా ఉంటూ అనేక వ్యాధులు దూరమౌతాయని, యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో దినచర్య కావాలని, యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా స్త్రీలు, పురుషులు తేడా లేకుండా ప్రతిఒక్కరు యోగ సెంటర్లలో యోగ నేర్చుకోవాలని ర్యాలీ ద్వారా అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు ఇన్చార్జ్ ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, కూటమి నాయకులు పొట్టి అప్పారావు, రాగుల తిమోతి, ఆర్పీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని మోసగించి పార్క్ స్థలంలో పొందిన పట్టాలను వెంటనే రద్దు చెయ్యాలి..

### ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో రూరల్ తహశీల్దార్‌కు ఫిర్యాదు

ఆరిలోవ, జూన్ 9, ప్రభాతవార్త



పార్కు స్థలాన్ని కబ్జా చేసి ప్రభుత్వాన్ని మోసగించి పొందిన పట్టాలను వెంటనే రద్దు చేయాలనీ అలాగే ఆ స్థలాలకు క్రమబద్ధీకరణ నిలుపదల చేయాలనీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో సోమవారం సామాజిక కార్యకర్త చేకూరి రజని రూరల్ ఎమ్మార్వో పాల్ కిరణ్‌కు ఫిర్యాదు చేశారు. మధురవాడ, స్వతంత్రనగర్‌లో గల బ్రహ్మం ఆలయం వద్ద జీవీఎంసీ పార్కు స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టి అక్రమ మార్గాన ప్రభుత్వాన్ని మోసగించి పట్టాలు పొందారని ఎమ్మార్వో దృష్టికి తీసుకు వెళ్లారు. మరలా ప్రభుత్వాన్ని మోసగించి వాటిని ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి సిద్ధమవుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈడబ్ల్యుఎస్ లే అవుట్ పార్క్ స్థలాన్ని ఆక్రమించడంతో పాటు ఆ స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రయత్నించడం ప్రభుత్వాన్ని మోసగించినట్టే అవుతుందన్నారు. కనుక ఎమ్మార్వో వీటిపై దృష్టి సారించి అక్రమంగా పొందిన పట్టాలను రద్దుచేసి ఆ స్థలాలకు క్రమబద్ధీకరణ నిలుపుదల చేయాలని ఫిర్యాదులో కోరారు.

## వేడుకగా 'పందిరిరాట' మహోత్సవం



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మా దాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయం ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ ఈవో జీవీ రమాభాయి సారథ్యంలో మంగళధ్వని వేదమంత్రములతో శైవఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు జి.భార్గవశర్మ సాంప్రదాయ రీతిలో పందిరి రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలాలు అందజేసి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములు వితరణ చేశారు. 11వ తేదీ బుధవారం సాయంత్రం 6గంటలకు ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారికి వార్షిక కళ్యాణం నిర్వహిస్తున్నామని ఈవో తెలిపారు. దాతలు భక్తులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించమని కోరారు. కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన వారు నేరుగా ఆలయ సిబ్బందిని, అర్చక స్వామి వారిని సంప్రదించాలని సూచించారు.

## కార్మిక బంధు.. పేదల పక్షపాతి.. స్వర్గీయ పల్లా సింహాచలంకు ఘన నివాళులు



గాజువాక, జూన్ 9, ప్రభాతవార్త

నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమ న్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం గాజువాక పార్టీ కార్యాలయం లో స్వర్గీయ పల్లా సింహాచలం చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లాసింహాచలం చేసిన సేవలు కొనియాడారు. జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 88వ కార్పొరేటర్ మొల్ల ముత్యాల నాయుడు, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, పాల్తేటి పెంటారావు, సైనీ రామారావు, 86వ వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, మహిళలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 3 గంటల్లో కనిపెట్టారు

### - అదృశ్యమైన మహిళను గుర్తించిన పెందుర్తి పోలీసులు - పోలీసుల తక్షణ చర్యను అభినందించిన ప్రజలు



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

అదృశ్యమైన మహిళను కేవలం మూడు గంటల వ్యవధిలోనే పెందుర్తి పోలీసులు కనిపెట్టి శభాష్ అనిపించుకున్నారు. ఆదివారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో, పెందుర్తి శ్రమశక్తి నగర్‌కు చెందిన నర్సింగరావు అనే వ్యక్తి, తన 60 ఏళ్ల భార్య కనిపించడం లేదని పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ప్రత్యేక పార్టీలు ఏర్పాటు చేశారు..గుడి దర్శనానికి వెళ్లిన ఆమె, మళ్లీ తిరిగి ఇంటికి రాలేకపోయినట్టుగాను అలాగే ఆమెకు అప్పుడప్పుడు జ్ఞాపకశక్తి లోపించే సమస్య ఉందని కుటుంబ సభ్యుల ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. ఈ మేరకు అదృశ్యమైన మహిళను అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో గుర్తించి సురక్షితంగా ఆమె భర్తకు అప్పగించారు. ఈ తక్షణ స్పందనతో పౌరుల్లో భద్రత పట్ల నమ్మకం పెరిగింది. మిస్సింగ్ స్త్రీ ని కేవలం మూడు గంటల వ్యవధిలో గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించినందుకు ఆమె భర్త నర్సింగరావు సహా చుట్టుపక్కల నివాసితులు పెందుర్తి పోలీసుల వేగవంతమైన స్పందనను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## కురుపాం మార్కెట్ మెయిన్ రోడ్‌లో 'ది ఐ స్కూల్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

కురుపాం మార్కెట్ మెయిన్ రోడ్‌లో ఉన్న వైజాగ్ ఎంపోరియం ఎదురుగా 'ది ఐ స్కూల్'ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్లే గ్రూప్, నర్సరీ, కేజీ వన్, కేజీ టు అడ్మిషన్లు కల్పిస్తున్నా మని, విద్యార్థులకు నాణ్యమైన బోధన కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడు తూ విద్యార్థులకు ఆట పాటల ద్వారా బోధన చిన్ననాటి నుండి అలవర్చుకోవాలని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ సాధిక్, జనసేన పార్టీ నేత సింహాచలం, స్థానిక వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు తాతారావు, బిజెపి అధ్యక్షులు రాజు, పెద్దలు సత్యనారాయణ, తాతారావు, కోటమ్మ, కూటమి నేతలు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌తోనే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ




విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

తొమ్మిది నుండి 14ఏళ్ల వయస్సు గల ఆడపిల్లల కు సెర్వావాక్ వ్యాక్సిన్ వేయడం ద్వారానే గర్భా శయ ముఖ్య ద్వార క్యాన్సర్‌ను నియంత్రించగల మని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రిటైర్డ్ అధికారి డాక్టర్ సరోజిని అన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సంయుక్తంగా పాత పోస్టా ఫసు సమీపంలోని మత్స్యకార భవనంలో సోమవారం ఉదయం జర్నలిస్టుల ఆడపిల్లలకు నిర్వహించిన సెర్వావాక్ వ్యాక్సిన్ రెండో డోసు వేసే కార్యక్రమంను ఆమె ప్రారంభించారు. వ్యాక్సిన్ ద్వారానే ది హ్యూమన్ పాపిలోమా వైరస్‌ను అరికట్టగలమని ఈ వ్యాక్సిన్ వేసుకునే ఆడపిల్లలకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తల్లిదండ్రులు ఈ విషయంలో భయపడాల్సిన పనిలేదని చెప్పారు. 45 ఏళ్ల వయసు వరకు మహిళలు ఈ వ్యాక్సిన్ వేసుకోవచ్చని క్యాన్సర్ నియంత్రణకు ఇంతకన్నా మరో మార్గం లేదన్నారు. సభకు అధ్యక్షతన వహించిన చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఈ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టామని రెండు డోసులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలపై చైతన్య స్రవంతి ప్రజలను చైతన్య పరుస్తూనే ఉందన్నారు. ఇప్పటికే చైతన్య స్రవంతి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని ముమ్ముందు మరిన్ని సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ జి. వల్లేశ్వర్ మాట్లాడుతూ చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక సేవే ధ్యేయంగా ఏర్పాటు అయిందని నాటి నుండి నేటి వరకు లక్ష్యాలను సాధించి అన్ని వర్గాలను ఆకట్టుకుందని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రహమాన్ ప్రస్తుత అధ్యక్షులు షిరిన్ రహమాన్‌లు ప్రజారోగ్యంను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి వ్యాక్సి నేషన్ కార్యక్రమాలు నిర్వహించడం ముదావాహమన్నారు. మరో సీనియర్ జర్నలిస్టు బులుసు ప్రభాకరశర్మ మాట్లాడుతూ ప్రజల కోసం రెహమాన్,షిరీన్ రహమాన్ దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయని కొనియాడారు. ఈ సందర్భంగా వల్లేశ్వర్, బులుసు ప్రభాకర్ శర్మ,సరోజినిలను వుడా మాజీ చైర్మన్ రహమాన్, షిరీన్ రహమాన్ దంపతులు ఘనంగా సత్కరించారు. బిజెపి నాయకులు అత్తిలి శంకర్రావు ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి నారాయణ్, జి శ్రీనివాస్, చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ,రుకియా భాను,లక్ష్మీ శారద, ఉమ, దేవి గొలగాని రవీశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కనకమాంబ అమ్మవారు పండుగ మహోత్సవంలో పాల్గొన్న కె.కె రాజు



విశాఖపట్నం, జూన్ 9 ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు శ్రీశ్రీశ్రీ కనకమాంబ అమ్మవారు పండుగ మహోత్సవంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం బోతుబంతి హరి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు మువ్వల సంతోష్, బోగవల్లి గోవింద్, నూకరాజు, సారిపల్లి సంతోష్, కొమ్ము నాగు, అప్పలరాజు, సూరిబాబు, శివ, గణేష్ నగర్ శివాలయం హరి బాయ్స్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న వైఎస్ షర్మిల పర్యటన

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 18వ తేదీ విశాఖలో పర్యటిస్తున్నట్లు విశాఖ డిసిసి అధ్యక్షులు అడ్డాల వెంకట వరమరాజు తెలిపారు. సోమవారం జగదాంబ సెంటర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డిసిసి అధ్యక్షులు అడ్డాల వెంకట వరమరాజు, ఏపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీకాకుళం ఇన్చార్జి గాదం మహేష్, వెస్ట్ కోఆర్డినేటర్ సూర్యనారాయణ, ఈస్ట్ కోఆర్డినేటర్ దండి ప్రియాంక ,భీమిలి కోఆర్డినేటర్ సవరవెల్లి రామకృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్,సీనియర్ నాయకులు రెడ్డి మధుసూదన్, కస్తూరి వెంకటరావు, త్రినాధ రావు, రజియా బేగం కార్యకర్తలు పాల్గొన్నారు.



# లోకేష్‌కు ఘన స్వాగతం





విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి లోకేష్‌కు ముందుగా ఎంపీ శ్రీభరత్, హెూంమంత్రి వంగలపూడి అనిత స్వాగతం పలికారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే గణబాబు కూడా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లాలో మంత్రి లోకేష్ పర్యటన ముందుగా ఉదయం 11గం.లకు పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ లో జరిగే షైనింగ్ స్టార్స్ అవార్డ్-2025 కార్యక్రమంలో పాల్గొంటారు. పది, ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించనున్నారు. అనంతరం పార్వతీపురం మండలం చినబొండపల్లిలో ఉత్తమ కార్యకర్తలతో మంత్రి లోకేష్ సమావేశం. అనంతరం పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు.

### భీమిలి వరకు యోగా వేడుకలు

## గిన్నిస్ బుక్ లక్ష్యంగా విశాఖలో భారీ ఏర్పాట్లు

**ఎం.టి.కృష్ణబాబు, రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ**




విశాఖపట్నం, జూన్ 9 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లాలో విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జీ. వీరపాండియన్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర 8వ పేజీలో

## మాజీ శాసనసభ్యులు పల్లాకు కె.కె.రాజు నివాళి



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త

గాజువాక శాసనసభ్యులు, పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం ఇటీవల పరమపదించిన నేపథ్యంలో పల్లా శ్రీనివాసరావును విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.కె.రాజు సీతమ్మ పేటలో గల వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు, కార్పొరేటర్లు అనిల్ కుమార్ రాజు, వావిలాపల్లి ప్రసాద్, రేయ్య వెంకటరమణ, స్టాండింగ్ కమిటీ మెంబర్ సేనాపతి అప్పారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, మాజీ కార్పొరేటర్ మువ్వల పోలారావు, సీనియర్ నాయకులు ఉడా రవి, ద్రోణ రాజు శ్రీవత్సవ, సతీష్ వర్మ, కిరణ్ రాజు, నీలీరవి, గుజ్జు వెంకటరెడ్డి, మువ్వల సంతోష్, బోగవల్లి గోవింద్, హరి, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా షైనింగ్ స్టార్స్

# అవార్డుల కార్యక్రమం







**పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం**

8లో

## యోగా జీవితంలో భాగం కావాలి..



**మూడు వేల మందితో యోగాసనాలు.. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**

ఎలమంచిలి, జూన్ 9, ప్రభాతవార్త

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో నిర్వహిస్తున్న యోగ సాధన కార్యక్రమాన్ని రాంబిల్లి మండలం ధనదిబ్బలు బౌద్ధ ఆరామాల వద్ద సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయా కృష్ణన్, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేల సంవత్సరాల ప్రాచీన బౌద్ధ ఆరామం ధనదిబ్బల వద్ద యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతానికి మరల గుర్తింపు రావడం సంతోష దాయకమని అన్నారు. యోగ సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. యోగ సాధన ద్వారా ఆరోగ్యం బాగుంటుందని, మన మునుపటి తరాల వలె ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యోగా కార్యక్రమాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారని తెలిపారు. 12న అచ్యుతా పురం ఎస్ఇజెడ్‌లో నిర్వహించే జిల్లాస్థాయి మెగా యోగా 8వ పేజీలో

## రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది..



**91 మంది షైనింగ్ స్టార్స్‌కు సత్కారం : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

8లో

### విశాఖ ఎంజిఎం లాన్‌లో

## వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో యోగాంధ్ర




8లో

# అట్టహాసంగా షైనింగ్ స్టార్స్..

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించి షైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంకల్పించిన క్రమంలో... సోమవారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాలులో షైనింగ్ స్టార్స్ అవార్డుల బహూకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఎంపీ శ్రీ భరత్, ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విద్యాశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు, డిఇఓ ప్రేమ్ కుమార్, ఏపీసీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన షైనింగ్ స్టార్స్, డ్రీమ్, గ్రాటిట్యూడ్ వాల్స్ ను ముఖ్య అతిథులు పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 121 మందికి అవార్డులు బహుకరించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 83 మందికి, ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 38 మందికి అవార్డుల అంద జేసారు. ఒక్కో విద్యార్థికి రూ.20వేల క్యాష్ ప్రైజ్, మెడల్, ప్రశంసా పత్రం ముఖ్య అతిథులు అందజేసారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది..

పాడేరు,జూన్9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్ధులు ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివితే నూరు శాతం ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. సోమవారం విద్యాశాఖ అధ్వర్యంలో స్థానిక ఒక పంక్షన్ హాలులో నిర్వహించిన పది, ఇంటర్మీడియత్ విద్యార్థుల ప్రతిభా అవార్డుల పురస్కార ప్రధానోత్సవంలో ఆయనముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుతి, మెడల్, ప్రశంసాపత్రాలతో సత్కరిస్తోందన్నారు. తలిదండ్రులు విద్యార్థుల బలాలు, బలహీనతలపై దృష్టి పెట్టాలన్నరు. విద్యార్థులకు కేరీర్ గైడెన్స్ అవగాహ కల్పిస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 72 మంది విద్యార్థనీ విద్యార్థులకు, ఇంటర్మీడియట్లో 19 మంది. విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేలు చెక్కును, ప్రశంసా పత్రం, మెడల్ను అందజేసి సత్కరించారు. ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ పది, ఇంటర్మీడియట్ తరగతుతు విద్యార్థుల దశ దిశ మారుస్తాయని చెప్పారు. విద్యార్థులకు కళలు, క్రీడలలో ప్రతిభకనబరచి ఉన్నతంగా రాణించాలన్నారు. పాఠశాలలో మార్గదర్శి కార్యక్రమాన్ని అమలు చేసి ఉన్నత చదువులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సకాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. సబ్ కలెక్టర్ జనసేన నేత డా.వంపూరి గంగులయ్య ప్రసంగించారు. గిరిజన విద్యార్థులో ప్రతిభకు కొదవ లేదన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నతంగా చదువుకోవాలన్నారు. అన్ని రంగాలలో విజయం సాధించాలని సూచించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు. సర్వశిక్ష ఎపిసి డా. స్వామి నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, పాడేరు ఎంపిపి పొనారి రత్నకుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ఇంటర్మడియట్ అధికారి శంకరరావు, పలువురు ఎం ఇ ఓలు, విద్యార్థులు, తలిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా జీవితంలో భాగం కావాలి..

7వ తరువాయి ..

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే ప్రపంచ యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి, యితర నాయకులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని అన్నారు. జిల్లా నుండి కనీసం 60వేల మంది హాజరు కావాలన్నారు. జిల్లాకు సంబంధించిన ప్రజలకు రూట్ మ్యాప్ , కేటాయించిన స్థలం వివరాలు తెలియజేయడం జరుగుతుందని, ప్రజలందరూ అక్కడికి స్వచ్ఛందంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం ధనదిబ్బలు బౌద్ధ ఆరామాల వద్ద నుండి కొత్తూరు వరకు యోగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్ శిరీషా రాణి, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కే లావణ్య, జిల్లా పర్యాటక అధికారి కె. మనోరమ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# భీమిలి వరకు యోగా వేడుకలు

7వ తరువాయి ..

ప్రసాద్ల సమక్షంలో, ఈనెల 21వ తేదీన జరిగే "యోగాంధ్ర" కార్యక్రమానికి సంబంధించి జిల్లాస్థాయి అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ, ఈ భారీ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం దక్కించుకునే అవకాశం ఉందని, అందుకే ప్రతి ఒక్కరు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ప్రధాన వేదిక నుంచి భీమిలి వరకు జరిగే ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు విద్యుద్దీకరణ, ఇంటర్నెట్, ఎల్ఇడి స్క్రీన్లు, సీసీ కెమెరాలు, డ్రోన్లు, రవాణా, పార్కింగ్, త్రాగునీరు తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వీఎంఆర్డిఏ కమిషనర్ కే. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, రాష్ట్ర అధికారులు సూర్య తేజ్, దినేష్ కుమార్, అభిషిత్, ఇతర జిల్లా అధికారులు, వివిధ ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ ఎంజిఎం లాన్లో..

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త

సాగర్ తీరాన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విఎంఆర్డిఎ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విఎం ఆర్డిఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, కమిషనర్ కే.ఎస్ విశ్వనాథ్, జాయింట్ కమిషనర్ కే.రమేష్ పాల్గొన్నారు. సాగర్ తీరంలో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు సైకత శిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగాంధ్రలో 300 మంది వి.ఎం.ఆర్.డిఏ ఉద్యోగులు, యోగ అధ్యాపకులు, నగరవాసులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు తోలు తీస్తున్న పెందుర్తి పోలీసులు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగడాన్ని, ధూమపానం సేవించడాన్ని తీవ్రంగా నిరోధిస్తున్న వైనం -మూడు నెలల్లో మద్యం త్రాగిన 600 మందిపై కేసులు నమోదు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అసాంఘిక శక్తులపై పెందుర్తి పోలీసులు ఉక్కుపాదం మోపారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న వారికి తోలు తీస్తున్నారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ నేతృత్వంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగుట , ధూమపానం సేవించడంపై ప్రత్యేక దృష్టి సారించి డ్రోన్ల సహాయంతో పర్యవేక్షణ చేపట్టారు.గత మూడు నెలల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగిన వారిపై 600 కేసులు నమోదు చేశారు..అలాగే ధూమపానం చేసిన 120 మందిపై కేసులు పెట్టారు..ఈ చర్యల వల్ల పలు ప్రాంతాల్లో జన జీవనంలో మార్పు స్పష్టంగా కనిపించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పెందుర్తి పోలీస్ సిబ్బంది ప్రతి రోజు మారుమూల ప్రాంతాల్లో కూడా గస్తీ నిర్వహిస్తూ, ఎవరైనా బహిరంగంగా మద్యం త్రాగుతూ లేదా సిగరెట్ తాగుతూ కనిపిస్తే, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సిఐ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతకే ప్రాధాన్యత అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగటం వల్ల చుట్టుపక్కల వారిపై భయ భ్రాంతులు ఏర్పడతాయన్నారు. అలాగే ధూమపానం పక్కన ఉన్న వారిపై ఆరోగ్యపరమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. అందువల్ల ఇటువంటి కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తున్నాం అన్నారు.

### ప్రజలకు పోలీసుల సూచనలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగవద్దు.బహిరంగంగా ధూమపానం చేయవద్దు.అటువంటి చర్యలు చేయడం వల్ల బి.ఎన్.ఎస్ సెక్షన్ ప్రకారం నేరంగా పరిగణించబడుతుంది, జరిమానా, జైలుశిక్షలు విధించబడే అవకాశం ఉంది. ప్రజలు కూడా ఇటువంటి ఘటనలు గమనిస్తే 100 లేదా పెందుర్తి పోలీస్ స్టేషన్ (9676797314)కు సమాచారం ఇవ్వాలనీ పోలీసులు సూచించారు.



# దాబాల నిర్వహణలో చట్టపరమైన ప్రమాణాలు పాటించాలి

## శాంతి భద్రతకు భంగం కలిగించే కార్యకలాపాలను ఉపేక్షించం -చట్టాన్ని గౌరవించని వారిపై కఠిన చర్యలు -దాబా యజమానులకు పెందుర్తి సీఐ సతీష్ కుమార్ హెచ్చరికలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దాబాల నిర్వహణలో చట్టపరమైన ప్రమాణాలు పాటించాలనీ అలా కాకుండా చట్టాన్ని గౌరవించని వారిపై కఠిన చర్యలు చేపడతామని పెందుర్తి సీఏ సతీష్ కుమార్ దాబా యజమానులకు హెచ్చరించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దాబాల్లో ఇటీవల కాలంలో మద్యం సేవించటానికి అనుమతిస్తున్నారని తెలిసిన నేపథ్యంలో ఆయన నిర్వహులకు స్పష్టమైన నిబంధనలతో నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు దాబా నిర్వహణలో చట్టపరమైన ప్రమాణాలు పాటించాలని, లేదంటే బిఎన్ఎస్ సెక్షన్ 195, 356, 292, 109 కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దాబా ప్రాంగణంలో మద్యం తాగటానికి, తెచ్చుకొచ్చేందుకు లేదా విక్రయించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా పరిగణించబడుతుందన్నారు. అనుమతులు లేకుండా క్రికెట్ లైవ్ స్క్రీన్లు అమర్చటం, బెట్టింగ్/గాంబ్లింగ్ లాంటి చర్యలకు అనుమతించటం తీవ్ర నేరం అన్నారు.అన్ని దాబాలు ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూసివేయడం తప్పనిసరి అన్నారు. కనీసం 30 రోజుల రికార్డింగ్ సామర్థ్యంతో కూడిన సీసీ కెమెరాలు ప్రవేశ ద్వారం, కౌంటర్, ప్రధాన ప్రాంతాల్లో ఉండాలనీ సూచించారు. పోలీసులు అవసరమైతే వీడియోలు అందించాలన్నారు. దాబాలోకి వచ్చే కస్టమర్ల వాహనాలు రహదారులకు ఆటంకం కలిగించకుండా చక్కగా నిల్వ చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తితే సంబంధిత యజమానులపై చర్యలు తప్పవన్నారు.మ్యూజిక్ , ఇతర శబ్ద పరికరాలు పర్యావరణ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా వినిపించే స్థాయిలో ఉండాలన్నారు .లౌడ్ మ్యూజిక్, డీజేలు అనుమతించరు. పరిసరాల్లో శుభ్రత పాటించడం తప్పనిసరి అన్నారు. అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తుల విషయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ పోలీసులు దాబా యజమానులకు సూచించారు. పౌరుల శాంతి భద్రతకు భంగం కలిగించే కార్యకలాపాలను ఉపేక్షించమని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించని దాబా యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. మద్యం, బెట్టింగ్, శబ్ద కాలుష్యం లాంటి అంశాల్లో జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తున్నాం అన్నారు. పౌరులు కూడా ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనిస్తే 112 లేదా 9676797314 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు..

# షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం

అనకాపల్లి, మే 9, ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక పెంట కోట కన్వెన్షన్ హాల్ నందు జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన అనకాపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు షైనింగ్ స్టార్స్-2025 అవార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి లోకసభ ఎంపీ సిఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి, యలమంచిలి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర వేలమ కార్పొరేషన్ ఛైర్మన్ పివిజి కుమార్, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి సుజాత, జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు, సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆర్ జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్కు 101 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు 101 ఫిర్యాదులు వచ్చాయి.. పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో సిపి శంఖబ్రత బాగ్చి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడారు.. వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# రాష్ట్రంలో విజన్ యాక్షన్ యూనిట్ల ఏర్పాటు

## కార్యక్రమాన్ని వర్చువల్గా ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు -జిల్లా విజన్ యాక్షన్ యూనిట్ ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి, జూన్ 9, ప్రభాతవార్త

జిల్లా, శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ యూనిట్లను సోమవారం ప్రారంభించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని వర్చువల్గా ప్రారంభించారు. కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, గవరకార్పొరేషను ఛైర్మన్ మల్ల సురేంద్ర, ఎ.పి. స్టేట్ హౌసింగు కార్పొరేషను ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు పాల్గొన్నారు. కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా విజన్ యాక్షన్ యూనిట్ను జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్, జిల్లాకలెక్టరు విజయ కృష్ణన్తో కలిసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నియోజక వర్గాలలో విజన్ అమలు, అభివృద్ధి సమీక్షకు కావలసిన సదుపాయాలు శాసనసభ్యులకు కల్పించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలలో శాసనసభ్యులకు అవసరమైన కార్యాలయం ఏర్పాటుతో పాటు జిల్లాస్థాయి అధికారిని నోడల్ అధికారిగా, ఒక ప్రొఫెసనల్, అయిదుగురు సిబ్బందిని నియమించి, విద్యాసంస్థ అనుసంధానం చేయడం జరిగిందని, వారి సహకారంతో విజన్ సాకారం చేయుటకు పనిచేయాలని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారం చేసేదిశగా అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి జి. రామారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# పేర్లు తొలగించండి- తహశీల్దార్కు వినతి

నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర గ్రామానికి చెందిన ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో భాగంగా ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో కొన్ని పేర్లు తప్పుగా నమోద అయ్యాయని ,వాటిని తక్షణమే తొలగించాలని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి ఉపసర్పంచ్ గంట నరసింగరావు సోమవారం వినతి పత్రం అందజేశారు.

# తెలుగుదేశం పార్టీలో ఏ కార్యకర్తకు అన్యాయం జరగదు..

## పార్టీ అండగా ఉంటుంది.. జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర...



ఎలమంచిలి, జూన్ 9, ప్రభాతవార్త

నియోజకవర్గ అచ్చుతాపురం లోని ఎస్ కే ఆర్ సమావేశ మందిరంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు జిల్లా అధ్యక్షులు భక్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం కుటుంబ సభ్యుల సమస్యలకు బాధ్యత నేను తీసుకుంటానని, త్వరలోనే నియోజకవర్గంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని, కూటమి ధర్మాన్ని పాటిస్తూనే ఏ కార్యకర్తకు అన్యాయం జరగకుండా అండగా ఉంటామని, వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మన ఫోటో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పార్టీలోని ప్రతి కార్యకర్తను గుర్తింపు లభించే విధంగా అందరితోటి సమానంగా ఉంటారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని భాస్కర్, డిసిఎంఎస్ ఛైర్మన్ బాలాజీ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారు మంజు, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DUGGAPU PURNAMMA W/O DUGGAPU APPALA NAIDU previously called PRAGADA POORNAMMA R/O 30-4-15, DUGGAPUVANIPALEM STREET, VADLAPUDI, VIZAG now changed my name from PRAGADA POORNAMMA to DUGGAPU PURNAMMA. Henceforth I will be called as DUGGAPU PURNAMMA for all purposes.
(Ro.No.9560)

★ I, DUGGAPU RAJYA LAKSHMI W/O DUGGAPU VENKATA APPA RAO previously called DUGGAPU RAJYA LAKAHMI R/O 30-4-15,DUGGAPUVANIPALEM STREET, VADLAPUDI, VIZAG now changed my name from DUGGAPU RAJYA LAKAHMI to DUGGAPU RAJYA LAKSHMI. Henceforth I will be called as DUGGAPU RAJYA LAKSHMI for all purposes.
(Ro.No.9562)

★ I, INUGANTI RAJESH S/O INUGANTI PATTABHI RAMA RAO CHINA previously called INUGANTI RAJESH VENKATA JANARDHANA R/O 7-8-23, FNO.A/3, SHANTI SOUDHA APTS., VELAMURI VARI STREET, KAKINADA now changed my name from INUGANTI RAJESH VENKATA JANARDHANA to INUGANTI RAJESH. Henceforth I will be called as INUGANTI RAJESH for all purposes.
(Ro.No.9585)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# నారా లోకేష్‌ను కలిసిన బుద్ధ



**అనకాపల్లి, జూన్ 9, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రెండు రోజులు పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు. నారా లోకేష్ కు శాలువ తో సత్కరిస్తున్న సందర్భంగా తిరిగి అదే శాలువాను నాగ జగదీష్ మెడలో వేసి చేయి చేయి కలిపి ఆనందం వ్యక్తం చేశారు.

# మెరుగైన ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ

వార్త ప్రభావం

( వార్తకు స్పందన)





**మాకవరపాలెం జూన్ 9 ప్రభాతవార్త** : మండల కేంద్రం మాకవరపాలెంలో "అధ్వానంగా కాంప్లెక్స్ అవస్థలు పడుతున్న ప్రయాణికులు" వార్తలో ప్రచురితమైన వార్తకు అధికారులను కదిలించింది. ఎట్టకేలకు మాకవరపాలెం బస్ స్టాప్ ఆవరణ పరిస్థితిపై ఆర్టీసీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు. కొద్దిపాటి చినుకులు పెడితే చాలు బస్టాప్ ఆవరణ అస్తవ్యస్తంగా మారి వాహనాలు ప్రయాణికులు వచ్చిపోయేందుకు నానా అవస్థలు పడేవారు. ఈ విషయమై 'ప్రభాతవార్త' మే 27న ప్రచురించిన విషయం తెలిసినదే, దీనిపై నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి, తక్షణ చర్యలకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మాకవరపాలెం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణను పిక్క రాయితో సదువు చేసి మరమ్మత్తులు చేపట్టి ఆవరణలోకి బస్సు రాకపోకలకు, ప్రయాణికుల రాకకు సుగమనం చేశారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టడం పట్ల స్థానికులతో పాటు ప్రయాణికులు సంతోషం వ్యక్తపరిస్తున్నారు.

# రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న జగన్



**అనకాపల్లి, జూన్ 9, ప్రభాత వార్త :** శాంతియుతంగా ఉన్న రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్ గా మార్చాలని జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాధనాన్ని ప్రభుత్వ భూములను దోచుకున్నందుకు సి బి ఐ 11 కేసులు, ఈడి కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ 14 సంవత్సరాలుగా బెయిల్ పై ఉంటూ నేరస్తులకు కొమ్ము కాస్తూ చట్టం నుండి తప్పించుకోవడానికి సహకరిస్తున్నారని అన్నారు. వైసిపి పాలనలో అధికార మదంతో కన్ను మిన్ను కానకుండా అవినీతి అక్రమాలకు పాల్పడిన వాళ్లపై చట్టానికి వ్యతిరేకంగా పాల్పడిన వారందరూ పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకున్న పోలీసులు పై బట్టలు ఊడదీస్తాం, సప్త సముద్రాలు దాటి ఉన్నా అందర్నీ తీసుకువస్తాం, వైసీపీ కార్యకర్తలకు పోలీసులు చేత సెల్యూట్ చేస్తాం అని జగన్ రెడ్డి అవాకులు చవాకులు పేలడం చూస్తుంటే అహంకారంతో ఫ్యాక్షనిస్టు మనస్తత్వంతో ఫ్యూడల్ మనోభావంతో ఉన్నాడని అన్నారు. నేరస్తులుగా జైల్లో ఉన్న వారిని పరామర్శించడం, పోలీసులు విచారించినప్పుడు తెలియదు,మరిచిపోయాం, జ్ఞాపకం లేదు,బాగా ట్రైనింగ్ ఇచ్చి పంపిస్తున్నాడని, దీనికోసం పనిచేస్తున్న ఐపీఎస్ అధికారులు కొంతమంది పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారులు సలహాలతో నేరస్తులు చట్టానికి దొరకకుండా జగన్ రెడ్డి 14 సంవత్సరాలు తప్పించుకునే విధంగా పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని, దమ్ము ధైర్యం లేని వాళ్ళు అరాచకాలు సృష్టించడానికి క్రిమినల్స్ ని తయారు చేస్తున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తిరస్కారానికి గురైన జగన్ రెడ్డి నాడు బ్రిటిష్ వారిలాగా కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి పథక రచన చేస్తున్నట్లుగా సమాచారం ఉందని, తన సాక్షి మీడియాలో సాక్షి పత్రికల్లో తమ దగ్గర పనిచేస్తున్న యాంకర్ల చేత పేపర్ లేని ఎడిటర్ల చేత దుర్మార్గ ప్రకటనలు చేసి మహిళలను కించపరుస్తూ, అమరావతిపై తనకున్న అక్కస్సును వెల్లబుచ్చుతున్నాడని అన్నారు. వైసీపీ పాలనలో పోలీసులు తమ తప్పు తెలుసుకొని నేడు చట్టానికి లోబడి తమ ఉద్యోగ ధర్మాన్ని నేరవేరుస్తూ అనేక కేసుల్లో ముద్దాయిలను జైలుకు పంపి నేరాలు రుజువు చేస్తున్నారని, ఎవరు నేరం చేసిన మహిళలను కించి పరిచిన కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడే పరిస్థితి ఉందని అన్నారు.

# నారాయణరావు కుటుంబానికి ఆర్థిక సాయం



**అనకాపల్లి, జూన్ 9, ప్రభాత వార్త :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనకాపల్లి సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ఐ లవ్ అనకాపల్లి పేజీ క్రియేటర్ యెన్నేటి నారాయణ రావు కుటుంబాన్ని యూట్యూబర్ హర్ష సాయి పరామర్శించారు. అనకాపల్లి దాసరి గెడ్డ రోడ్డు, పల్లపు వీధి బంగ్లాకు చెందిన నారాయణ రావు సోషల్ మీడియాలో ఐ లవ్ అనకాపల్లి పేజి తో అనకాపల్లి జిల్లా విశేషాలు, ప్రత్యేకతలు, పండగలు పోస్టులు చేస్తూ తక్కువ సమయంలోనే 1,50,000 మంది ఫాలోవర్లు తో ఎక్కువ మంది అభిమానం సంపాదించుకున్నారు అని , ఇంత చిన్న వయసులోనే రోడ్డుప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని ఆయన తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హర్ష సాయి నారాయణరావు కుటుంబాన్ని పరామర్శించి ఆయన కుటుంబానికి తక్షణ సాయంగా ఒక లక్ష యాభైవేల రూపాయలు అందించారు. భవిష్యత్తులో నారాయణరావు కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే అన్ని జిల్లాల్లో గల నారాయణరావు సోషల్ మీడియా ఫాలోవర్లు, అభిమానులు, నిధులు సమీకరించి మరో రెండు లక్షల రూపాయలు అతని కుటుంబానికి అందించనున్నట్లు తెలిపారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



**ఎలమంచిలి జూన్09, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ భవనంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా సోమవారం కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో నియోజకవర్గంలోని ఎమ్మెల్యే కు ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆ కార్యాలయంలోని ప్రభుత్వ అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేశారు. దీని ద్వారా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను రాబోయే తరాలకు ఏ విధంగా ఉపయోగపడతాయి 2047 స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమమని అన్నారు. ఈ కార్యాలయంలోని ఎమ్మెల్యేతో పాటు జిల్లా అధికారి సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలోని జిల్లా డిపిఓ శిరీష రాణి, ఎంపీడీవో కొండలరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, రాంబిల్లి మునగపాక ఎంపీడీవోలు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి,వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకులు కర్రి ఝాన్సీ, ఊట కూటీ రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా ఎస్పీ కార్యాలయానికి 25 ఫిర్యాదులు



**అనకాపల్లి, జూన్ 9, ప్రభాత వార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 25 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత చర్యలు వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను ఆత్మీయంగా విన్న ఆయన, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ జరపాలని, చట్టబద్ధ పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. "ప్రతి ఒక్క ఫిర్యాదిని న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడానికి పోలీసు విభాగం కట్టుబడి ఉంది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం," అని అదనపు ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.వెంకన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు శిక్షణ
## మండల విద్యాశాఖాధికారి నరేష్



**(నక్కపల్లి, ప్రభాతవార్త)** నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మండలంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా భోజన పథకం నిర్వాహకులు తయారుచేసిన వివిధ రుచికరమైన వంటకాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. గత నెలలో విజయవాడలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ లు వరలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ మేరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కె. నరేష్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ,ప్రతి ఒక్కరు కూడా రుచికరమైన పదార్థాలను తయారు చేసేలా చూడాలని ఎటువంటి ఫిర్యాదులు లేకుండా జాగ్రత్త వహించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకవిలువలు కూడిన వివిధ పదార్థాలను విద్యార్థులకు నాణ్యతతో వండించి విద్యార్థులకు అందించాలని ఎటువంటి రాజీ పడకూడదని ఆయన తెలియజేశారు. ప్రతీపాఠశాలలో తప్పనిసరిగా మెనూ తెలియజేసే బోర్డులను పెట్టాలన్నారు. మెనూప్రకారం వడ్డించాలని, ప్రతీ ఒక్కరూ గ్యాస్ పొయ్యలతోనే వండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పతివాడ విజయ, సీ.ఆర్.పీ. లు అప్పారావు, శేఖర్,గంగేశ్వరరావు, దేవి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మతమార్పిడితో దళితుల హక్కులు కబ్జా



**అనకాపల్లి, జూన్ 9, ప్రభాత వార్త :** మతమార్పిడి చేసుకొని దళితుల హక్కులను క్రైస్తవులు కబ్జా చేస్తున్నారని హిందూ షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోని గణేష్ పేర్కొన్నారు పట్టణంలో స్థానిక పూల్ బాగ్ రోడ్డులో ఉన్న కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడెక్కడ నుండో పాస్టర్లుగా దళితవాడలకు వచ్చి హిందువులను మతమార్పిడి చేసి క్రైస్తవులుగా మార్చి ఏటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా దళితవాడల్లో చర్చిలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నేడు కొంతమంది పాస్టర్లు ప్రార్ధనల పేరుతో దళిత మహిళలను మైనర్ బాలికల పట్ల వేధింపులు మానభంగాలకు తెగబడుతున్నారని, అంతేకాకుండా దేవుడు పేరుతో దళితుల మధ్య మతపరమైన విద్వేషాలను నూరు పోసి దళిత వర్గాల మధ్య గొడవలు పెడుతున్నారని పేర్కొన్నారు, 75 సంవత్సరాల ఈ నవ భారత రాజ్యాంగ చరిత్రలో నిజమైన హిందువులుగా జీవిస్తున్న దళితులు విద్యని, ఉపాధిని, ఉద్యోగాలను, రాజ్యాధికారం కోల్పోయి నేటికీ నిరుపేదలగానే జీవిస్తున్నారని, గౌరవ న్యాయస్థానాలు దళితుల నుండి క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారికి ఎస్సీ హోదా కోల్పోతారని ఇచ్చిన తీర్పులు పట్టించుకోకుండా నేడు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు, వర్గీకరణ పేరుతో ఆంధ్రప్రదేశ్లో కులగనన చేపట్టిన ప్రభుత్వం, క్రైస్తవులను గుర్తించలేదని, మతమార్పిడి చేసుకొని కూడా హిందువులు గానే కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతూ ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, నేడు వర్గీకరణ కంటే క్రూరమైనది మతమార్పిడి అని దీనిపై చర్యలు తీసుకుంటే పూర్తిస్థాయిలో ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు రిజర్వేషన్ లభిస్తుందని అన్నారు నేటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి రాష్ట్రంలో దళితుల నుండి క్రైస్తవ మతం స్వీకరించిన వారిని గుర్తించి వారిని బీసీ – సీ పరిగణించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మైలపల్లి పోతురాజు, అంగులూరి ఈశ్వరరావు, గంగాధర్ మరియమ్మ , గెంజి రమణ, గిలకల భాస్కరరావు, ఓడల సంజీవరావు, సత్యాడ కాళీ, కోనపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పాయకరావుపేటలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**పాయకరావుపేట రూరల్, జూన్ 9, ప్రభాత వార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేటలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించి స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు), పార్టీ పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాలబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాథ్, ఎంపిటిసిలు వేములపూడి అప్పారావు, ఎమ్ రమాకుమారి, పంచాయతీ వార్డు సభ్యురాలు పెదిరెడ్డి పద్మావతి, పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ మజ్జూరి నారాయణ రావు, ప్రముఖ సంఘ సేవకులు కంభంపాటి వెంకట రమణ, చిరుకూరి పేర్రాజు, గొల్లపల్లి నాగు, ఎంపిడిఓ ఎ జయప్రకాశరావు, సూపరింటెండెంట్ చింతలపాటి రవికుమార్ వర్మ , పంచాయతీ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అరట్లకోట ఎస్సీ కాలనీలో సొంత నిధులతో
# డ్రెయిన్ తవ్వించుకున్న గ్రామస్తులు



**పాయకరావుపేట రూరల్, జూన్ 9, ప్రభాత వార్త :** మండలంలోని అరట్లకోట ఎస్సీ కోలనీలో గ్రామస్థులు తమ సొంత నిధులతో డ్రైన్ తవ్వించుకున్నారు. గ్రామంలోని మురుగు నీరు ప్రధాన డ్రైన్ ద్వారా ప్రవహిస్తూ ఊరు చివర ఉన్న ప్రభుత్వ భూమి (గ్రామ కంఠం) కాలువలోనికి చేరుతుంది. ఈ కాలువను పాయకరావుపేట గ్రామానికి చెందిన సమయమంతుల రామారావు రెండు రోజుల క్రితం జెసిబితో కప్పెట్టించేశాడు. దీంతో గ్రామంలో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దీంతో దోమలు పెరిగిపోయి గ్రామస్థులు రోగాల బారినపడే ప్రమాదం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించుకొనేందుకు సోమవారం గ్రామస్థులు తమ సొంత నిధులతో ఒక జెసిబి తెప్పించుకుని డ్రైన్ లో పేరుకుపోయిన పూడిక, మురుగు తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, గ్రామ పెద్దలు మలకా దేవుళ్ళు, విశ్వాసుల వీరబాబు, కుందూరు కుమార్, ఇనపచెప్పుల లోవరాజు, మలకా సామేలు, త్రిపరాల నానిబాబు,మొయ్యేటి వీరబాబు, నక్కా అప్పారావు, నందిక రవి, ఆకుమర్తి పోమయ్య పలువురు మహిళలు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు పరిహారం తక్షణం అందజేయండి: 'కొప్పిశెట్టి'



**(నక్కపల్లి, ప్రభాతవార్త)** మండలంలోని వేంపాడు రెవెన్యూ పరిధిలో ఏపీఐఐసీకి సంబంధించిన రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే పరిహారం వారి వారి ఖాతాలో జమ చేయాలని పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో పరిహారం అందజేస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. కలిసి వారిలో ఐనంపూడి అప్పలరాజు, సర్పంచ్ శంకర్రావు, పళ్ళ రాంబాబు తదితరులు ఉన్నారు.

# ప్రతిభా అవార్డులు అందుకున్న పదవ తరగతి విద్యార్థులు



**(నక్కపల్లి, ప్రభాతవార్త)** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న ఐదుగురితోపాటు ప్రైవేట్ పాఠశాల గురూస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం అనకాపల్లిలో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తులతాతయ్య బాబు నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు ల చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండలం నుంచి ఎంపికైన విద్యార్థులను వారి తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థిని శ్రీలత



**(నక్కపల్లి, ప్రభాతవార్త)** రోలుగుంట మండలం రోలుగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న హెడ్ కానిస్టేబుల్ సురేష్ కుమార్తె శ్రీలత సోమవారం అనకాపల్లిలో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ల చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండలం నుంచి ఎంపికైన శ్రీలతను వారి తల్లిదండ్రులు సురేష్ ,స్వరూప రాణిలను అభినందించారు.

# తప్పుడు ప్రచారాలు మానుకోండి : జనసేన నేత 'బోడపాటి'



**( నక్కపల్లి ,ప్రభాతవార్త)** కూటమిలో జనసేన పార్టీ నిజాయితీ నాయకత్వాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ దాని అనుసంధానంగా నడుస్తున్న పేటీఎం బ్యాచ్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ అటువంటి ప్రచారాలు మానుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి , రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ హెచ్చరించారు. నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం శివ దత్తు ఏర్పాటుచేసిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జర్నలిజం పట్ల అమితమైన గౌరవం ఉంది కానీ కొందరు పదో తరగతి ఫెయిల్ అయిన వారు కూడా జర్నలిస్టులు అని చెపుతూ తప్పుడు ప్రచారాలు, బ్లాక్ మెయిలింగ్ చేస్తూ జర్నలిజం పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసేవారిపై పూర్తిస్థాయిలో జనసేన పార్టీ ఆలోచించి న్యాయస్థానం ఆశ్రయించడం జరుగుతుందని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యల పైన పని చేయడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో వారి సమస్యల పరిష్కారానికి జనసేన నాయకత్వంలో పనిచేయడం జరుగుతుందని , పని చేసే క్రమంలో కొంతమంది ఓర్వలేక ఇటువంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారికి ప్రజలు సమాధానం చెబుతారని శివ దత్తన్నారు. ఇటువంటి ప్రచారాలకు భయపడే వ్యక్తి శివ దత్త కాదని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్రమశిక్షణ కలిగిన నాయకుడని, ఆ క్రమశిక్షణతోనే ముందుకు అడుగులేస్తూ పనిచేస్తున్నామని గుర్తు చేశారు .పూర్తి స్థాయిలో తెలియకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. అమరావతి రాజధాని విషయంలో ఇటీవలే ఒక ఛానల్ లో కొమ్మినేని లైవ్ లో మాట్లాడుతూ ఆయనతోపాటు స్వరం కలిపిన సీనియర్ జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ,ఇటువంటి వారికి సరైన గుణపాఠం తప్పదని అన్నారు. జగన్ మద్దతు వెబ్ సైట్ గ్రేట్ ఆంధ్ర కూడా పవన్ కళ్యాణ్ సలూన్ షాప్ ఓపెనింగ్ షార్ట్ వేసుకొని చేశారని హేళనగా ట్వీట్ చేసింది, అలాంటి తప్పుడు వార్తలు ప్రచురించి ప్రజలను పక్క త్రోవ పట్టించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇటీవల ఒక చిన్నపత్రిక లో రాసిన వార్తలు నిజాలు ఉంటే అందుకు సిద్ధమేనని అది నిరూపిస్తే తక్షణమే రాజకీయాల నుంచి తప్పుకుంటానని శివ దత్తు ఘాటుగా చెప్పారు. ఈ రక్తం జనసేన పార్టీ కోసం పని చేస్తుందని, మా దూకుడును ఎవరు ఆపలేరని, మా నాయకుడు మా అధినేత నిజాయితీ నేర్పడని ,ఆ నిజాయితీతోనే పనిచేస్తున్నామని, దాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, జిల్లా ప్రోగ్రామ్ కో-ఆర్డినేషన్ సభ్యులు పిక్కి స్వామి, పిక్కి గోవిందు, రాజు బంగారి, కొండబాబు, తులసి, బత్తిన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగా సాధన దివ్యౌషధం

## ఐటిడిఏ ఇంచార్జి పిఓ జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ







**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**
సంపూర్ణ ఆరోగ్యానికి యోగాసనం దివ్యౌషధమని ఐటిడిఏ ఇంచార్జి పి ఓ, జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను నిత్యం ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఐటిడి ఏ కార్యాలయం నుండి అంబేడ్కర్ కూడలి వరకు నిర్వహించిన యోగాంధ్రా ర్యాలీని సోమవారం ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు యోగాపై అవగాహన కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రా కార్య క్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి పిలుపు మేరకు ఈ నెల 21 తేదీన నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. గత నెల రోజుల నుండి యోగాంధ్రాపై పల్లెలోను, మండల స్థాయిలోను అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతీ పల్లెలోను యోగాసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 21 వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే యోగా కార్యక్రమంలో జిల్లా నుండి 25 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారాన్నారు. ముందుగా భగవాన్ బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా ఐటిడి ఏ కార్యాలయంలో బిర్సాముంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ యోగా అంటే ఆరోగ్య యోగ మన్నారు. యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సమాజాని శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, పరిపాలనాధికారి ఎం.హేమ లత, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, ఎపి ఎం ఐ పి పిడి రహీమ్, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, డి ఐ ఓ జి.రవిశంకర్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్, వెలుగు సిబ్బంది, ఐటిడి ఏ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్





**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**
మానవ అక్రమ రావాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ నిర్మూలనపై విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరీ నిర్మూలన పై అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. జిల్లా నుండి ఇతర జిల్లాలకు పనులకు వెళ్లే కార్మికులను గుర్తించాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. మైనర్ బాలబాలికలతో పనులు చేయించకూడదన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శైర్యమన్ పటేల్, జిల్లా కార్మిక శాఖాధికారి టి. సుజాత, డి ఎస్పీ షేక్ షెహబాజ్ అహ్మద్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, ఎల్ డి ఎం మాతునాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి జి. జనార్ధన రావు, జిల్లా వైల్డ్ ప్రొటెక్షన్ అధికారి టి.సాధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కుసుమానికి ప్రతిభా పురస్కారం


## షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న నజీర్ భాషా

## విద్యార్థులకు మార్గదర్శిగా ఉండాలి. కలెక్టర్ దినేష్ కుమార్.



**చింతపల్లి జూన్ 9 ప్రభాతవార్త.**
స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ (2023-2025) కోర్సులో చదువుతున్న విద్యార్థి షేక్ నజీర్ భాషా ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచి 1000 మార్కులకు గాను 914 మార్కులు సాధించి చింతపల్లి గురుకుల కళాశాలకు గుర్తింపు తీసుకురావడంతో షైనింగ్ స్టార్ అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసింది.అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ కు సంబంధించి 19 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచినందుకు గాను షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికయ్యారు. వారిలో చింతపల్లి గ్రామానికి చెందిన షేక్ రఫీ, కరీమున్నిషా దంపతుల కుమారుడు షేక్ నజీర్ భాషా స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో (2023- 2025) విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించి అత్యధిక 1000 కి 914 మార్కులు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆ విద్యార్థి ప్రతిభను గుర్తించి షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేశారు. సోమవారం అల్లూరి జిల్లా పాడేరు లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, తెదేపా పాడేరు నియోజకవర్గం గిడ్డి ఈశ్వరి ల చేతుల మీదుగా మెడల్ వేయడంతో పాటు ప్రశంస పత్రం, నగదు బహుమతి (చెక్కు)ను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం, కళాశాల అధ్యాపకులు నజీర్ భాషా ను అభినందించారు. కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం మాట్లాడుతూ నజీర్ భాషా సాధించిన విజయం తమ కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. విద్యార్థి కృషి, కుటుంబ సహకారం, అధ్యాపకుల ప్రోత్సాహం విజయానికి కారణమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి షేక్ నజీర్ భాషా మాట్లాడుతూ తాను సాధించిన విజయానికి ప్రధాన కారణం నా గురువులు, కుటుంబం, మరియు కళాశాల వాతావరణం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నజీర్ భాషా తండ్రి రఫీ పాల్గొన్నారు.

# మినుములూరులో యోగాంధ్ర ర్యాలీ



**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**
ముఖమంత్రి పిలుపు మేరకు యోగాంధ్ర రాష్ట్ర ఉన్నత అధికారులు, అల్లూరి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు ఈరోజు పి.హెచ్.సి మినుములూరు వైద్యాధికారులు డా. వి.సాయిశ్రీ, డా. జి మనోజ్ఞ ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ మినుములూరులో నిర్వహించారు.పి. హెచ్. సి ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పి. హెచ్. ఎన్ టి ఈశ్వరమ్మ, హెచ్. వి పి వరలక్ష్మి,,వైద్య సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గున్నారు.




# యోగ ధ్యానంపై కొంత సమయం కేటాయించాలి

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు




**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**
సోమవారం స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు యోగా యొక్క ప్రధాన అంశాలు : కదలిక '' శ్వాస' ధ్యానము యోగ శరీరానికి మనసుకు ఒకే సమయంలో సహాయపడటం ద్వారా శరీరక మరియు మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుస్తుందని. మరియు యోగ అనేది సున్నితమైన వ్యాయామం.. శ్వాస నియంత్రణ ధ్యానముతో కూడిన పురాతన అభ్యాసనము యోగాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్రావుపేర్కొన్నారు. జాతీయ సేవా పథకం మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో యోగాంధ్రపై ద్వితీయ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే. ధనలక్ష్మి మాట్లాడుతూ యోగ శరీరము మరియు మనసును ఒకచోట చేరుస్తుందని. దీని ద్వారా ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు యోగాసనాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.రామలక్ష్మి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. సితార, తెలుగు అధ్యాపకురాలు బి. భవాని, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ బి. సత్యనారాయణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఇసుక సేకరణ నిషేదం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు,జూన్9,ప్రభాతవార్త:**
గోదావరి ఇసుక రీచ్ల నుండి వర్షాకాలంలో ఇసుక సేకరణ నిషేదిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1 నుండి అక్టోబరు 15 వరకు రుతుపవన కాలంలో గోదావరి ఇసుక రీచ్ నుండి ఇసుకను సేకరించడానికి నిలుపుదల చేస్తున్నామన్నారు. స్థానిక అవసరాలకు స్థానికంగా ఉన్న జలపాతాల నుండి, వాగుల నుండి ఇసుక సేకరించ వచ్చున్నారు. గుండాల ఇసుక నిల్వ కేంద్రం వద్ద 1.19 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. అదేవిధంగా దగ్గరలో ఉన్న వి.మాడుగుల, చోడవరం, కొత్తవలస (విజయనగంర) బొబ్బిలి, నర్సీపట్నం వద్ద ఇసుక నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, మైన్స్ సహాయ సంచాలకులు ఎం. ఆనంద్, భూగర్భ జలాల శాఖ డిడి ఎం. మురలీధర్, ఎస్ ఎం ఐ డి. ఇ ఆర్ .నాగేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం డి. ఇ. ఎన్ .నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ట్రస్ట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

## చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ



**డుంబ్రిగుడరూరల్, జూన్ 09ప్రభాత వార్త:**
ఆదివాసి ట్రస్ట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అమాయక గిరిజనుల నుంచి ఐడీలు, సభ్యత్వం, విరాళాలు పేరుతో పదివేల నుంచి 12 వేల రెండు వందల వరకు కట్టించి మీకు మీ కుటుంబానికి, పిల్లలకు ఆర్థికంగా నెలకు కట్టిన ఐడీల బట్టి నెలకు 3000 నుంచి పదివేల వరకు నెలకు ఇప్పిస్తానని చెప్పి పిల్లలకు డాక్టర్లు, లాయర్లు గ్రామంలో మంచి నీటి సదుపాయం కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి రెండు లక్షల 30 వేల మంది సభ్యుల వద్ద నుంచి సుమారు 100 కోట్ల రూపాయలు వసూలు చేసి అమాయక గిరిజనులకు మోసం చేశారని చెప్పారు. మోసం చేసిన ట్రస్ట్ చైర్మన్ కోర్ర బాబు. బాలం నాయుడు, వైస్ చైర్మన్ కొయ్యం. చిన్న బాబాయ్ ఆస్తులు జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పాంగి. డోమ్బు, పాంగి .వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాదింపు చర్యల్లో భాగంగానే

# కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

## వైసీపీ జిల్లా అధికార ప్రతినిధికూడాసురేష్ కుమార్

**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**
రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అక్రమంగా తెలుగుదేశం ప్రభుత్వం అరెస్ట్ చేసిందని ఈ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్ అన్నారు. టీవీ డిబేట్ లో విశ్లేషనలో ఒక వ్యక్తి తన భావాన్ని ప్రకటిస్తే దానికి గెస్ట్ గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు కి ఏం సంబంధం అని సురేష్ కుమార్ ప్రశ్నించారు.జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సుస్థిరాభివృద్ధి సాధించడమే లక్ష్యం

## రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**
: ప్రణాళికబద్ధంగా సుస్థిరాభిసాధించడమే లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం అమరావతి నుండి నియోజకవర్గం, జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను సి ఎం. పర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయాన్ని రైతులకు లాభదాయకంగా ఉండేలా అభివృద్ధి జరగాలన్నారు. గ్రీన్ ఎనర్జిని సమర్ధవంతంగ అమలు చేయాలన్నారు. ఇన్ఫర్మేషన్ రంగం మరింత అభివృద్ధి చెందాలన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను చేసి తగిన బ్రాండింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్రాను సాధిస్తే పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 450 రకాల సేవలను అందిస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సేవారంగాలు ఉన్న చోట స్థిరమైన ఆదాయం పెరుగు తోందన్నారు. జిల్లాలలోను నియోజక వర్గాలలో సేవారంగాలను అభివృద్ధి చేస్తూ ముందుకు వెళాలని సూచించారు. సాంకేతకను సక్రమంగా వనియోగిస్తే పనులు వేగంగా జరుగుతాయన్నారు. ఆగస్టు 15 వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తామన్నారు. పేదరికం నిర్మూలనకు పి 4 విధానాన్ని అమలు చేయడం జరుగుతోందని చెప్పారు. ఆగస్టు 15 వ తేదీ లోగా 15 లక్షల మందిని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేస్తే స్థిరమైన అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. అగ్రిటెక్, అనువైన విద్యా విధానాన్ని అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. అన్ని రంగాలలో 15 శాతం వృద్ధి రేటు సాధించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఎన్ దినేస్ కుమార్ జిల్లా విజన్ కార్యచరణ యూనిట్ను సిపి ఓ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మూడు నియోజకవర్గాలు ఉన్నాయని చెప్పారు. రంపచోడవం, పాడేరు నియోజక వర్గాలకు సబ్ కలెక్టర్లను, అరకు నియోజక వర్గానికి ఎస్టీడిసిని నోడల్ అధికారులుగా నియమించామని చెప్పారు. అనంతరం జనాభా నిర్వహణ విధానం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సిపి ఓ ఎస్ ఎన్ ఆర్ కె పట్నాయక్, ఎస్. ఓ, వెంకటరావు పాల్గొన్నారు.

# నలభై గ్రామాలకు వైద్యుడు ఒక్కడే...

## కనీస సౌకర్యాల కొరత.. దారుణ పరిస్థితి



**రాజవొమ్మంగి, జూన్ 09, ప్రభాత వార్త**





నలభై గ్రామాల్లో ప్రభుత్వ ప్రజా రోగ్య పరిరక్షణకు ఒక్కరే వైద్యుడు ఉన్నారు. దారుణ పరిస్థితి లో కనీస సౌకర్యాలు కూడా లేవు. మారుమూల పి. హెచ్. సి కూడా కాదు. 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే ఉంది. రాజవొమ్మంగి మండలం జడ్డంగి పి. హెచ్. సి పరిస్థితి ఇదే. సోమవారం ఒక వైపు కిక్కిరిసిన రోగులు మరో వైపు ప్రదానమంత్రి సురక్సిత్ మాతృత్వ అభియాన్ పథకంలో వైద్య పరీ క్షలకు వచ్చిన 30 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు చేయడానికి ఒకే వైద్యాధికారి ఉన్నారు. కనీస సౌకర్యాలు లేవని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు. జడ్డంగి పి. హెచ్. సి లో వైద్యసేవలకు 150 మంది వరకూ సాధారణ రోగ సమస్యలతో వైద్య సేవలకు వచ్చారు. తొమ్మిదో తేదీ పి. యం. జన్ మన్ పథకంలో వైధ్యసేవలకు ఓగిపాలెం, ఓకుర్తి, చికిలింత, బోనంగి పాలెం, చెరుకుం పాలెం, వాతంగి గ్రామాల నుండి 30 మంది గర్భిణీలు వచ్చారు. గర్భిణీలకు బి. పి., హెచ్. బి., బ్లడ్ గ్రూపు, ఎత్తు, బరువు, హెచ్. ఐ. వి ఇలా 8 రకాల పరీక్షలకు రిపోర్టులు పరిశీలించి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి. జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 40 గ్రామాల్లో గల 15, 900 మందికి వైద్య సేవలను అందించాల్సి ఉంది. 40 అంగన్ వాడీ కేంద్రాలు లో 1,800 మంది చిన్నారులు, 42 పాఠశాలల్లో 2, 600 మంది విద్యార్థులకు వైద్య సేవలు అందాలి. అడ్డతీగల, రాజవొమ్మంగి పి. హెచ్. సి లు పరిధిలో రోగులు కూడా ఈ పి. హెచ్. సి వైద్యసేవలకు వస్తుంటారు. జనరల్ వార్డులో ఆరు బెడ్లు ఉండగా ఒక బెడ్ కు పరుపులేదు. మిగతా బెడ్స్ పై ఉన్న పరుపులు చిరిగిపోయి చాలా హీనస్థితిలో ఉన్నాయి. పి. హెచ్. సి ఆవరణలో చేతిపంపు లేదు. బర్త్ వెయిటింగ్ హాలు లేక ప్రసవాలు జరగటం లేదు. గర్భిణీలు వైద్య పరీక్షలకు వస్తే అల్పాహారాన్ని ఇవ్వడం గతం జరిగేది. నేడు ఆ పద్ధతికి స్వస్తి చెప్పారు. నైట్ వాచ్ మెన్ లేరు. ఎఫ్. ఎన్. ఓ పోస్టు లేదు. ఆసుపత్రి శుభ్రం చేయడానికి స్కావేంజెర్ లేరు. జాతీయ రహదారి ప్రక్కనే ఆసుపత్రి అందుబాటులో ఉండటం వల్ల ప్రమాదాలు జరిగిన వెంటనే ఈ ఆసుపత్రికి తక్షణ వైద్య సేవలకు వస్తుంటారు. ఒకే వైద్యాధికారి 24 గంటలు పాటు వైద్యసేవలు చేయడం కష్టమే. అధికారులు ఇప్పటి కైనా రెండో వై ద్యాదికారి తో బాటు కనీస సౌకర్యాలు కల్పించాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

# మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ




**డుంబ్రిగుడరూరల్, జూన్ 09ప్రభాత వార్త :**
అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం యో గాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో నుంచి అరకు పాడేరు ప్రధాన సెంటర్ మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చు అన్నారు. యోగ చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ ముజీబ్, వైద్య అధికారి రాంబాబు, ఆయా శాఖఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అమరావతి మహిళలపై

# అనుచిత వ్యాఖ్యలు సరికావు!

**విశ్లేషకుడు శ్రీనివాసరావు అరెస్ట్ హర్షనీయం!**

**కృష్ణంరాజు, వైయస్ భారతీలను అరెస్టు చేయాలి!**

**రవికుమార్ పెనుమాక**

**బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి**

**పాడేరు,జూన్9, ప్రభాతవార్త:**

అమరావతి అపురూప మన ఆడపడుచులపై విశ్లేషకులు కొమ్మినేని శ్రీనివాస్ రావు, కృష్ణంరాజులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక హితవు పలికారు. సోమవారం నాడు పాడేరులో ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసారు,ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక ప్రత్యేకంగా మాట్లాడారు. పచ్చకామెర్లోలకి లోకమంతా పచ్చగా కనబడిన చందంగా సాక్షి పత్రిక, టీవీ ఛానల్ విశ్లేషకులు శ్రీనివాస్ రావు కృష్ణంరాజులు తమ ఇళ్లల్లో మహిళలు వేశ్య వృత్తికి అలవాటు పడ్డట్టు రాష్ట్రంలో దేవాలయం లాంటి రాజధానికి భూములు ఇచ్చిన మహిళలను వేశ్యలుగా పేర్కొనడం వారి పచ్చకామెర్లకు నిదర్శనం అన్నారు. కూటమి విజయం దెబ్బకి వివేచన జ్ఞానం కోల్పోతూ మతిభ్రమించిన సైకో వ్యక్తులు వలె శ్రీనివాసరావు కృష్ణంరాజులు ప్రవర్తించారని రవికుమార్ పెనుమాక మండిపడ్డారు. అని అనిపించుకోవడం వైసిపి నాయకులలో కొంతమందికి, సాక్షి పత్రిక టీవీ ఛానల్ వారికి నిస్సిగ్గు అలవాటు అవ్వచ్చు కానీ తిరిగి అనడానికి తమకు మాత్రం సిగ్గుగా ఉందని రవికుమార్ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని మాట్లాడాలని లేకుంటే అరెస్ట్ అయిన కొమ్మినేని శ్రీనివాసరావుకు పట్టిన గతే పడుతుందని, తప్పు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని వైసిపి పార్టీకి చెందిన నాయకులకు ఆ పార్టీ పత్రిక జర్నలిస్టులకు హితవు పలికారు. మీకంటే దారుణంగా మాట్లాడగలమని కానీ కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పుగా మాట్లాడితే ఒప్పుకోరని, తమ ముఖ్యమంత్రి తమకు తప్పు చేయడం, తప్పుగా మాట్లాడటం తమకు నేర్పలేదని అందుకే పరుష పదజాలాలు తమ అధినేత నోటి నుంచి గాని నాయకుల నోటి నుంచి గాని రావన్న సంగతి గుర్తు చేశారు. అందుకే ప్రతిపక్ష పార్టీ వారైనా మిమ్మల్ని, మమ్మల్ని ఎంతగా దూషించినా.. అవమానించినా.. తిరిగి దూషించలేకపోతున్నామని సూచించారు. యధారజ తథా ప్రజా అన్నట్టుగా మీ నాయకుడుకు తగ్గట్టు మాట్లాడడం తప్పేమి కాదని అది మీకు సమంజసమేనని.. అసలు నేరస్థుడు జగన్మోహన్ రెడ్డి అని రవికుమార్ పెనుమాక విమర్శించారు. తల్లి పీత వంకరగా నడుస్తూ తన పిల్లలను తిన్నగా నడవమంటే ఎక్కడ నడుస్తాయని అవి కూడా తల్లి పీత అడుగుజాడల్లో వంకరగానే నడుస్తాయని ఆవిధంగానే మీ అందరి తీరు ఉందని రవికుమార్ ఎద్దేవా చేశారు. కూటమికి చెందిన అమరావతి మహిళలను వేశ్యలంటూ.. యావత్ రాష్ట్ర మహిళలందరి మనోభావాలను దెబ్బతీశారని అందుకు కారణమైన కృష్ణంరాజును సాక్షి పత్రిక ఛానల్ యాజమాన్యం వైయస్ భారతీలపై తక్షణమే చట్టపరమైన చర్యలు వారిపై కూడా తీసుకోవాలని అధికార ప్రభుత్వాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను రవికుమార్ పెనుమాక కోరారు. పిచ్చికుక్కలను తిరగనివ్వడం ఎంత తప్పో అదే విధంగా సైకోలను కూడా తిరగనివ్వకూడదని జైల్లో పెట్టాలని రవికుమార్ పెనుమాక కోరారు.కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీమతిని తన ఇంటి ఆడవారిని దేవాలయం లాంటి నిండు శాసన సభలో అవమానిస్తే ఊరుకున్నారేమో గాని అమరావతి నిర్మాణానికి తమ భూములను దానంగా ఇచ్చిన మహిళలను అంటే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సహించరని తగిన బుద్ధి చెప్పి తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు అందుకొన్న విద్యార్థులు





**రాజవొమ్మంగి, జూన్ 09, ప్రభాత వార్త**

పదవ తరగతి పరీక్షల్లో మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నాలుగు పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినీ, విద్యార్థులు సైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులను అందుకున్నారు. సోమవారం పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, కూటమి నాయకులు చేతులు మీదుగా విద్యార్థులకు రూ 20 వేలు చెక్, మెమెంటో,సర్టిఫికెట్ అందజేశారు. మండలానికి ఆరు అవార్డు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం మధుర అనుభూతి కలిగించిందని విద్యార్థినీ, విద్యార్థులు అన్నారు. . గోపి మోహన్ రాజవొమ్మంగి ఆశ్రమోన్నత పాఠశాల, కేశవరపు మేరీ దాన్యశ్రీ, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల, , పల్లి మురళీ వెంకట నవీన్ దుర్గ, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల, నక్క భార్గవ్ శ్రీ హృషికేష్, రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,ఎర్రంశెట్టి భువనేశ్వరి, అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాల, కుడుముల సబిత, రాజవొమ్మంగి గురుకుల బాలికొన్నత పాఠశాల విద్యార్థులు పురస్కారాలను అందుకొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగ సుశీల, కొప్పు విక్టోరియా ప్రమీలరాణి, ఉపాధ్యాయులు జంపా రాంబాబు, పి.డి. కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం..



**ఎటపాక: జూన్ 9 ( ప్రభాత వార్త):**

మండల పరిధిలోని సీత పురం గ్రామంలో గత 15 రోజుల క్రితం గ్రామంలో ఉన్న ఇళ్లకు షాపులకు రోడ్డుకు ఇరు వైపులా12 మీటర్ల మేరకు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగింది అని అందుకు నోటీసులు అందుకున్న షాపులకు సంబంధించిన వ్యాపారస్తులు గృహాలకు సంబంధించిన వారు స్థానిక ఎమ్మార్వో కారం సుబ్బారావు సూచించిన ప్రకారం రోడ్ల విస్తీర్ణం పెంచినట్లయితే తామంతా నష్టపోతామని చాలామంది రోడ్డునా పడాల్సిన పరిస్థితి ఉందని ఇప్పటికే పోలవరం నిర్వాసితులుగా ఇబ్బందులు పడుతున్నామనీ వచ్చే గోదావరి వరదలకు కూడా రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంటుందని కనుక పోలవరం ప్యాకేజీ ఇచ్చి మమ్మలను ఖాళీ చేపించేంతవరకు మాకు ఈ నోటీసుల నుంచి వెసులుబాటు కల్పించగలరని కోరడం జరిగింది అని దానికి సంబంధించి ఎమ్మార్వో కారం సుబ్బారావు సానుకూలంగా స్పందించి మీ యొక్క సమస్యను అధికారులతో చర్చిస్తానాని మీకు వెసులుబాటు కల్పించే విధంగా నా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ అనుసూరి బెనర్జీ మారాసు నాగేశ్వరావు %వాని% షన్ను %బాఖ% తాజు చల్లా రాజు బొజ్జ దుర్గాప్రసాద్ నల్లజాల శ్రీను పసుపులేటి రాంబాబు సంకా అయ్యప్ప దొడ్డి రామకృష్ణ చుక్క అప్పల రెడ్డి పసుపులేటి రాంరెడ్డి లు పాల్గొన్నారు

## ఎటపాక విద్యార్థులకు ప్రతిభా అవార్డులు



**ఎటపాక: జూన్ 9 ( ప్రభాత వార్త):**

మండల పరిధిలోని శ్రీ ఆదిత్య పాఠశాల చెందిన విద్యార్దులు పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. అటువంటి విద్యార్దులను ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్ట్స్ -2025 కు ఎంపిక అయ్యారు.దానిలో భాగంగా సోమవారం పార్వతి పురం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్దులకు అవార్డుల ను అందించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం త్రిపుర పెంటవీడు గ్రామం విద్యార్థిని నల్లజాల భావన తల్లిదండ్రులు పూర్ణచందర్రావు ప్రసన్న అలాగే నెల్లిపాక గ్రామానికి చెందిన హేమ విద్యార్థిని తల్లిదండ్రులు గడేసుల శ్రీనివాసరావు శ్వేత తదితరులు పాల్గొన్నారు. వారికి నెల్లి పాక త్రిపుర పెంట వీడు గ్రామ గ్రామస్తులు పెద్దలు అభినందనలు తెలిపారు.

## యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా గ్రామస్తులతో ర్యాలీ




**చింతపల్లి, జూన్ 9 ( ప్రభాత వార్త):**

యోగాంధ్ర క్యాంపెయిన్ గ్రామస్థాయిలో భాగంగా సోమవారం చింతపల్లిలో ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో జూన్ 21వ తేదీన జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం పై అవగాహన నిమిత్తం గ్రామస్తులతో ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. యోగ దినోత్సవం నాడు గ్రామస్థాయిలో అనేక మందిని సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, డాక్టర్ .ఉదయ్ సందీప్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఏవో కర్ణ, ఏపిఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్ సచివాలయ సిబ్బంది మరియు డ్వాక్రా మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగా దినచర్యలో భాగం కావాలి...

**ఎంపిపి. జి వెంకటలక్ష్మి**




**రాజవొమ్మంగి, జూన్ 09, ప్రభాత వార్త**

యోగాకు ప్రతీ ఒక్కరూ రోజు వారీ కార్యక్రమాల్లో కొంత సమయాన్ని కేటాయించాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. కింద్ర గ్రామంలో సోమవారం యోగా అవగాహన ర్యాలీ కార్యక్రమం సర్పంచ్ బూసరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి. వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, పీసా కమిటీ గంపా నాగరాజు, కార్యదర్శి జి. రవికుమార్, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.రాజవొమ్మంగి లో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. సి. ఐ సన్యాసినాయుడు, ఉపాధి ఏ పి. ఓ రెడ్డిబాబు, ఐసీడియస్ సూపర్ వైజర్ అరుణలత, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. శరభవరంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో యోగా అవగాహన ర్యాలీ సాగింది. కార్యక్రమంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి శివ, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు, స్థానికులు పాల్గొన్నారు. జడ్డంగిలో జడ్పీటీసీ వడుగుల జ్యోతి ఆధ్వర్యంలో యోగా అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమం లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ప్రమీల,, కార్యదర్శి నాగేశ్వరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### విద్యార్థిని మహమ్మద్ హలీమా సాహెదాకు

# ఉత్తమ ప్రతిభా అవార్డు

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేత**



**అరకలోయ, జూన్ 9, ప్రభాతవార్త :-**

అరకులోయ దండకారణ్య జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి 2025 మార్చి లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మహమ్మద్ హలీమా సాహెదా కు ఉత్తమ ప్రతిభా అవార్డు దక్కింది. ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులను అందజేసి, సన్మాన కార్యక్రమాలు నిర్వహించింది. దీనిలో భాగంగా పాడేరులో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అరకులోయ దండకారణ్య కాలేజీకి చెందిన మహమ్మద్ హలీమా సాహెదా కు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తమ ప్రతిభ అవార్డును, 20వేల రూపాయలు నగదును, బంగారు పతకమును , సర్టిఫికెట్ ను అందజేసి, ఘనంగా సన్మానించారు. కాగా ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ప్రతిభా అవార్డు ను అందుకున్న విద్యార్థిని మహమ్మద్ అలీమా సాహెదా ను దండకారణ్య కాలేజీ వ్యవస్థాపకులు శ్రీను మాస్టారు, సిబ్బంది అభినందించారు.

## బైక్ ప్రమాదంలో మరో వ్యక్తి మృతి

**రాజవొమ్మంగి, జూన్ 09, ప్రభాతవార్త**





గత నెల 26 తేదీన ఏ. బి. కాలనీ.. కొమరాపురం గ్రామాలు మధ్య రెండు మోటార్ బైక్ లు డీ కొన్న ప్రమాదంలో రెండో వ్యక్తి కొచ్చా వీర్రాజు మరణించారు. మే 26 తేదీన రెండు మోటార్ బైక్ లు డీ కొనగా ప్రమాద ప్రాంతంలో చికిలింత గ్రామానికి చెందిన పాకల లోవరాజు అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో గాయపడిన పాత్రికేయులు యం. విజయ్ కుమార్ కాకినాడ ఓ ప్రవేటు హాస్పటల్ లో ముక్కు, చేయికి ఆపరేషన్ తో ఇంకా వైద్య సేవలు పొందుతున్నారు.. మరో ప్రమాద బాధితులు దుర్గానగర్ కు చెందిన కొచ్చా వీర్రాజు మెదడు లో రక్తం గడ్డ కట్టడంతో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ సోమవారం మధ్యాహ్నం 12.53 ని. మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. చికిలింత పంచాయితీ వైస్సార్సీపీ నాయుకులు కొచ్చా వీర్రాజు అకాల మరణం పట్ల మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కొంగర మురళీ కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైస్ ఎంపిపి లు జుర్రా రాజేశ్వరి, సత్యచంద్ర రాణి, ఆద్య రమేష్ చికిలింత ఎంపిటి సి కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు తొంటా ఆదిరాజు, కొర్రాబు పద్మావతి, కాకర చంద్రుడు, కూండ్రు అర్జున్, నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, పలువురు సంతాపం తెలిపారు.

## యోగా చేయండి ఆరోగ్యం వంతలు కండి

**ఎస్టిడిసి లోకేశ్వరరావు**




**అరకు రూరల్, జూన్ 09: ప్రభాతవార్త: -**

ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతలు గా మారాలని అరకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి గిరిజన సంక్షేమ ప్రత్యేకఉప కలెక్టర్ ఎం వి ఎస్ లోకేశ్వరరావు పిలుపునిచ్చారు. యోగాంధ్రలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో నిర్వహించిన యోగ ర్యాలీని ఎస్డిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ సాధన దినచర్యలో భాగం కావాలని తద్వారా ఆరోగ్యవంతమైన మార్పును ఎవరికి వారే తెలుసుకుంటారని తెలిపారు. క్రమం తప్పని యోగా వల్ల ఆరోగ్యం మెరుగుపడి ఆసుపత్రులు ఖర్చులు తగ్గుతాయని వివరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి నిర్వహించిన ర్యాలీ పెదలబుడు గ్రామపంచాయతీ వరకు కొనసాగి%శీ%ది. ఈ ర్యాలీలో స్థానిక అరకు ఎంపీడీవో సత్యనారాయణ, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కార్యాలయాల అధికారులు సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# మావోయిస్టులు బంద్...

**ఆరుగంటలు వరకే బస్సు సర్వీసులు.. డి. యం. సత్యనారాయణ**

**(పాడేరు... రంపచోడవరం కూడా సమయ మార్పు)**

**రాజవొమ్మంగి, జూన్ 09, ప్రభాత వార్త**


మావోయిస్టుల బంద్ నేపథ్యంలో పోలీస్ వారి ఆదేశాలుతో ఈనెల తొమ్మిదో తేదీ నుండి 12 తేదీ వరకూ ప్రతీ రోజూ రాజవొమ్మంగి, నర్సీపట్నం, అడ్డతీగల, వై. రామవరం ప్రాంతాలు నుండి ఏలేశ్వరం వచ్చే బస్సు లు రాత్రి అరుగంటలు వరకూ మాత్రమే అని ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. నర్సీపట్నంలో రాత్రి ఉండే బస్సు మాత్రం ముందు రోజు ఎర్రవరం తుని మీదుగా నర్సీపట్నం డిపో కు చేరి ఉదయాన్నే వస్తాదన్నారు. రాజవొమ్మంగి, రేవళ్ళ నుండి ఉదయాన్నే వచ్చే నైట్ హాల్ట్ బస్సు లు నాలుగు రోజులు ఉండవని వెల్కడించారు అడ్డతీగల, వై. రామవరం నైట్ హాల్ట్ బస్సులు ఉండవని, నాలుగు రోజులు పాటు అరుగంటలకే మన్యప్రాంతం నుండి డిపోకు బస్సు చేరుకొంటాయని అ న్నారు.

**పాడేరు.. రంపచోడవరం బస్సు సమయం మార్పు**

ప్రతీ రోజు మధ్యాహ్నం పాడేరు నుండి రంపచోడవరం వచ్చే బస్సు సమయ వేళలు మార్పు చేయడం జరిగిందని డిపో మేనేజర్ ఉమా మహేశ్వరరావు ప్రభాతవార్త తెలిపారు. పోలీసు వారి ఆదేశాలు ప్రకారం బస్సు రంపచోడవరం చేరుకొంటాదని ఫోన్ లో వివరించారు. నాలుగు రోజులు పాటు జరిగే కొద్దిపాటి సమయ మార్పునకు ప్రయాణికులు సహకరించాలన్నారు.

### ప్రైవేటు విద్యాసంస్థలపై

# ఆర్డీఓకు ఫిర్యాదు



**నర్సీపట్నం,జూన్ 09,ప్రభాతవార్త**

నర్సీపట్నంలో ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల మీద ఎస్ఎఫ్ఎఐ నాయకులు సోమవారం ఆర్టీవో వివి.రమణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్, ఎస్ఎఫ్ఎ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నంలో గల కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించకుండా వాళ్లకు నచ్చినట్లు పాఠశాలను నడపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జూన్ 12న స్కూల్స్ ఓపెనింగ్ చేయాలని చెప్పగా నర్సీపట్నం కొన్ని పాఠశాలలో జూన్ 5వ తేదీ నుంచి పాఠశాలలు మొదలు పెట్టారని చెప్పారు. అలాగే అధిక ఫీజులు, వసూలు చేస్తున్నారని, దీనిపైన పిల్లలు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఎంత చెప్పినా సరే పుస్తకాలకు, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని చెప్పారు. అసౌకర్యమైన బస్సులు వాడటం.. వలస విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎన్ని ధర్నాలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ డివిజన్ నాయకులు కళ్యాణ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు

10-6Pg6exHMNWJQE.qxd OK:10-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



## తిరుమల సమాచారం

# మద్యంసేవించిన వ్యక్తి వీరంగంపై దుష్ప్రచారం

### టిటిడి తీవ్రంగా ఖండన



**తిరుమల,జూన్ 9(ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి కాలినడకమార్గానికి కొంత దూరంలో ఓ వ్యక్తి మద్యంసేవించి బాటిళ్లు వదిలి వీరంగంచేసిన దాన్ని తిరుమలలో వేకువని సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేయడం మంచిదికాదని టిటిడి తీవ్రంగా స్పందించింది. దీనిపై తప్పుడుగా ప్రసారం చేసిన వారిపై చర్యలకు టిటిడి సిద్ధమవుతోంది. ఆవీడియోలో చూపిన మద్యంసేవిస్తున్న వ్యక్తి దృశ్యాలు తిరుమలలో జరిగినది కాదని తేల్చారు. అంతేకాక అలిపిరి కాలినడక ప్రాంతానికి కొంతదూరంలో ఈ ప్రాంతం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇది అలిపిరికి సంబంధం లేదని టిటిడి పేర్కొంది. భక్తులు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, తిరుమల పవిత్రతను దెబ్బతీసే అసత్యప్రచారాలను పట్టించుకోవద్దని, వారిపై చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది.

# రేపు 12గంటలు ఉపనిషత్తుల సందేశం



**తిరుమల,జూన్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం, మానవాళి ఆయురారోగ్యాల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచారపరిషత్ సౌజన్యంతో జాతీయ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు 12గంటలు ఏకధాటిగా ఉపనిషత్తుల సందేశంపై వ్యాఖ్యానం జరుగుతుంది. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో బుధవారం ఉదయం 7గంటల నుండి రాత్రి 7గంటల వరకు నిరంతరంగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి పౌరాణిక శిరోమణి ,డిపిపి ప్రోగ్రాం అసిస్టెంట్ పొన్నా కృష్ణమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు. తైత్తిరీయ ఉపనిషత్తు, మాండుక్యోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, కేనోపనిషత్తు, ఐతరేయోపనిషత్తు, కఠోపనిషత్తులంశాలపై నిర్విరామంగా వ్యాఖ్యానం చేస్తున్నారు.

# వజ్రకవచంలో మలయప్ప ఉత్సవర్లు

### తొలిరోజు విశేషంగా స్నపనతిరుమంజనం



**తిరుమల,జూన్ 9 ప్రభాతవార్తప్రతినిధి:**నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల ఆలయంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మొదలైన మూడురోజుల జ్యేష్టాభిషేకంలో తొలిరోజు సోమవారం మధ్యాహ్నం వజ్రకవచంలో కనువిందుచేశారు. ప్రతి ఏడాది జూన్మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిగే జ్యేష్టాభిషేకంలో సోమవారం ఉదయం ఉత్సవమూర్తులకు ఏడాదిగా ఉన్న బంగారు కవచాలు తొలగించారు. సంపంగి ప్రాకారంలోని కళ్యాణోత్సవ మండపంలో సోమవారం మధ్యాహ్నం రుత్వికులు శాంతి హోమంతో ప్రారంభించి హోమాలు, విశేష అభిషేకాలుశ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహించారు. వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నీలాసూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు,చందనంతో ఉత్సవమూర్తులను అభిషేకించారు. అనంతరం ఉత్సవర్లకు వజ్రకవచం అలంకరించారు. సాయంత్రం ఊంజల్‌సేవలోనూ,మాడవీధుల్లో ఊరేగింపులోనూ వజ్రకవచంలోనే భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతి రోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపించడం ఆనవాయితీ. నేడు ముత్యాలకవచం ధరింపజేస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి దిక్సూచిగా భారత్‌శాస్త్ర సంపద : మంత్రి మండిపల్లి

### విజయవంతమైన యోగాంధ్ర దినోత్సవం

**బోయకొండ(చౌడేపల్లి), జూన్ 9 ప్రభాతవార్త:** ప్రపంచానికి దిక్సూచిగా భారతశాస్త్ర సంపద ఉందని రాష్ట్ర రవాణా, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవార శక్తి స్వరూపిణీ బోయకొండ గంగమ్మ పాదాల చెంత 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లాలో 3వ విడత నిర్వహించిన యోగాంధ్ర విజయవంతంగా ముగిసింది. యోగాంధ్ర జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమం ప్రారంభం కాగా యోగా గురువు బాబు యోగా విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను వేసే పద్ధతిని నేర్పుతూ ప్రాముఖ్యతను వివరంగా తెలిపారు. అనంతరం మంత్రి మండిపల్లి ప్రసంగిస్తూ యోగా ద్వారా భారతదేశ ప్రతిష్ట విశ్వవ్యాప్తమయ్యిందన్నారు ఇదే స్ఫూర్తితో ఈనెల 21న జరిగే విశాఖతీరంలోని యోగా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యోగాంధ్ర చేపట్టారన్నారు. విశాఖలో 5లక్షల మందితో జరిగే యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అదే రోజున గ్రామ, రాష్ట్రస్థాయి వరకు 2కోట్ల మంది యోగాంధ్రలో పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోందన్నారు. యోగా చేయడం ద్వారా శరీరధారుడ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తుందనీ, తద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతారన్నారు. క్రమంగా యోగా చేస్తే దీర్ఘకాలిక రోగాలైన మధుమేహం, బిపిలాంటివి అదుపులో వుంటాయన్నారు. అనంతరం కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డిలు యోగా వల్ల కల్గే ప్రయోజనాలను వివరించారు. జిల్లా పర్యటనా శాఖాధికారి గౌరీ, డిఆర్‌డిఏ పడి శ్రీదేవి, డిఎస్‌ఓ బాలాజీ, ఆర్డీఓ భవానీ, మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి, ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, తహశీల్దార్ హనుమంతు, ఎంపిడిఓ లీలా మాధవి, ప్రజాప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం

### కార్యకర్తలకు పిసిసి అధ్యక్షురాలు షర్మిల పిలుపు



**చిత్తూరు, జూన్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపు నిచ్చారు. చిత్తూరు నగర సరిహద్దులో ఉన్న బ్యాన్స్ హోటల్లో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంకు మొత్తం ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తరలివెళ్ళిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ఓటు బ్యాంకును మళ్లీ వైకాపా నుండి తిరిగి తీసుకురావడానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. రాష్ట్రంను ప్రాంతీయ పార్టీలు ఏ మాత్రం అభివృద్ధి చేయడని జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఒక్కటే రాష్ట్రానికి మంచి చేస్తుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి పక్కాగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గతంలో రాష్ట్రంను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి పార్టీలు అధికారం చెలాయిస్తున్నాయన్నారు. గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రానికి ఎలాంటి మేలు ఈ పార్టీల వల్ల జరుగలేదని ఆమె ధ్వజమెత్తారు. సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు ఎన్నికల్లో ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారన్నారు. అయితే సూపర్ సిక్స్ అనేది అసత్యం అని తెలియని ప్రజలు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఇప్పటి వరకు సూపర్ సిక్స్‌లోని ఒక్క హామీని సైతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆమె ఎద్దేవా చేశారు. ఒక టివి డిబేట్‌లో అమరావతి వేశ్యల రాజధాని అని చెప్పినందుకు యాంకర్‌తో పాటు డిబేట్ నిర్వాహకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆమె భార్య భారతిరెడ్డిలు సైతం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు సొంటి నాగరాజులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్, చిత్తూరు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టిక్కి రాయల్, జిడినెల్లూరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దయ్యాల రమేష్ బాబు, చంద్రగిరి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ లోకేష్‌రెడ్డి, కుప్పం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆవుల గోపి, పూతలపట్టు నియోజవకర్గ కో-ఆర్డినేటర్ వెంకటేష్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యలదా !, ఎంత కండకావరం?

### ఎపి ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యలదా !,ఎంత కండకావరమైతే ఇలా వ్యాఖ్యానిస్తారని ఏపీ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మండిపడ్డారు.అయిదు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో ఉన్న పెద్దమనుషులు ప్రజలు చీకొట్టిన మాజీ సీఎం జగన్ మెప్పుకోసం ఇంతగా దిగజారాలా ! అని ప్రశ్నించారు.,ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అమరావతి మహోద్యమాన్ని నడిపిన మహిళా యోధుల కారణంగానే జగన్ రాక్షపాలన పోయిందన్నారు.ఈ నిజాన్ని తట్టుకోలేక వారిని పాత్రికేయుల ముసుగులో అవమానపరుస్తారా ? అని ప్రశ్నించారు.సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కృష్ణరాజు అనే జర్నలిస్టు ఎంత చవకబారు రాతలు రాస్తాడో ఏపీ ప్రజలకు తెలుసునన్నారు. ఏ పత్రికను నడిపేస్తే నేర సంస్కృతి ఉన్న ఇతను జర్నలిస్టు అవుతాడా ? అని ప్రశ్నించారు.స్త్రీలను అవమాన పర్చడమే కాకుండా ఇంకా సమర్ధించుకునే కృష్ణరాజు ఏ కలుగులో దాగినా పోలీసు పట్టుకుందన్నారు.ఇతను అమరావతిని వేశ్యల రాజధానిగా వ్యాఖ్యానించడంపై తీవ్రంగా తంగిరాల సౌమ్య ఆవేశం ప్రదర్శించారు. భారతి రెడ్డి సాక్షాత్తు ఒక మహిళై ఉండి రాజధాని ప్రాంతంలో నివసిస్తూ మహిళలను కించపరుస్తూ ఉంటే చూస్తూ ఉండిపోవడం అమానుషం. తక్షణమే యావత్ మహిళా లోకానికి భారతి రెడ్డి నిసిగ్గుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను ఇంత ఘోరంగా తమ నిర్వహణలోని మీడియాలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు.అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు.అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు.భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు.



# జగన్ రెడ్డిది రాక్షసానందం: మంత్రి సవిత

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్లేషణల పేరుతో తనకున్న విషపు మీడియాతో రాష్ట్రంలోని మహిళలను కించపరుస్తున్న జగన్ రెడ్డి కౌరవులను మించిపోయాడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. కన్నతల్లిని, చెల్లెళ్లను కన్నీరు పెట్టిస్తున్న జగన్ రాష్ట్రంలో ఇతర మహిళలను కించపరుస్తూ రాక్షసానందం పొందుతున్నాడన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన మహిళలను కించపరచడం సిగ్గుచేటన్నారు. అమరావతిపై జగన్ కున్న అక్కునును మహిళలపై వెళ్లగక్కడం సరికాదన్నారు. కన్న తల్లిని, చెల్లెళ్లను సైతం కన్నీరు పెట్టిస్తున్న మూర్ఖుడు జగర్ రెడ్డి అన్నారు. కౌరవులను మించిపోయేలా జగన్ రెడ్డి మహిళలను వేధిస్తూ అరాచక శక్తిగా మారాడన్నారు. పౌర సమాజంలో జీవించే హక్కు జగన్ కోల్పోయాడన్నారు. అమరావతి మహిళలను కించపరిచేలా మీడియా విశ్లేషణ చేసిన సాక్షి చానల్ ను తక్షణమే బ్యాన్ చేయాలని మంత్రి కోరారు. జర్నలిస్టు ముసుగులో మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళా పక్షపాత ప్రభుత్వం నడుస్తోందన్నారు. మహిళలు, బాలికల గురించి తప్పుగా మాట్లాడినా, వేధింపులకు, అఘాయిత్యాలకు పాల్పడినా అటువంటి మృగాళ్లకు అదే చివరి రోజు అని మంత్రి సవిత హెచ్చరించారు.

## గోదావరి- బనకచర్లపై ఏకపక్ష నిర్ణయం తగదు: రామకృష్ణ

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్తగా చేపట్టబోయే ప్రాజెక్టులపై సిఎం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు. అలా కాకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే.. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు పట్టిన దుస్థితి రాష్ట్రంలోనూ పునరావృతం అవుతుందన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెవివి ప్రసాద్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గోదావరి బనకచర్ల పేరుతో దాదాపు రూ.82 వేలకోట్లు ఖర్చు చేసి, దాన్ని నిర్మించాలన్న ప్రతిపాదనలతో ప్రభుత్వం హడావిడిగా ముందుకు వెళ్లడం సరికాదన్నారు. నీటిపారుదలశాఖ అధికారులను సైతం పక్కనపెట్టి సిఎం చంద్రబాబే స్వయంగా ఓ పెద్ద కాంట్రాక్టరుతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా ఇంత పెద్ద ప్రాజెక్టును చేపట్టడం అర్ధరహితమన్నారు. రేషన్ స్థానంలో నగదు బదిలీ చేస్తామన్న సిఎం ఆలోచనను వ్యతిరేకించారు. రాజధాని అమరావతి మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు వ్యాఖ్యలు అమానుషమన్నారు.

# 11న దుర్గమ్మవారి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జూన్ 9, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో ప్రోటోకాల్ ఆఫీస్ వరకు వచ్చి అక్కడే పార్కింగ్ చేసిన వాహనాల నియంత్రణ తప్పని సరి అని ఇఓ వికె శీనా నాయక్ సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. దుర్గమ్మ ఆలయంలో పొంగలిషెడ్, బస్‌షెల్టర్, ప్రోటోకాల్ ఆఫీస్‌లను ఇఓ సోమవారం పరిశీలిస్తున్న తరుణంలో ద్విచక్రవాహనాలు ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద పెద్దఎత్తున పార్కింగ్ చేసి వుండడం గమనించిన ఇఓ వెంటనే సెక్యూరిటీ సిబ్బందిని వివరణ అడిగారు. ఎటువంటి తని ఖీలు లేకుండా ఆలయానికి అడుగుల దూరంలో పార్కింగ్ చేయడం భద్రతకు విఘాతమని ఇకపై ఓం మలుపు దాటి వాహనాలను అనుమతించవద్దని ఆదేశాలిచ్చారు. అవసరమైతే ప్రోటోకాల్ భక్తుల కోసం బ్యాటరీ వాహనాలు అక్కడినుండి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఇలు అశోక్‌కుమార్, రవీంద్ర తదితరులు పాల్గొనా న్నరు.

ఈనెల 11న జెష్ఠమాసం పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఉదయం 5.55 లకు ఘాట్‌రోడ్డు వద్ద శ్రీకామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమై, కుమ్మరిపాలెం, విద్యాధర పురం, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధిల గుండా తిరిగి ఇంద్రకీలాద్రికి చేరుకుంటుందని, భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు.



సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలిస్తున్న ఇఓ

# ఆంధ్రప్రదేశ్ ఎప్‌సెట్-2025 ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర!

### ఇంజినీరింగ్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్




**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** సోమవారం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఎప్‌సెట్-2025 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సంచలనాలు అవిష్కరించారు. ఇంజినీరింగ్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు కైవశం చేసుకున్నారు. అలాగే స్టేట్ ఫస్ట్ ర్యాంకు అనిరుధ్ రెడ్డి, 2వ ర్యాంక్ భానుచరణ్ రెడ్డి, 5వ ర్యాంక్ ఎ భూపతి నితిన్, 7వ ర్యాంకు మణిదీప్ రెడ్డి, 10వ ర్యాంక్ డి సూర్యచరణ్ సాధించారు. టాప్-10లో 5 అత్యుత్తమ ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు మొత్తంగా 100 లోపు 46, 1000 లోపు 416 ర్యాంకులు సాధించి విద్యార్థుల, తల్లిదండ్రుల ఆశయాల సాధన... ఒక్క నారాయణకు మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించామని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, డైరెక్టర్ పి శరణి నారాయణ పేర్కొన్నారు. అలాగే ఇంజినీరింగ్ విభాగంలో 100లోపు టాప్ ర్యాంకులు కేవలం నారాయణ విద్యాప్రణాళిక ద్వారానే సాధించడం జరిగిందని వివరించారు. అగ్రి ఫార్మసీ విభాగంలో 100 లోపు అత్యుత్తమ ర్యాంకులు నారాయణ విద్యార్థులు సాధించటం మెడికల్ ప్రోగ్రామ్‌పై నారాయణ విద్యాసంస్థలకు ఉన్న పట్టుని రుజువు చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ ఈ స్థాయి ర్యాంకులు సాధించలేదని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోల్చితే సీటు సాధించే ర్యాంకుల సంఖ్య అత్యధికంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా కేవలం టాప్ ర్యాంకులను పరమావధిగా చేసుకుని రూపొందించిన నారాయణ విశిష్ట విద్యాప్రణాళిక ద్వారానే ఈ ఘనవిజయాలను సాధించగలిగామని తెలిపారు. ఈఏపీ సెట్‌గా మారిన ఎంసెట్లోనూ నారాయణ విజయప్రస్థానం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా ఎంసెట్ ఫలితాలలో ఇంజినీరింగ్, మెడికల్ విభాగాలలో టాప్ ర్యాంకులు సాధిస్తూ తమ అధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నామని, ఈ పోటీ పరీక్షలలో తమకు పోటీ అనేది లేకుండా నిరంతరంగా శ్రమిస్తూనే ఉంటామని తెలిపారు. తమ రెగ్యులర్ విద్యాప్రణాళికలో ప్రతి వారం ఎన్‌లెర్న్ సాఫ్ట్వేర్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు, ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించటం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభా పాటవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. డైరెక్టర్ పి శరణి నారాయణ మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాలను సాధించడానికి కారణాలను విశ్లేషిస్తూ ఇంటిగ్రేటెడ్ సిలబస్, ప్రణాళికను అనుసరించి రూపుదిద్దిన మైక్రోషెడ్యూల్, రూపొందించిన స్టడీమెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువారి టెస్టులు, వాటిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలిపారు.

# అత్యాచారం కేసులో 6గురు నిందితుల అరెస్టు

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రత్న



**ధర్మవరం, జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీసత్య సాయిజిల్లా రామగిరి మండలం, ఏడుగుర్రాలపల్లిలో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న వెల్లడించారు. ఈ సంద ర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తో కలిసి కేసు వివరాలను విలేకరుల సమా వేశంలో తెలియజేశారు . అనంతరం ఆమె మాట్లాడుతూ ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. కేసు వివరాలను వెల్లడిస్తూ సత్యసాయి జిల్లాలో 15 ఏళ్ల బాలికపై 6 వ్యక్తులు వేరు వేరుగా వివిధ సమయాలలో శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన ఘటనలో నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, వర్ధన్, గిరి, రాజేష్, అంజి, మురళి, హేమంత్, కార్తీక్ తోపాటు మరికొంత మంది నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీసుల సమర్థమైన చర్యలతో ఈ కేసులోని నిందితులపై మరింత కఠినమైన కేసులు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఘటనలోని కొంతమంది నిందితులు గతంలో కూడా మైనర్ బాలికలకు గర్భాలు తీయించినట్లు, సమాచారం ఉందని ఫిర్యాదు చేయడానికి పోలీసుల వద్దకు వెల్లనీయకుండా ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసినట్లు సమాచారం వుందని తెలిపారు. దాని మీద కూడా సమగ్రమైన దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ధర్మవరం డిఎస్పి నేతృత్వంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నిందితులను గుర్తించి, అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన ముద్దాయిల అరెస్టు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు చర్యలు ఇప్పటికే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతిత్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, రామగిరి సిఐ శ్రీధర్, ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడ్సురైలు ఢీకొని ఒడిశా వాసి మృతి

**రాపూరు,(నెల్లూరు)జూన్9ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్ వద్ద గూడ్సు రైలు ఢీకోని ఒరిస్సా రాష్టానికి చెందిన అజయ్ నాయక్(20) ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడు మద్దెలమడుగు లోని ఒక డాబాలో వంట మాస్టర్‌గా పని చేస్తున్నారు. అయితే కుటుంబకలహాలతో ఇతన మృతి చెందినట్లు బావిస్తున్నారు. మృతునికి భార్యా కుమారుడు వున్నాడు. సమాచారంఅందుకున్న నెల్లూరు రైల్వే పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రైలు ఢీ కోనడంతో మృతుని శరిరం పలు బాగాలుగా పడిపోయింది.

# బ్రాహ్మణసేవా సమాఖ్య పతాక ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాజం కార్యక్రమాలలో యువకులు కీలక పాత్ర వహిస్తున్నారు. సేవా సమాజం 42వ వార్షికోత్సవం సందర్భంగా నూతనంగా పతాకాన్ని రూపొందించారు.ఈ పతాకాన్ని కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి సోమవారం ఆవిష్కరించారు. బ్రాహ్మణ సేవ సమాజం 1984 నుంచి ఉన్నా కీలక నిర్ణయాలు తీసుకోలేదు. ప్రస్తుతం పాలకమండలిలో యువకులకు ప్రాధాన్యత కల్గించారు. దాంతో రాష్ట్రంలోని బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం పరిష్కారానికి నడుంబిగించారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ఉన్న బ్రాహ్మణులకు సంబంధించిన సమస్యలను క్రోఢీకరించుకొని వాటి పరిష్కారానికి సమావేశాల్లో చర్చిస్తున్నారు. ఓ వైపు ఆలయాల్లో జరుగుతున్న అసమానతలు అన్యాయాలను అధ్యయనం చేసుకుంటూ మరో వైపు సంక్షేమానికి ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంక్షేమ సమాజం యువ నాయకుడు రాష్ట్ర అర్చక విభాగం అధ్యక్షులు పాలూరి నరసింహామూర్తి సమాఖ్య అధ్యక్షులు కోనూరు సతీష్‌శర్మ రూపొందించిన సమాఖ్య పతాకాన్ని శైవమతానికి నిలయంగా మారిన కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ద్వారా ఆవిష్కరింపజేసారు. పతాకంలో ఓం కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పతాకాన్ని పరిశీలించిన జయేంద్ర సరస్వతి యువకుల కృషిని అభినందించారు.



బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కంచి స్వామి

10-6P□g7exHMNWJQE.qxd:10-6P□g7exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1



# ధర్మరక్షణకు పోరాడిన యోధుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలి : మంత్రి సత్యకుమార్ యాదవ్

### జగ్గయ్యపేటలో శోభాయమానంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణ



ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీవిప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆధ్యాత్మికవేత్తలు కమలానంద భారతి స్వామి, శివస్వామి, చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి, కుమారరాజ, శ్రీవత్సవ, ఆర్ఎస్ఎస్ భరత్ ప్రభృతులు

**జగ్గయ్యపేట, జూన్ 9, ప్రభాతవార్త:** ధర్మరక్షణకు పోరాడిన యోధుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చే బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బైపాస్ రోడ్డు కూడలివద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహావిష్కరణ సోమవారం శోభాయమానంగా జరిగింది. తొలుత హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పురవీధుల్లో ఛత్రపతి, భారత మాతకు జేజే ధ్వానాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల నడుమ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీవిప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆధ్యాత్మికవేత్తలు కమలానంద భారతి స్వామి, శివస్వామి, చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ, బిజెపి నేత మన్నె శ్రీనివాసరావు, రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ శ్రీవత్సవ, ఆర్ఎస్ఎస్ నేత భరత్ కుమార్, విగ్రహ ప్రతిష్ఠ కోర్‌కమిటీ ప్రతినిధులు పిన్నం వెంగళరావు, నోముల రఘు, సంకా భాస్కర్, అల్లి రవిచంద్, పి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళన సభలో అతిథులు అద్భుత ప్రసంగాలుచేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ కోట్లాదిమంది భారతీయుల ఆశలు, ఆశయాలకు, ధర్మ జీవనం, వీరత్వాలకు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆయన పరిపాలన ఒక ఆదర్శం అన్నారు. గత ప్రభుత్వాలు రకరకాల కారణాలతో మన చరిత్రను వక్రీకరించారని, తండ్రిని బంధించి సోదరులను హత్యచేసిన ఔరంగాజేబు గురించి ఘన చరిత్రగా పాఠ్యపుస్తకాల్లో చేర్చి చదివించారని విచారం వ్యక్తపర్చారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి గురించి భావితరాల వారు తెలుసుకునేలా మన చరిత్రను పునర్లిఖించే ప్రయత్నం జరుగుతుందన్నారు. శాంతి లేకుండే దేశంలో అభివృద్ధి ఉండదు. దేశంలో శాంతిని స్థాపించేందుకు ప్రధాని నరేంద్రమోడి అహర్నిశలు పరిశ్రమిస్తున్నారు. గత 11 సంవత్సరాల నరేంద్ర మోడి పరిపాలనలో ఉగ్రవాదం అంతు చూస్తున్న వైనాన్ని మనం చూస్తున్నామన్నారు. దేశ రక్షణలో మన ప్రధాని ప్రపంచ దేశాల వారికి ఆదర్శాన్ని అందించారన్నారు. 2026 నాటికి నక్సలిజం కనుమరుగుతుందన్నారు. మావోయిస్టులు నేడు ప్రాణరక్షణ కోసం ప్రాకులాడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేటకు వచ్చే వారికి తొలుత ఛత్రపతి శివాజీమహారాజ్ విగ్రహం దర్శనమ య్యేలా ఏర్పాటుచేసుకోవటం అభినందనీయమన్నారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ హిందూ ధర్మరక్షకులుగా పోరాటాలు చేసిన యోధుడు శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఈరోజు జగ్గయ్యపేట చరిత్రలో లిఖితం అవుతుందన్నారు. ఆధ్యాత్మికవేత్తలు కమలానంద భారతి స్వామి, శివస్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాచరణ గొప్పతనం గురించి వివరించారు. రెండు దశాబ్దాల క్రితమే జగ్గయ్యపేటలో దర్శిద్దాం రండి పేరుతో ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ ఒక మహత్తర కార్యక్రమం చేపట్టి శిధిలావస్థలోవున్న హిందూ దేవాల యాలను తెరిపించి నిత్యధూపదీప నైవేద్య కైంకర్యాలు జరిగేలా చేశారని గుర్తుచేశారు. కాగా శివాజీ విగ్రహ ఏర్పాటుకు రూ.5 లక్షలకు పైబడి విరాళం అందించిన నూకల కుమారరాజు, విష్ణువర్ధన్‌లను సభలో ఘనంగా సత్కరించారు. కోర్ కమిటి సభ్యులను అతిథులు అభినం దించారు. సభా కార్యక్రమాలకు నోముల రఘు అనుసం ధానకర్తగా వ్యవహరించారు.



మాలకొండలో బఫేపద్ధతిలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

## మాలకొండలో టేబుల్ భోజనంపై చేతులెత్తేసిన అధికారులు

**వలేటివారిపాలెం,(నెల్లూరు)జూన్ 9, ప్రభాతవార్త:** మాలకొండలోని మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోని అన్నదాన మండపం భక్తులకు చాలడంలేదు. కేవలం 300మంది మాత్రమే ఒకసారి పంక్తిలో బోజనం చేయడానికి అనువుగా ఉంది. కానీ ప్రతి శనివారం సుమారు 7నుంచి 10వేల మందిదాకా భక్తులు హాజరవుతుంటారు. అంటే సుమారు 20కి పైగా పంక్తుల అవసరం ఉంది. సిబ్బంది కొరత నిర్లక్ష్యం కారణంగా ఒక్కొక్క బంతికి 30నుంచి 40నిమిషాల సమయం పడుతుంది. దీంతో భక్తులు సాయంకాలం 5గంటలకి పైగా భోజనానికి వేచిచూడాల్సి వస్తుంది. దీంతో చాలా మంది ఎదురు చూడలేక వెనుతిరిగిపోతున్నారు. ఈ నేపద్యంలో టేబుల్ బోజనం నిర్వాహణను అధికారులు చేతులెత్తేశారు. ఉత్సవాలతోపాటు భక్తులు అధికంగా వచ్చినపుడు బఫే పద్ధతిని అమలుచేస్తున్నారు. ఇందులో బాగంగా మంత్రి హాజరైన శనివారం కూడా బఫేపద్ధతినే అమలు చేశారు. ఇది దేవాలయ నిబందనలకు, హైందవ సంస్కృతికి విరుద్దమని పలువురు భక్తులు చెప్పు_న్నారు.

**అన్నదాన నిర్వాహణపై మంత్రి అసహనం:** మాలకొండలో నిర్వహిస్తున్న నిత్యశనివార అన్నదానంపై ఇటీవల మాలకొండ విచ్చేసిన దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. అన్నదాన నిర్వాహణను తీరుతెన్నులను ఆయన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి నిశితంగా పరిశీలించారు. అన్నప్రాసాదాలు లేవు-అయిపోయినవి అనే మాట వినపడకూడదన్నారు. ఇదే తమ ప్రభుత్వ ఆశయం, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నారు. భక్తులు రద్దీ అంటూ బఫే పెట్టడం సరికాదన్నారు. పలు లోపాలును ఎత్తిచూపారు. పలువురి భక్తులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. నిర్వహణా తీరు సరిగా లేదని గుర్తించారు. అన్నదాన ప్రసాదాలు అసంపూర్తిగా వడ్డించడం, నాసిరకంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రస్తుత మండపంలో ప్రతి పంక్తికి 300మందికే అవకాశం ఉందన్నారు. ఇలా అయితే భక్తులు సకాలంలో అన్నప్రసాదం అందదన్నారు. సుమారు 1000మంది ఒకే సారి భోజనం చేయడానికి అనువుగా అన్నదాన మండపాన్ని విస్తరించుటకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన అధునాతన వంట పరికరాలను సమకూర్చనున్నట్లు తెలిపారు. అన్నిరకాల పదార్ధాలను చివరి భక్తుడికీ అందించాలన్నారు. మద్యలో అయిపోయాయి అనకూడదన్నారు. అరటాకులో శుచిశుభ్రతా నాణ్యతా ప్రమాణాలతో కూడిన టేబుల్ బోజనం వండి వడ్డించాలన్నారు. అన్నదాన నిర్వహణలో సిబ్బంది పలువురు గుర్తు చేయగా తగిన ఏర్పాట్లు చూసుకోవాల్సిన బాద్యత సంబందిత అధికారులదే మంత్రి ఆనం అన్నారు. అన్నదానానికి అవసరమైన అన్ని వసతులు వనరులు దేవాదాయశాఖ కల్పిస్తుంది. క్షేత్రస్ధాయిలో అమలు చేయాల్సిన బాధ్యతను విస్మరించిన అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## ఓయు పిహెచ్‌డి ఎంట్రన్స్‌లో 62.60 శాతం ఉత్తీర్ణత

### 23 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

### 7,907 మంది హాజరు కాగా.. 4,950 మంది అర్హత

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 62.60 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఓయూ పిహెచ్‌డి ప్రవేశ పరీక్ష ఫలితాలను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం సోమవారం విడుదల చేశారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్‌డి ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్, అడ్మిషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి, అడ్మిషన్స్ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ జలపతి, డాక్టర్ అక్తర్ అలీ, డాక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఓయూలోని కేటగిరి 2 ద్వారా పిహెచ్‌డిల్లో ప్రవేశాలకుగాను ఏప్రిల్ 25 నుంచి 27 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ ఆధారిత ప్రవేశపరీక్ష(సిబిటి)ను నిర్వహించింది. 49 విభాగాల్లో ప్రవేశాలు పొందేందుకు 9,747 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,907 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 62.60 శాతం ఉత్తీర్ణతతో 4,950 మంది విద్యార్థులు అర్హత సాధించారని విసి కుమార్ తెలిపారు. అత్యధికంగా ఆంగ్లం (ఇంగ్లీష్) నుంచి అర్హత సాధించిన వారు ఉండగా.. అతి తక్కువగా పర్షియన్, కన్నడ, ఇంజినీరింగ్ బయోటెక్నాలజీ విభాగాల్లో ఉన్నారని తెలిపారు. వివిధ విభాగాల వారీగా విద్యార్థుల ర్యాంకు కార్డులు ఆన్‌లైన్ లో అందు బాటులో ఉంటాయన్నారు. ఈ నెల 23 నుంచి పిహెచ్‌డి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రొఫెసర్ కుమార్ తెలిపారు.

## ఆజామాబాద్ హిందుస్థాన్ స్టీల్ వరల్డ్‌లో భారీ అగ్నిప్రమాదం

### రూ.15 లక్షల మేర ఆస్తినష్టం

### ఘటనాస్థలానికి చేరుకున్న ఫైరింజన్‌లు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 9, ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్‌రోడ్స్ అజామాబాద్ ఇండస్ట్రీయల్ ఏరియాలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.15లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా. సమయానికి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేయడంతో మరింత భారీగా నష్టం జరగకుండా చూశారు. సోమవారం తెల్లవారుజామున అజామబాద్ పారిశ్రామిక వాడలో హిందుస్తాన్ స్టీల్ వరల్డ్‌లో షార్ట్‌సర్క్యూట్ సంభవించి పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న చిక్కడపల్లి పోలీసులతో పాటు ముషీరాబాద్ అగ్నిమాపక కేంద్రం అధికారులు, సిబ్బంది సంఘటనాస్థలానికి చేరకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఫాల్ సీలింగ్, ఫ్యాన్లు, లైట్లు, స్టీల్ సామాన్లు కొన్ని పాక్షి కంగా మరికొన్ని పూర్తిగా కాలిపోయాయి. ముషీరాబాద్ ఫైర్ ఆఫీసర్ బి.నర్సింహా నేతృత్వంలో ముషీరాబాద్ ఫైర్ మెన్‌లు సిబ్బంది ముషీరాబాద్ అగ్నిమాపక కేంద్రం నుంచి ఫైరింజన్‌లతోపాటు సెక్రెటేరియట్ నుంచి, ఫైర్‌ఫైటింగ్ రోబో, గాంధీనగర్ అగ్నిమాపక కేంద్రం నుంచి వచ్చి మంటలను ఆర్పివేసి పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవించకుండా చూశారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ టి.వెంకన్న, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సంఘట నాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని బాధితుడు పోలీసులకు, అగ్నిమాపక కేంద్రం అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా మరోవైపు చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సహకార సంఘాల ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

## వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హామీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 9, ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) ఉద్యోగుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హామీ ఇచ్చారు. సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏర్పడిన పిఎసిఎస్‌లో ఉద్యోగులు రైతులతో చాలా దగ్గరిగా సంబంధాలు కలిగిఉంటారని, రైతు సంఘాలను క్రెడిట్, ఇన్‌పుట్‌లు, మార్కెట్, విలువల జోడింపులకు దగ్గరగా తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం నారాయణగూడలోని ఐఎన్‌టియుసి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ వ్యవసాయ వర్గాలకు క్రెడిట్, ఆర్థిక సేవలతోపాటు బహుళ సేవలను అందిస్తూ పేదరికం తగ్గింపు, ఆహార భద్రత, స్థిరమైన అభివృద్ధికి తోడ్పడుతున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం కాక గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తీవ్రంగా నష్టపోయారిని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కారించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి నాయకులు వై.నాగన్నగౌడ్, ఆర్.డి.చంద్రశేఖర్, విజయ్‌కుమార్‌యాదవ్, అనంతుల నర్సయ్య, భాస్కర్‌రెడ్డి, మల్లారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనిషి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి

### 20న లాల్‌బహదూర్ స్టేడియంలో యోగా డే

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




యోగా ప్రిపరేటరీ మీటింగ్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ముషీరాబాద్), జూన్ 9, ప్రభాతవార్త:** మనిషి దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం కవాడిగూడ సీజీవో టవర్స్‌లో యోగాడే ప్రిపరేటరీ మీటింగ్ నిర్వహించారు. వివిధ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలతో కలసి ఏర్పాటుచేసిన ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 20వ తేదీన లాల్‌బహదూర్ స్టేడియంలో యోగాడేను నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరా బాద్‌లో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వంటి ప్రము ఖులు హాజరవుతారని, అదే విధంగా వైజాగ్‌లో నిర్వహించే యోగాడేలో ప్రధాని మోదీ పాల్గొంటారని అన్నారు. నేడు మనం పెస్టిసైడ్‌లతో కూడిన కలుషిత ఆహారం తీసుకుంటున్నామని, గాలి కూడా కలుషితం అవుతోందని, కాబట్టి నేడు వాహనాల మధ్య వాకింగ్ చేయటం కన్నా యోగా చేయటం ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. నేటి సమాజంలో మనిషి శారీరక శ్రమ తగ్గి, శరీరానికి అవసరమైన కష్టాన్ని ఇవ్వటం లేదని, అనారోగ్యం పాలై, లక్షల రూపాయలు హాస్పటల్స్‌కు ఖర్చు చేస్తున్నాం కానీ హాస్పటల్స్ నయం చేయలేని రోగాలను సైతం యోగా ద్వారా తగ్గించు కోవచ్చునని అన్నారు. అధిక బరువు ఉన్న జనాభాలో మన దేశం కూడా ఉంది కాబట్టి దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి ప్రధాని మోదీ ప్రయత్నం చేస్తున్నారని, మానవ వనరుల మేధస్సుతో ప్రపంచాన్ని శాసిస్తున్న మనం వయస్సుతో సంబంధం లేకుండా యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సైతం యోగాను తప్పనిసరి చేయాలని, ప్రతి ఉపాధ్యాయుడు యోగాకు అంబాసిడర్ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కొమరయ్య, ఏ.వి.ఎస్.రెడ్డి, ట్రస్మా నాయకులు మధుసూదన్, యాదగిరి, శ్రీనివాసరెడ్డి మరియు వివిధ కళాశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్స్‌పాల్స్ పాల్గొన్నారు.

### ఎపి ఎప్‌సెట్ 2025 ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మాలో

## శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి




### టాప్ 10లోపు 80 ర్యాంకులు 100లోపు 85 ర్యాంకులు శ్రీచైతన్యవే

**హైదరాబాద్ జూన్ 9 ప్రభాతవార్త:** ఎపిలో సోమవారం విడుదల చేసిన ఏప్‌సెట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారు. ఏప్‌సెట్ ఫలితాల్లో 2వ ర్యాంక్‌ను ఏ.శణ్ముక నిశాంత్ (హెచ్‌టి నెం: 95 1497010012 అగ్రి, ఫార్మా)3వ ర్యాంక్‌ను డి.అకిరానందన్ వినయ్ మల్లేష్ కుమార్ (హెచ్‌టి నెం: 951175010709 అగ్రి,ఫార్మా),4వ ర్యాంక్‌ను యంద్రపాటి శణ్ముక్ (హెచ్‌టి నెం : 9513 97010001 అగ్రి,ఫార్మా), 7వ ర్యాంక్ గిరిదా లక్ష్మీచరణ్ (హెచ్‌టి నెం: 9513890 10586 అగ్రి,ఫార్మా),8వ ర్యాంక్ శాగంటి త్రిశూల్ (హెచ్‌టి నెం: 550798010039 ఇంజనీరింగ్)9వ ర్యాంకర్ జ్ఞానరిత్విక్‌సాయి (హెచ్‌టినెం 5501 75050014 ఇంజనీరింగ్),10వర్యాంక్ బి.వెంకట మణి ప్రీతమ్ (హెచ్‌టి నెం 550198010924 ఇజనీరింగ్)వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించింది శ్రీచైతన్య విద్యార్థులే. టాప్ 10లోపు 8ర్యాంకులు,100 లోపు 85ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించి అటు ఇంజనీరింగ్ లోనైనా ఇటు అగ్రి/ఫార్మాలో నైనా శ్రీచైతన్యకు పోటీలేదని నిరూపించారు. టాప్ ర్యాంకులు సాధించిన వారిలో అత్యధికమంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు కావడం విశేషం. గత 40 ఏళ్ళుగా ఇంజనీరింగ్ లోనైనా, మెడికల్ లోనైనా అత్యధిక టాప్ ర్యాంకులు/మార్కులు సాధించిన ఘనత ఒక్క శ్రీచైతన్యదే. ఈ అత్యుత్తమ ఫలితాల వెనుక శ్రీచైతన్య సృష్టించిన అనితర సాధ్యమైన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాములు, ఇంటర్నల్ టెస్ట్ పేపర్లు, స్టూడెంట్ టీచర్ 1 టు 1 అడాప్షన్ సిస్టమ్‌తో నిపుణులైన అధ్యాపక బృందం శిక్షణ కీలకంగా నిలిచాయని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఈసందర్భంగా తెలియజేశారు. పోటీ పరీక్ష ఏదైనా, పరీక్షా విధానాలు ఎలా మారినా నెం.1గా నిలిచేది తమ విద్యార్థులేనని, ఈ ఏడాది విడుదలైన జేఈఈ మెయిన్,జేఈఈ అడ్వాన్స్‌డలో సైతం టాప్ ర్యాంకులు సాధించిన ఘనత ఒక్క శ్రీ చైతన్యదేనని, రాబోయే నీట్-2025లో కూడా అగ్రస్థానం మా విద్యార్థులదేనని ధీమా వ్యక్తం చేశారు. తమ విద్యార్థుల విజయపరంపర ఎప్ప టికీ ఇలానే కొనసాగిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ఈ సందర్భంగా సుష్మ అభినందనలు తెలిపారు.

## సమాజ సర్వతోముఖాభివృద్ధికి కవులు, రచయితలు కృషి చేయాలి

### సదస్సులో మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడానికి ప్రభుత్వ, సంక్షేమ పథకాలు మాత్రమే సరిపోవని, సామాజిక రుగ్మతలను రూపుమాపినప్పుడే.. నవ సమాజం నిర్మితమవుతుందని, సమాజ సర్వతో ముఖాభివృద్ధికి కవులు, రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు, మేధావులు కృషి చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బేగంపేట టూరిజం ప్లాజాలో ప్రభుత్వ పథకాలు సమాజాభివృద్ధి, సాంస్కృతిక అంశాలపై నిర్వహించిన సదస్సుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ. సంస్కృతి అంటే కేవలం ఆటపాటలు, నాట్యం, సంగీతం, సాహిత్యం, కవిత్వం, భాషకే పరిమితం కాదని, సంస్కృతి అంటే మన అస్తిత్వం. ప్రజల జీవన విధానయని అన్నారు. అయితే ప్రజల జీవన విధానం ద్వంసమైందని, ప్రజల ఆలోచన ధోరణి మారిందని, ప్రజల జీవన విధానం గతి తప్పడం వల్లే అనేక పెడ ధోరణులు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నప్పటికీ గుడ్డెద్దు చేలో పడ్డట్లు.. కొంత మంది విద్యా, విద్యా, వైద్యం, వేడుకలు అడంబ రాలకు పోయి స్థాయికి మించి ఖర్చులు చేస్తూ... అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజంలో ఒక సామాజిక చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కవులు, రచయితలు, సాహితీవేత్తలు, మేధావులు, కళాకారులపై ఉంద న్నారు. రచయితలు తమ రచనలు రాయాలని, కళాకారులు ఆట పాటలు, విధి నాటకాలు, నాట్యం వంటి ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి కృషి చేయాలని, వీటికి రూ. 10 కోట్లు కేటాయిస్తామన్నారు.



దివంగత మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రులు తలసాని, మహమూద్ అలీ

## మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రులు తలసాని, మహమూద్ అలీ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూన్ 9, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాలమృతి బాధాకరమని మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాదాపూర్‌లోని జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ నివాసానికి మాజీ హోం మంత్రి మహమూద్ ఆలీతో కలిసి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపీనాథ్ సతిమణి సునీతను, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సంతాపం,సానుభూతిని తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని మాగంటి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్బంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లా డుతూ. 1992 నుంచి మాగంటి గోపీనాథ్, తాను ఒక సోదరుడిగా, మంచి మిత్రులుగా కలిసి రాజకీయాలలో ఉన్నామని ఆయన గుర్తుచేసు కున్నారు. గత నెల 26 వ తేదిన కుటుంబ సభ్యులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లామని, వెళ్లేముందు కూడా గోపీనాథ్‌ను కలుసుకున్నామన్నారు. ఇంతలోనే ఇలా జరగటం బాధాకరమన్నారు. గోపీ నాథ్ మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చెప్పారు.

భౌతికంగా గోపీనాథ్ దూరమైనప్పటికీ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లిహిల్స్ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గం పరిధిలోని పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. తలసాని వెంట మలక్‌పేట్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఇంచార్జి ఆజాం,అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు హన్మంతరావు, నాయకులు నామన సంతోష్‌కుమార్, ఆశోక్‌యాదవ్, శ్రీహరి, ఆరీఫ్, హరిసింగ్, నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 విజేతలతో వైభవంగా నారాయణ విజయోత్సవాలు!

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నారాయణ ఐఐటీ అకాడమీ ఆధ్వర్యంలో జేఈఈ అడ్వాన్స్‌డ్- 2025లో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్- 2025లో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 3, 4, 6, 7, 10 వంటి టాప్ 10లో 5 ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించిన నేపథ్యంలో నారాయణ పెద్ద ఎత్తున విజయోత్సవ వేడుకలు నిర్వహించింది. విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటి క్యాంపస్‌లలో అడ్మిషన్లు సాధించినందుకు విద్యార్థులను నారాయణ యాజమాన్యం సన్మానించింది. నారాయణ క్యాంపస్‌లలో అందించిన అద్భుతమైన శిక్షణ, ప్రోగ్రామ్స్, గైడెన్స్ కారణంగానే విద్యార్థులందరూ విజయం సాధించినట్లు తెలిపారు. తమ విజయంలో నారాయణ పాత్ర మరపురానిదని కొనియాడారు. నారాయణ అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిబీఐ మాజీ జేడి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప జేడి లక్ష్మీనారాయణతో చిట్‌చాట్ నిర్వహించారు. జేడి మాట్లాడుతూ విద్యార్థులు కలలు గనటమే కాదు, దానిని చేరుకునేందుకు ప్రణాళిక కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఆశయాలను నెరవేర్చుకునేందుకు సరైన మార్గదర్శిని ఎంచుకోవటం కూడా ముఖ్యమేనని.. అదే సమయంలో అదృష్టవశాత్తు మీకు నారాయణ మార్గనిర్దేశనం చేయటంతో మీ పని సులభం అయ్యిందని పేర్కొన్నారు. ఇక ముందు కూడా ఇలానే విజయాలు సాధిస్తూ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ పిల్లలిద్దరూ నారాయణలోనే చదివి, ఉన్నతస్థానానికి చేరుకున్నారన్నారు. ఈ సంవత్సరమే 4311 మంది ఐఐటిల్లో చోటు సంపాదించటం అంత సులువైన విషయం కాదన్నారు. నారాయణ సంస్థల కృషి అనిర్వచనీయని కొనియాడారు. ఒక్క నారాయణ




వందలాది మంది విద్యార్థుల ఐఐటి కలలను సాకారం చేయటం ఒక రికార్డుగా నిలిచిపోతుందన్నారు. ఐఐటీ శిక్షణలో నారాయణ తిరుగులేని లాండ్ మార్క్‌గా నిలిచిపోతుందన్నారు. గౌరవ అతిథులుగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, శరణి నారాయణ, పునీత్ కొత్తప, గంటా రవితేజ, రమా నారాయణ, గ్రూప్ అకడమిక్ హెడ్ పి ప్రమీల పాల్గొన్ని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

# ఆహా ! ఏమి రుచి !

+ టేస్ట్ అట్లాస్ జాబితాలో మహారాష్ట్ర మిసల్ పావ్కు 18వ ర్యాంక్‌పరోటాకు 23వ స్థానం +ఢిల్లీ చోలే బటూరేకు 32వ స్థానం + టాప్ 100లో నిహారి, శ్రీఖండ్, పాలక్ పనీర్లకు కూడా చోటు భారతీయ వంటల సంస్కృతికి దక్కిన అంతర్జాతీయ గుర్తింపు.





భారతీయ పాకశాస్త్ర వారసత్వానికి, అల్పాహారాల విశిష్టతకు దక్కిన గౌరవమిది .ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ 'టేస్ట్ అట్లాస్' విడుదల చేసిన 50 అత్యుత్తమ అల్పాహారాల జాబితాలో మూడు ప్రఖ్యాత భారతీయ వంటకాలు స్థానం సంపాదించుకున్నాయి. ఈ జూన్ 2025 నాటి ర్యాంకింగ్స్లో ఈ ఘనత దక్కడం విశేషం.

ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో మహారాష్ట్రకు చెందిన మిసల్ పావ్ 18వ స్థానంలో నిలిచింది. పరోటా 23వ స్థానాన్ని దక్కించుకోగా, ఢిల్లీ వాసుల ఆల్ టైమ్ ఫేవరెట్ అయిన చోలే బటూరే 32వ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ వంటకాలు కేవలం ఉదయం పూట ఆకలి తీర్చే పదార్థాలు మాత్రమే కావని, అవి మన దేశంలోని కమ్యూనిటీలతో లోతుగా పెనవేసుకుపోయిన అంశాలని, ప్రజలు వీటితోనే తమ దినచర్యను ప్రారంభిస్తారని టేస్ట్ అట్లాస్ తన నివేదికలో ప్రశంసించింది. "అసలైన మిసల్ పావ్ ఘాటుగా ఉండాలి. దాని బేస్ (అడుగుభాగం) కరకరలాడుతూ ఉండాలి. చూడటానికి ఎరుపు, గోధుమ, నారింజ, ఆకుపచ్చ వంటి అనేక రంగులతో ఒక కళాఖండంలా కనిపించాలి "అని టేస్ట్ అట్లాస్ పేర్కొంది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న పరోటా, చోలే బటూరే సాంప్రదాయకంగా ఉత్తర భారత వంటకాలు అయినప్పటికీ, దేశవ్యాప్తంగా ఇవి ఎంతో ప్రాచుర్యం పొందాయి. వివిధ ప్రాంతాల్లో అక్కడి స్థానిక రుచులకు అనుగుణంగా వీటి తయారీ విధానంలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఢిల్లీలో చోలే బటూరే అత్యంత ప్రజాదరణ పొందిన స్ట్రీట్ ఫుడ్ కాంబినేషన్లలో ఒకటి. కేవలం టాప్ 50 అల్పాహారాల పేర్లను మాత్రమే కాకుండా 51 నుంచి 100 వరకు ఉన్న ర్యాంకులను కూడా టేస్ట్ అట్లాస్ అధికారిక వెబ్సైట్లో వెల్లడించింది.

ఈ జాబితాలో నిహారి, శ్రీఖండ్, పాలక్ పనీర్ వంటి మరిన్ని భారతీయ వంటకాలు కూడా స్థానం సంపాదించుకోవడం విశేషం. ఈ వంటకాలకు టేస్ట్ అట్లాస్ నుంచి అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఇది మొదటిసారి కాదు.గతంలో ప్రపంచంలోని ఉత్తమ బ్రెడ్ల (రొట్టెల) జాబితాలో పలు భారతీయ రొట్టెలు స్థానం సంపాదించాయి. అంతకుముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో భారతదేశానికి చెందిన 'మసాలా ఆమ్లెట్' ప్రపంచంలోని ఉత్తమ గుడ్డు వంటకాల జాబితాలో 22వ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. ర్యాంకింగ్ల కోసం టేస్ట్ అట్లాస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూజర్ల నుంచి రేటింగ్లను సేకరిస్తుంది. అల్పాహార ర్యాంకింగ్ల కోసం 2025 మే 15 నాటికి 41వేలకు పైగా రేటింగ్లను ప్రాసెస్ చేయగా, వాటిలో సుమారు 24,000 రేటింగ్లను సరైనవిగా, విశ్వసనీయమైనవిగా నిర్ధారించినట్లు సంస్థ తెలిపింది. వాటిని ఫిల్టర్ చేయడానికి తమ వద్ద అధునాతన యంత్రాంగాలు ఉన్నాయని కూడా టేస్ట్ అట్లాస్ పేర్కొంది. □



## చెలి చిట్కా

◆ దుస్తులు ఖరీదుకన్నా వాటి వెరైటీ అవి సరిగా సరి పోయినట్లు వున్నాయో లేదో అనేదానిమీద మీ అందం ఆకర్షణ ఆధారపడుతుంది. ◆ దుస్తులు నలుగురు మెచ్చుకునేలా ధరించడం ఒక కళ.

# సవాళ్లు ఎదురైనా ధైర్యంగా..



వైద్యం మెరుగైంది, వ్యాధులపైన అవగాహన పెరిగింది... అయినా ప్రాణాంతక క్షయపైన పోరాటంలో ఇంకా వెనకబాటే పోషకాహార లోపం వల్ల గిరిజనుల్లో క్షయ కేసులు ఎక్కువ. వ్యాధి తీవ్రతను తగ్గించాలంటే వారి చెంతకు వెళ్లాల్సిందే అనుకున్నారు విశాఖలోని గీతం వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చేపూరు రాజ్యలక్ష్మి. ఈ ఎదురు సవాళ్లు ఎదురైనా... ధైర్యంగా ముందుడుగు వేస్తున్నారు.

భారత వైద్య పరిశోధన (ఐసీఎంఆర్) మండలి దేశవ్యాప్తంగా చేపడుతున్న 'గిరిజన ప్రాంతాల్లో టిబి అధ్యయనం నిర్మూలన' ప్రాజెక్టులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్నారు. గిరిజనులతో సులభంగా మమేకమయ్యేందుకు ఏడుగురు స్థానికులను వాలంటీర్లుగా నియమించుకున్నా. హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల మండలాల్లో దాదాపు 600 గ్రామాల్లో ప్రతి ఇంటికీ క్షయ లక్షణాలున్నాయేమోనని స్క్రీనింగ్ చేశాం. దీనికోసం ఎక్స్రే తీసే ఒక చిన్న పరికరాన్ని పట్టుకుని వెళ్లేదాన్ని. దాన్ని ఇంటర్నెట్ ద్వారా ల్యాప్‌టాప్‌కు అనుసంధానించి, దగ్గరలోని వైద్యులకు డిజిటల్ స్కాన్ పంపేవాళ్లం. అనుమానితుల్ని గుర్తించి, తర్వాత దశలో కఫ పరీక్షకు పంపేవారు వ్యాధి నిర్ధారణ అయినవాళ్లకి స్థానిక వైద్యుల సహకారంతో చికిత్స అందించాం. వైద్యులను సంప్రదించేలా అనుశీలన చేస్తున్నాం. అవసరమైన వారికి పౌష్టికాహారం అందజేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా గిరిజనుల్లో అవగాహన పెరిగిందని జిల్లా అధికారులు మెచ్చుకున్నారు.

**ఆచారంతో ప్రాణం పోయింది!** ఆరోగ్యం బాగోలేకపోతే ముందుగా నాటువైద్యులనే సంప్రదిస్తుంటారు గిరిజనులు. అలా కాకుండా టిబి లక్షణాలుంటే ఆరోగ్య కార్యకర్తల దృష్టికి తీసుకురావాలని సూచించాం. అనుమానితులను గుర్తించడం నేర్పించాం. కొద్దిరోజులకు నాటువైద్యుల వద్దకు వెళ్లేవారి సంఖ్య తగ్గింది. వ్యాధి లక్షణాలు, చికిత్సపై గిరిజనులకు అవగాహనపెరిగింది. ఒకప్పుడు స్క్రీనింగ్ కోసం ఇంటింటికి వెళ్లి 'ఎవరికైనా టిబి లక్షణాలున్నాయా' అని అడిగితే గొడవ పడేవారు. మా వాళ్లకి వ్యాధి తగ్గిపోయిందని, కావాలనే చెడుగా ప్రచారం చేసి కోప్పడేవారు. ఇలాంటి ఘటనలు ఎన్నో. గ్రామ సర్పంచుల సహకారంతో వారికి వివరాలు చెప్పడంతో పరిస్థితి మెరుగుపడింది. మేం గుర్తించిన ఓ బాధితుడికి విశాఖలోని టీబీ ఆసుపత్రికి వెళ్లేందుకు డబ్బుల్లే వంటే ఇచ్చాం. ఆసుపత్రికి వెళ్లాల్సి న రోజు గ్రామంలో ఎవరో చనిపోయారని... ఊరి కట్టుబాట్ల కారణంగా పదిరోజులు బయటకు వెళ్లలేదు. ఆ తర్వాత ఇచ్చిన డబ్బులు ఖర్చయిపోయాయని చెప్పారు. మేమే తీసుకెళ్తామన్నాం. అంతలో అనారోగ్యం కారణంగా స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చని పోయారు. ఆ ఘటన చాలా బాధ కలిగించింది. గత రెండేళ్లలో దాదాపు 200లకు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు. చాలా మందికి ఆధార్ లేక పోవడంతో చికిత్సకు నమోదులో ఇబ్బందులు ఎదురయ్యాయి. వారికి ఆధార్ కార్డులు చేయించాం. మెరుగైన ఫలితాలు రావడంతో ఈ ప్రాజెక్టును ఐసీఎంఆర్ మరో ఏడాది పొడిగించింది.



**నాన్న కల నిజం చేశా!** నాన్న సీతారామయ్య ప్రభుత్వాధికారి. అమ్మ రత్నమ్మ గృహిణి. మాది గుంటూరు. ఇంటర్ వరకూ అక్కడే చదువుకున్నా. కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్, విశాఖలోని ఆంధ్రా వైద్య కళాశాల నుంచి పిజి పూర్తి చేశా. ఆరేళ్లుగా గీతంలో పనిచేస్తున్నా. డాక్టర్ అవ్వాలనుకున్నా ఆర్థిక కారణాలతో ముందుకు వెళ్లలేకపోయారు నాన్న. మాద్వారా ఆయన కలలను నిజం చేసుకున్నారు. మా వారు సుబ్బరాయుడు వైద్యులే. ప్రజా సేవకు ప్రాధాన్యత అందించే కమ్యూనిటీ మెడిసిన్ విభాగం తీసుకున్నా. ఈ ప్రాజెక్టు ప్రారంభమయ్యే సమయానికి మా పాపకు ఏడాదిన్నర. తనను ఇంట్లోనే వదిలి వెళ్లేదాన్ని. మండల కేంద్రాల నుంచి ఇతర గ్రామాలకు వెళ్లడానికి చాలా సమయం పట్టేది కారు వెళ్లని ప్రాంతాలకు ద్విచక్ర వాహనాలపై లిఫ్ట్ అడిగి వెళ్లేదాన్ని. కొన్నిచోట్ల కాలినడకన వెళ్లాల్సి వచ్చేది. రాత్రి ఇంటికి వచ్చేసరికి బాగా పొద్దుపోయేది. అప్పటికి పాప ఏడుస్తుంది. కానీ, ఈ ప్రాజెక్టుద్వారా వస్తున్న మార్పు చూసి కొన్ని ఇబ్బందులూ, త్యాగాలకు సిద్ధమయ్యా! □

# కుచ్చులో ఉపయోగం..



మొక్కజొన్నపొత్తును ఇష్టపడనివాళ్లు దాదాపుగా ఉండరు. వాటి తొక్క తీస్తుంటే పట్టుకుచ్చులా మెరిసే మెత్తటి పీచు కనిపిస్తుంది. దాన్నీ తీసేసి కండెను కాల్చుకుంటాం లేదా ఉడక బెట్టుకుంటాం. కానీ ఆ పీచు రంగులోనే కాదు, ఔషధపరంగా కూడా బంగారం అంటున్నారు ఆహార నిపుణులు.

• మొక్కజొన్న పీచులో క్యాల్షియం, ఐరన్, సోడియం, పొటాషియం, జింక్, క్లోరైడ్, ఇలా మనకు అవసరమయ్యే ఖనిజాలు, విటమిన్లు, ప్రొటీన్లు ఉన్నాయి. దీనితో తయారయ్యే టీపొడర్, సప్లిమెంట్లు అమెరికా, చైనా, టర్కీ వంటి దేశాల్లో బాగా ప్రాచుర్యం పొందాయి. 2 రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వాపు, నొప్పి వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనంకలిగిస్తుంది. 3కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది.

• మూత్రాశయం, మూత్రనాళాల్లో ఇన్ఫెక్షన్లను, కిడ్నీలో రాళ్లు ఏర్పడటం, పిల్లల్లో పక్క తడపటం లాంటి సమస్యలను నిరోధిస్తుంది. 5.మూలిక నివారణలో, కూరగాయల పునరుత్పత్తిలో మొక్కజొన్న పీచును వినియోగించారు. దీనితో మధుమేహం, క్యాన్సర్ వంటి జబ్బులకు మందులు తయారవుతున్నాయి.

•మొక్కజొన్న పీచును నీడలో ఎండబెట్టి, పొడిచేసి భద్రంచేసు కుంటే. ఉడక బెట్టిన గుడ్లు, సలాడ్స్, స్మూతీస్‌లో కాస్త చల్లుకుని సేవించవచ్చు. కానీ దీన్ని అతి కొద్ది మోతాదు లోనే తీసుకోవాలి. ఏం చేయలేం. మరో క్రమంగా తీపి తినాలన్న కోరికను కోరిక తగ్గుతుంది. □

# లక్ష్యం దిశగా అడుగులు..

ఆడపిల్లలుగా పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే ఎన్నో అవాంతరాలు ఎదురుకావొచ్చు. అలాగని ప్రతి చిన్నదానికీ నిరాశపడితే మీరు మరింత బలహీనంగా మారొచ్చు. లక్ష్యం దిశగా నడవాలన్నా, శక్తిని పుంజుకోవాలన్నా.. మీ అలవాట్లను, ఆలోచనా శైలినీ ఇలా మార్చుకుని చూడండి.

◆ చాలామంది తమలో లేనివి ఏంటో గమనించుకోవడం వదిలేసి.. ఇతరులతో పోటీపడుతుంటారు. ఇలాంటి పోలిక, పోటీ మీకు మేలు చేయకపోగా అది దక్కనప్పుడు ప్రతికూల ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఫలితంగా మిమ్మల్ని మరింత నిరాశలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. ఎదుటివారి విజయాన్నీ మనస్ఫూర్తిగా స్వీకరించండి. మీలోని లోపాల్ని బేరీజు వేసుకోండి. మీ బలహీనతల్ని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.

◆ పురుషాధిక్యత, ఇతర సామాజిక పరిస్థితులు మీకెన్నో ఆంక్షల్ని అడ్డుపెట్టొచ్చు. అంత మాత్రాన మీ ప్రయాణాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. దానికోసం మనలోని శక్తిని వందశాతం వినియోగించుకోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే మీ శక్తి సామర్థ్యాల మీద వాస్తవిక అంచాన రావడంతోపాటు, లోటు పాట్లను సరిదిద్దుకునే అవకాశమూ దక్కుతుంది.

◆ విశాల ప్రపంచంలో అవకాశాలు అపారం. వాటిని అందుకోవాలంటే.. ముందు మనపై మనకు నమ్మకం ఉండాలి. ఏదైనా లక్ష్యం చేరుకోవాలను కున్నప్పుడు మాట్లాడాల్సిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. దానికోసం ఎప్పటి కప్పుడు మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవడానికి ప్రయత్నించండి మీరు చేరుకునే మార్గంలో మీకు ఇదెంతో తోడ్పడుతుంది. □



# వాడకంలో జాగ్రత్తలు



మారిన జీవనశైలి వల్ల ఇంట్లో పనులు త్వరగా పూర్తవ్వాలంటే... ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం తప్పనిసరి. మరి వీటిని మన్నికగా, అనుకూలంగా ఉపయోగించాలంటే ఆయా వస్తువులు కొనడానికి ఇచ్చే నిబంధనలు పాటించడమే కాదు... జాగ్రత్తలూ పాటించాలి. అవేంటంటారా?

• అన్నం త్వరగా వంటే ఎలక్ట్రిక్ కుక్కర్ ఉంటే సౌకర్యమే... మరి ఏమాత్రం అజాగ్రత్తగా వాడినా ప్రమాదం ముంచుకు రావొచ్చు. ముఖ్యంగా దీన్ని వాడే ముందు గిన్నె అడుగు భాగంలో తడి లేకుండా చూసుకోవడం తప్పనిసరి. అన్నం పొంగినా, మరకలు పడినా... నీటితో ఎట్టి పరిస్థితిలోనూ కడగొద్దు. కుక్కర్ గిన్నెలను నేరుగా పొయ్యిమీద పెట్టొద్దు. • మిక్సీ గిన్నెలు వాడాక అందులో నీళ్లు పోసి సింకులోనే వదిలేస్తారు కొందరు. దీన్ని వల్ల బ్లేడ్లు పదును పోతాయి. పని పూర్తయ్యాక త్వరగా కడిగి ఆరబెట్టేయండి. లేదంటే కాస్త ఉప్పు వేసి మిక్సీ తిప్పితే మళ్లీ పదునుగా మార తాయి.

• ఇప్పుడు మనం ఫ్రిజ్‌పై ఆధారపడినట్లుగా ఒకప్పటి తరం ఉపయోగించ కపోయి ఉండొచ్చు. అలాగని కనిపించి నవన్నీ ఇందులో నింపేయొద్దు. ముఖ్యంగా వేడి వేడి పదార్థా లను, మూతల్లేని గిన్నెలను ఇందులో ఉంచొద్దు. వాటి తాలూకు వాసనలు మిగిలిన ఆహారానికి పట్టేస్తాయి. ఎప్పుడైనా ఓ నెల రోజులు ఊరెళ్లాల్సి వస్తే... దాన్ని ఆఫ్ చేయొద్దు. అంతకు మించి ఉండాల్సి వస్తే మాత్రం... ఫ్రీజ్‌లోపల తడి, తేమ లేకుండా ఆరనిచ్చి డోర్ వేయండి. లేదంటే ఫంగస్ చేరి కొత్త సమస్యలకు దాకితీస్తుంది.

•. అవెన్ని ఎలా ఉపయోగించాలో ముందు తెలుసుకోండి ముఖ్యంగా అవెన్ సేఫ్ పాత్రల్ని కొనేటప్పుడు తగిన జాగ్రత్త వహించండి. ఆహారపదార్థాల తాలూకు వ్యర్థాలను ఎప్పుడు శుభ్రం చేయండి. ఉప్పు, కాస్త బేకింగ్ సోడా చల్లి కాసేపు వదిలేయండి. ఆపై తడి స్పాంజితో తుడిస్తే సరి. లేదా బౌల్‌లో కాస్త వంటసోడా వేసి నీళ్లను మరిగిస్తే... ఆ ఆవిరి గోడలకంతా పట్టి త్వరగా వదిలిపోతుంది.

• ఏరోజుకారోజు పోగయ్యే దుస్తులను ఉతకడానికి వాషింగ్ మెషీన్ లేకపోతే.... ఇల్లాళ్ల బోలెడంత ఒత్తిడి. అయితే, ఇది సరిగా పనిచేయాలంటే దీన్ని ఉపయోగించే విధానం తెలిసి ఉండాలి. వాడిన ప్రతిసారీ లోపలి రబ్బరు మురికి చేరకుండా శుభ్రం చేసుకోవటం తప్పనిసరి. ప్రతి పది వాష్‌లకు ఒక్కసారైనా కాస్త బేకింగ్ సోడా వేసి డ్రమ్ క్లీన్ చేయాలి. ఏళ్ల తరబడి ఇబ్బంది లేకుండా వాడుకోవచ్చు. □

# నలభైలో అధిక బరువు తగ్గాలంటే ఇలా..

అధికబరువు. ఏ వయసు వారైన సరే. చాలామంది అంగీకరించలేని విషయమిది! అయితే ఎంత వద్దనుకున్నా.. 40 దాటాక చాలామంది మహిళలు క్రమంగా బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు మన శరీరంలో జరిగే మార్పులతో పాటు జీవనశైలి విషయంలో నిర్లక్ష్యంగా ఎలా కారణమని చెబుతున్నారు. మరి, ఈ సమస్యను అధిగమించి ఈ వయసులో ఫిట్ ఉండడం సాధ్యపడదా అంటే.. అదీ మన చేతుల్లోనే ఉంది. ఇందుకోసంకొన్ని నియమాలుపాటించాల్సి ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం..

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే బరువు అదుపులో ఉండాలి. అయితే వయసు పెరుగుతున్నకొద్దీ శక్తి క్షీణించడం వల్ల ఏ పని పైనా దృష్టి పెట్టలేం. వ్యాయామమూ చేయలేం. మరోవైపు జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది క్రమంగా తీపి తినాలన్న కోరికను పెంచుతుంది. ఇలా అటు శరీరానికి శ్రమ



లేక, ఇటు అనారోగ్యపూరిత ఆహారానికి అలవాటు పడడం వల్ల క్రమంగా బరువు పెరుగుతాం.

◆ జీవక్రియల పనితీరు నెమ్మదించడం వల్ల శరీరంలోకి చేరిన కొవ్వులు, క్యాలరీలు కరగడానికి చాలా సమయం పడుతుంది. ఇది క్రమంగా అధిక బరువుకు దారితీస్తుంది.

◆ 40 దాటిన చాలామంది బరువు పెరగడానికి మెనోపాజ్ కూడా ఓ కారణమంటున్నారు నిపుణులు. ఈ వయసులో మెనోపాజ్‌కు చేరువవ్వడం,లేదంటే అప్పటికే ఈ దశలోకి ప్రవేశించడం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్, టెస్టోస్టిరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత అధిక బరువుకు దారితీస్తుంది.

◆. వయసు పెరిగే కొద్దీ ఎముక, కండరాల సామర్థ్యం తగ్గడం వల్ల వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. ఒకవేళ బలవంతంగా చేసినా గాయాలయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఇలా శారీరక శ్రమ లేకపోవడం వల్ల కూడా శారీరక బరువు పెరుగుతాం.

◆ మెనోపాజ్‌కు చేరువయ్యే కొద్దీ వేడి ఆవిర్లు, అర్ధరాత్రి ఉన్నట్లుండి చెమటలు పట్టడం. వంటి సమస్యలొస్తాయి. తద్వారా రాత్రుళ్లు సుఖ నిద్రకు దూరమవుతారు. దీనివల్ల ఒత్తిడి, ఆందోళనలు పెరిగిపోవడం.. జీవనశైలి అదుపు తప్పడం. ఆఖరికి ఇవి అధిక బరువుకు కారణమవుతాయి.అయినా **ఫిట్‌గా ఉండవచ్చు!......** ◆ బాదం పప్పులు, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు వంటి నట్స్‌ని సాయంత్రం స్నాక్‌గా తరచూ తీసుకోవడం మంచిది. తద్వారా ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండి, ఆకలేయకుండా, ఇతర పదార్థాల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

◆ తీసుకునే ఆహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో పాలు-పాలపదార్థాలు, మాంసం, గుడ్లు, వంటివి ముఖ్యమైనవి.



◆ ఫైబర్ అధికంగా ఉండే కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటూ.. ప్రాసెస్డ్, నూనె సంబంధిత పదార్థాలను పూర్తి పక్కన పెట్టాలి.

◆ శరీర బరువును అదుపులో ఉంచుకోవాలంటే వ్యాయామం కీలకం. కాబట్టి వయసు పెరుగుతున్నా వర్కవుట్ చేయడం మానకూడదు. ఈ క్రమంలో స్కాట్స్, లాంజెస్, పుషప్స్, కెటిల్‌బెల్‌తో ఎక్సర్‌సైజ్.. వంటివి రోజూ సాధన చేయాలి ఒకవేళ ఒంటరిగా చేయడం ఇబ్బంది అనుకుంటే జిమ్‌లో చేరచ్చు. 5.సుఖ నిద్ర వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గడంతో పాటు హార్మోన్ల సమతుల్యత పెరుగుతుంది. తద్వారా బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. కాబట్టి రోజూ రాత్రుళ్లు 7-8 గంటలపాటు నిద్ర పోవడం మంచిది.

◆ విటమిన్లలోపాలు కూడా శారీరక సత్తువను కోల్పోయేలా చేస్తాయి. కాబట్టి పోషకాహారం తీసుకోవడంతో పాటు అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా విటమిన్ సప్లిమెంట్స్ వాడడం వల్ల ఫలితం ఉంటుంది. □

# అందరికీ ఆరాధ్యుడు



ద్వాపర యుగంలో భీమునికి తన విశ్వ రూపాన్ని చూపించి, అధిక బలసంపన్నుడయ్యేలా అనుగ్రహించాడు. అర్జునుడు ధ్వజంపై నిలిచి పాండవుల విజయానికి తోడనపడ్డాడు. అందువల్లే అర్జునుడికి కపిధ్వజుడు అనే పేరు వచ్చింది. శివరూపం, విష్ణునామం, బ్రహ్మశక్తి, వాయుతేజం కలగలసిన శక్తిస్వరూపుడు హనుమంతుడు. హనుమ-పంచముఖుడు, ఆ ముఖాలన్నీ మహోజ్వలమైనవే ఆంజనేయుడు, నరసింహుడు, గరుడుడు, వరాహస్వామి, హయగ్రీవుడు.. ఇవే హనుమంతుని పంచముఖాలు. ఆంజనేయుని ముఖం రుద్రాంశ. తక్కిన నాలుగూ విష్ణ్వంశలే. శైవులు, వైష్ణవులు, అద్వైతులు.. అనే భేదం లేకుండా అందరికీ ఆరాధ్యుడయ్యాడు పవనతనయుడు. అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి హనుమంతుడు, విభీషణుడు, కృపుడు (ద్రోణుడి కంటే ముందు కౌరవుల అస్త్ర గురువు), పరశురాముడు ఈ ఏడుగురూ చిరంజీవులు. వీరిని తలచుకుంటే చాలు సర్వవ్యాధులూ నశిస్తాయి. ముఖ్యంగా నిద్రించే ముందు ఎలాంటి భయాలకూ లోనవకుండా, పీడకలలు రాకుండా ఉండటానికి ఆంజనేయుని స్మరించుకుంటాం. భయం కలిగినా, ఉలిక్కిపడినా, కలవరపాటు చెందినా వెంటనే ఆంజనేయుని తలచుకోమని పెద్దలు చెబుతుంటారు. సర్పదోష, గ్రహదోష, విశేషించి శనిదోష నివారణకు ఆంజనేయుని స్తుతిస్తాం. సకల భూత ప్రేత పిశాచ మండలోచ్చాట అని తలచుకుని ధైర్యంగా ఉంటాం. అంటే ఎలాంటి భయాలనైనా హనుమ సమూలంగా పోగొడతాడన్నమాట. □



ఆధ్యాత్మికం

# పిల్లలతో కబుర్లు

**ఇల్లు, ఆఫీసు, పిల్లల స్కూల్ పనులతో రోజంతా బిజీగా ఉంటాం.** అయితే రాత్రి నిద్రపోయే ముందు పిల్లల కోసం కేటాయించిన సమయంలో ఆ రోజు గురించి ప్రశ్నించాలంటున్నారు నిపుణులు. దాంతో వాళ్ల ఆలోచనాతీరును గుర్తించొచ్చు అని చెబుతున్నారు.


+ పిల్లలు జీవితంపై ఆ రోజు ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అడగాలి. ఇది వాళ్ల ఆలోచనలు, భావోద్వేగాలను బయటపడేలా చేస్తుంది. వాళ్ల అవసరాలూ గుర్తించొచ్చు. అలాగే ఆ రోజుల్లో ప్రత్యేకంగా అనిపించిన విషయమేదో అడగాలి. సానుకూల అంశాలతో పాటు ప్రతికూలంగా అనిపించినవీ చెప్పమనాలి వీటినిబట్టి పిల్లల పిల్లలను ప్రశ్నిస్తున్నారా ? మానసికస్థితిని అంచనా వేయొచ్చు. 1 వారిని బాధపెట్టిన విషయాన్ని అడగాలి. ఎదుటి వారివల్ల వారు పడుతున్న ఇబ్బందులతోపాటు వాళ్లలోని భావోద్వేగ మేధస్సునూ గుర్తించొచ్చు. చుట్టూ ఉన్న వ్యక్తులను వారెలా అర్థం చేసుకోగలుగుతున్నారో తెలుసుకోవచ్చు. అలాగే పిల్లల సమస్యలను పరిష్కరిస్తే, తమకంటూ తల్లిదండ్రులు తోడున్నారనే భరోసా, నమ్మకం వాళ్లలో కలుగుతుంది. మనసులోని విషయాలను అమ్మానాన్నతో స్వేచ్ఛగా చెప్పడం అలవరుచుకుంటారు. + ఏదైనా కొత్త విషయం నేర్చుకున్నారేమో అడగాలి. వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నందుకు ప్రశంసించాలి. ఇది వారిని మరిన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతుంది. +ఏదైనా విషయం ఆ రోజు పిల్లలకు ఛాలెంజ్‌గా అనిపించిందేఎలా ప్రశ్నించాలి. దాన్ని సవాల్‌గా తీసుకొని ఎలా దాటొచ్చునేది సలహా ఇవ్వాలి. సమస్య ఎదురైతే ధైర్యంగా నిలబడగలుగుతారు. + కొత్త స్నేహితులతో పరిచయాలు చదివిన పుస్తకం గురించి లేదా వాళ్లకు ఆ రోజు నచ్చిన సంభాషణ వంటివన్నీ పిల్లలతోకబురు చెబుతూనే తెలుసుకోవచ్చు. స్నేహం విలువ, ప్రముఖ వ్యక్తుల గురించి తెలుసుకోవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలుసుకుంటారు. □

# 'వార్ 2' కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో వార్ 2 చిత్రం రానున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు అమాంతం పెరిగాయి. ఇక ఈ టీజర్‌లో ఎన్టీఆర్ లుక్స్, స్టైలింగ్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. ఇక తన కాస్ట్యూమ్స్‌కి, తన పనితనానికి వచ్చిన ప్రశంసలు, అభిమానుల నుంచి వచ్చిన ప్రేమను చూసి వార్ 2 కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా ఆశ్చర్యపోయారు. దేశంలోనే అత్యుత్తమ స్టైలిస్ట్‌గా గౌరవించబడే అనైతా ఈ మేరకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వార్ 2లో మొదటిసారి ఎన్టీఆర్‌తో కలిసి పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో పని చేయడం పూర్తిగా సంతోషాన్ని ఇచ్చింది. ఆయన సెట్స్‌లోకి ఎంట్రీ ఇస్తే ఆ ఎనర్జీ అంతా అందరిలోకి వచ్చేస్తుంటుంది. ఆయనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉందనిపిస్తుంది. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఎంతో ఉల్లాసంగా ఉంచుతారు. ఆపై అతను పోషిస్తున్న పాత్రలో ఎన్నో రకాల లేయర్స్ ఉంటాయి. అందుకే ఎన్టీఆర్ కోసం చాలా లుక్స్ డిజైన్ చేశాం. ఆయన పాత్రలోని స్వభావాన్ని ప్రతిబిం బించేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాం. ఓ లక్ష్యంతో, ఉద్దేశ్యంతో పనిచేసే మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశామని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన చిత్రం వార్2. కియారా అద్వానీ ఈ చిత్రం లో ప్రధాన పాత్రను పోషించారు. ఆగస్టు 14న హిందీ, తమిళం, తెలుగు భాషలలో వార్ 2 భారీ ఎత్తున విడుదల కానుంది.

# '8 వసంతాలు' సెకండ్ టీజర్ రిలీజ్



ఫస్ట్ టీజర్‌తో ఒక సంచలనం సృష్టించిన తర్వాత 8 వసంతాలు చిత్ర నిర్మాతలు ఇప్పుడు సెకండ్ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ మంచి ఎమోషనల్ ఎక్స్ పీరియన్స్ అందించింది. ప్రముఖ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సనీల్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. టీజర్ విజువల్‌గా కవితాత్మక సన్నివేశంతో ప్రారంభమవుతుంది. వర్షంలో తడిసిన అనంతిక, ఊటీకి వచ్చిన కొత్త తెలుగు రచయిత సంజయ్‌ను గమనిస్తుంది. అతను పదాలని ప్రేమతో రాస్తే తడిసిన గులాబీ పువ్వుల్లా వుంటాయి. అదే కసితో రాస్తే పిన్ తీసిన గ్రెనేడ్ లా ఉంటాయి అనే వాయిస్ సంజయ్ పాత్రని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. అమ్మాయిలకి కత్తి పట్టుకుని రౌద్ర రసం చూపేవాడు కంటే కన్నీళ్లు తుడుస్తూ కరుణ రసం చూపించేవాడు అంటేనే ఇష్టం అనే డైలాగ్ యూనివర్సల్ గా కనెక్ట్ అవుతోంది. ప్రేమ చేరుకోవడానికి ఒక గమ్యం కాదు, మనం చేయాల్సిన ప్రయాణం అనే హార్ట్ టచ్చింగ్ లైన్‌తో టీజర్ ముగుస్తుంది. ఇది సినిమా ఎమోషనల్ డెప్త్‌ని తెలియజేస్తోంది. విజువల్‌గా, ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా వుంది. విశ్వనాథ్ రెడ్డి అద్భుతమైన సినిమాటోగ్రఫీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ మనసుని కదిలించే స్కోర్‌తో ఫణీంద్ర నర్సెట్టి అద్భుతమైన సంభాషణలు ప్రాణం పోసుకున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు ఫస్ట్ క్లాస్. అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైన్ సినిమా లీనమయ్యే అనుభూతిని పంచాయి. శశాంక్ మాలి ఎడిటర్‌గా వ్యవహరిస్తుండగా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. అనంతిక సనిల్ కుమార్ అద్భుతంగా కనిపించారు. తన పెర్ఫార్మెన్స్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన కథనంతో, 8 వసంతాలు ఈ మాన్సూన్‌లో పర్ఫెక్ట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం జూన్ 20న థియేటర్లలో విడుదల కానుంది. తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి.

# 'బ్రోకోడ్' చిత్రంలో హీరో, నిర్మాతగా రవి మోహన్



కోలీవుడ్‌లో రవి మోహన్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. ఇన్నేళ్లు హీరోగా అందరినీ మెప్పించిన రవి మోహన్ ఇకపై నిర్మాతగానూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఆయన హీరోగా, నిర్మాతగా రానున్న బ్రోకోడ్ చిత్రానికి సంబంధించిన అప్డేట్ ప్రకటించారు. డిక్కిలూనా, వడక్కుపట్టి రామసామి వంటి చిత్రాలతో ప్రసిద్ధి చెందిన కార్తీక్ యోగి దర్శకత్వంలో ఈ బ్రోకోడ్ రానుంది. నలుగురు ప్రముఖ మహిళా నటులతో పాటు ప్రముఖ నటుడు ఎస్.జె. సూర్య కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు. పోర్ తోజిల్ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించిన కలైసెల్వన్ శివాజీ, యానిమల్, అర్జున్ రెడ్డి వంటి విజయాలను అందించిన హర్షవర్ధన్ ఈ ప్రాజెక్ట్ కోసం పని చేయనున్నారు. ఎడిటర్‌గా ప్రదీప్ ఇ. రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎ. రాజేష్ వ్యవహరించనున్నారు. స్లాప్ స్టిక్ కామెడీ అంశాలతో కూడిన వినోదాత్మక ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని నటుడు రవి మోహన్ స్వయంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి దర్శకుడు కార్తీక్ యోగి మాట్లాడుతూ.. నేను రవి మోహన్‌కి కథ చెప్పినప్పుడు ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. ఆయన ఈ కథను పూర్తిగా ఆస్వాదించారు. కథ విన్న వెంటనే దానిని నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఈ చిత్రంలో స్లాప్ స్టిక్ హాస్యం అధికంగా ఉంటుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా రూపొందిస్తున్నామని అన్నారు. నలుగురు ప్రముఖ మహిళా నటీనటుల గురించి అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది.

# నేను దెయ్యంలా ఉన్నాను: జానీ లీవర్

బాలీవుడ్ ప్రముఖ హాస్య నటుడు జానీ లీవర్ కుమార్తెగా జేమీ లీవర్‌కి మంచి ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఆమె సినీ ఇండస్ట్రీలోనే కాకుండా వ్యక్తిగతంగానూ తాను ఎదుర్కొన్న వేధింపుల గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. నేను ఒకింత నల్లగా ఉంటాను. శరీర రంగు విషయంలో నేనెప్పుడూ బాధపడలేదు. కానీ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాను. నువ్వు అందహీనంగా ఉన్నావు. దెయ్యంలా ఉన్నావు. ఇండస్ట్రీలో నీకు పని దొరకడం కష్టం



అంటూ నా మొహం మీదే చెప్పారు. జేమీ లీవర్ ఇంకా మాట్లాడుతూ, ఎంతోమంది నన్ను ఎన్నో రకాలుగా మాటలన్నారు. చిన్నతనం నుంచి నా రంగు విషయంలో ఇలాంటి మాటలే వింటున్నా. ఓ దశలో జీవితంలో నేను విజయం సాధించాలంటే ముందు తెల్లగా మారాలని అనుకున్నాను. కానీ ఆ బావన తప్పు అని ఆ తర్వాత అర్థం అయింది. నిజం చెప్పాలంటే ఎంతోమంది ఇలాంటి విమర్శలు ఎదుర్కొంటున్నారు. శరీర రంగు అనేది మన సమాజంలో ఉన్న సమస్య అని జేమీ లీవర్ తెలిపింది.



సారా అలీ ఖాన్ నయా లుక్

# తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంలో సునీల్ స్పెషల్ రోల్

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు మరియు సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమిళ, తెలుగు ద్విభాషా చిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ ముఖ్య పాత్రలో నటించనుండటం గర్వకారణంగా ఉంది. తెలుగు చిత్రసీమలో విభిన్న శైలులలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సునీల్, మర్యాద రామన్న, అందాల రాముడు, పుష్ప వంటి విజయవంతమైన చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన చేరికతో ఈ చిత్రానికి కొత్త ఉత్సాహం మరియు విస్తృత ప్రజా ప్రాచుర్యం లభించనున్నది. ఈ చిత్రంలో సునీల్ పోషించనున్న పాత్ర చాలా ప్రత్యేకమైనది. హాస్యం, హృద్యత, భావోద్వేగాలు మిళితమైన ఈ పాత్ర ఆయన నటనకు మరో కొత్త కోణాన్ని పరిచయం చేయనుంది. ఇది ఆయన సినీ ప్రయాణంలో ఒక విభిన్నమైన మలుపు అని చెప్పవచ్చు. ఈ సందర్భంగా దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ, సునీల్ ప్రేక్షకుల్లోకి దగ్గరయ్యే నటుడు మాత్రమే కాదు, ఒక సహజ నటనకు నిలువెత్తు ఉదాహరణ. ఈ సినిమాలో ఆయన చేయబోయే పాత్ర ఆయన ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నమైనది. ఇది హృదయానికి హత్తుకునే, చాలా సహజమైన పాత్ర అని తెలిపారు. చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను జూన్ 15న విడు దల చేయనున్నారు. అలాగే, ఇంకెంతో మంది ప్రముఖ నటీనటుల వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.



# 'ప్రియా ప్రకాష్' భలే ఉంది రా బాబు ఈ బ్యూటీ

అందాల గేట్లు అమాంతం ఎత్తేసి రచ్చ చేసింది ప్రియా ప్రకాష్ వారియర్. ఇన్నర్ టాటూ ఫోకస్ చేస్తూ గతంలో కెమెరా ముందు గ్లామర్ డోస్ దట్టించింది. దీంతో ఈ స్టైలిష్ ఫొటోస్ చూసి రొమాంటిక్ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. అమ్మడి గ్లామర్ డోస్ చూస్తుంటే వెండితెరపై రెచ్చిపోవడానికి అమ్మడు సిద్ధంగా ఉన్నట్లు హింట్స్ ఇస్తోందని చెప్పుకోవచ్చు. అయితే అవకాశాల కోసం ఇంతలా రెచ్చిపోవాలా? అంటూ కొందరు కామెంట్స్ చేయడం చూడొచ్చు. ఒకే ఒక్క కన్ను గీటుతో దేశ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది ప్రియా ప్రకాష్ వారియర్. ఆమె నటించిన ఒరు అదార్ లవ్ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆకట్టుకోలేక పోయినా కన్నుగీటి కుర్రకారుకు వల వేసింది. కేరీర్ ప్రారంభంలోనే ప్రియాకు ఊహించని రేంజ్ క్రేజ్ దక్కడంతోయూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. దీనికితోడు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఆమె షేర్‌చేస్తున్న ఫొటోస్ అమ్మడిక్రేజ్ పెంచుతున్నాయి.



# బ్లాక్ డ్రెస్‌లో రాశి ఖన్నా అదుర్స్

బ్లాక్ డ్రెస్‌లో మతి పోగొడుతున్న టాలీవుడ్ హీరోయిన్.. వావ్ సూపర్ అంటున్న నెటిజన్ల ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా మనందరికీ సుపరిచితమే. తన ఫస్ట్ మూవీతోనే ఈ బ్యూటీ యూత్ క్రష్‌గా మారిపోయింది. తన అందం, అభినయంతో కుర్రాళ్లను ఫిదా చేసింది. దీంతో ఈ భామకు వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వరుస సినిమాల్లో నటించి మంచి పాపులారిటీ సంపాదించుకున్నది. ప్రజెంట్ ఈ అమ్మడు తెలుగులో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన తెలుసు కదా మూవీలో నటిస్తోంది. అలాగే బాలీవుడ్‌లోనూ వెబ్ సిరీస్, ఐటెం సాంగ్స్‌లో చిందులేస్తూ ఉంది. ఓ పక్క సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ మరో పక్క నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో హీట్ పుట్టించడంతో పాటు ఫ్యాన్స్ ఫాలోయింగ్ కూడా పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా రాశి ఖన్నా తన ఇన్‌స్టాగ్రామ్వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ డ్రెస్సులో దర్శనమిచ్చింది. కళ్లకు కాటుక పెట్టుకోవడంతో ఈ ముద్దుగుమ్మ మరింత అందంగా కనిపించింది. అలాగే వైట్ తెర వెనుక నిలబడి ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. అంతేకాకుండా వాటికి.. బయట అంతా మంచు, లెక్కించదగ్గ చోటంతా నిప్పు అనే క్యాప్షన్ జోడించింది.



# 'చండీ దుర్గమా' చిత్రం షురూ

మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో పాటు నూతన నటీనటులను పరిచయం చేస్తూ హెచ్ బి జె క్రియేషన్స్, మదర్ అండ్ ఫాదర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమా చండీ దుర్గమా. ఈ సినిమాకు జయశ్రీ వెల్ది నిర్మాత. ఒలి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మైను ఖాన్ ఎండీ దర్శకత్వం వహిస్తున్నారు. చండీ దుర్గమా సినిమా పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కమెడియన్ అలీ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కెమెరా స్విచ్ ఆన్ నటుడు చిట్టి చేయగా, ముహూర్తపు సన్నివేశానికి రఘు కారుమంచి దర్శకత్వం వహించారు.



ఈ సందర్భంగా, ప్రముఖ కమెడియన్ అలీ మాట్లాడుతూ, చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా రావడం సంతోషంగా ఉంది. అమ్మవారి కథతో వస్తున్న సినిమా కాబట్టి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలి. ప్రొడ్యూసర్ జయశ్రీకి, డైరెక్టర్ మైను ఖాన్‌తో సహా టీమ్ అందరికీ మంచిపేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. డైరెక్టర్ మైను ఖాన్. ఎండీ. మాట్లాడుతూ, మా చండీ దుర్గమా చిత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి క్లాప్ కొట్టిన అలీకి థ్యాంక్స్ చెబుతున్నాం. రఘు కారుమంచి, చిట్టి కూడా మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగాఉంది. ఇటీవల అమ్మవారి నేపథ్యంగా సినిమాలు రూపొందడం లేదు. సౌందర్య అమ్మోరు, విజయశాంతి చండీ సినిమా తర్వాత అమ్మవారి కథతో సినిమా రాలేదు. ఇప్పటి ట్రెండ్‌కు అనుగుణంగా, ఈతరం ప్రేక్షకులకు నచ్చేలా డార్క్ థీమ్‌లో సరికొత్త స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్‌తో చండీ దుర్గమా చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం థియేటర్స్ కు ప్రేక్షకులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో థియేటర్స్‌కు ఆడియెన్స్‌ను రప్పించేలా చండీ దుర్గమా సినిమా మేకింగ్‌ను డిజైన్ చేస్తున్నాం. కో ప్రొడ్యూసర్ ఒలీ చెప్పిన ఒక పాయింట్ ఆధారంగా ఈ చిత్ర కథను నేను రాశాను. ఇటీవల కాలంలో ఇలాంటి కాన్సెప్ట్ రాలేదు. చండీ దుర్గమా సినిమా ఒక మాస్టర్ పీస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత జయశ్రీ వెల్ది మాట్లాడుతూ, అమ్మవారి నేపథ్యంతో ఒక మంచి కథతో చండీ దుర్గమా సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. మన తెలుగు ఆడియెన్స్ అమ్మవారి నేపథ్యంగా వచ్చిన చిత్రాలను ఎంతో ఆదరించారు. మా సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇస్తారని ఆశిస్తున్నాం. హై క్వాలిటీ మేకింగ్‌తో మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులు, ప్రతిభ గల కొత్త నటీనటులతో చండీ దుర్గమా సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు. సినిమాటోగ్రాఫర్ వైఎస్ కృష్ణ మాట్లాడుతూ, చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మా మూవీని విజువల్స్ పరంగా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని నమ్ముతున్నాం.

10-6pg10exLE.qxd:10-6pg10exLE.qxd 1/1/02 6:04 AM Page 1



ఆట

## మహిళల హాకీలో బెల్జియంపై
# భారత్ విజయం

న్యూఢిల్లీ: భారత జూనియర్ మహిళా హాకీ జట్టు బెల్జియంపై అద్భుతమైన విజయంతో యూరప్ పర్యటనను ప్రారంభించింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని హాకీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, విల్రిజ్క్ప్లీన్‌లో జరిగిన ఆటలో భారత జట్టు 3-2 తేడాతో విజయం సాధించింది. ఈ పోరులో బలమైన బెల్జియం జట్టును భారత్ చిత్తుగా ఓడించింది. తద్వారా ఈ లీగ్‌లో గోల్ కీపర్ నిధి నేతృత్వంలోని టీమిండియా అదిరే బోణీ కొట్టింది. ఈ పోటీలో, గీతా యాదవ్ (11వ నిముషం) ద్వారా భారత్ గోల్‌ను ప్రారంభించింది. అయితే, రెండవ క్వార్టర్‌లో, ఆతిథ్య బెల్జియం మేరీ గోయెన్స్ (25వ నిముషం) ద్వారా స్కోరును సమం చేసింది. ఆ వెంటనే లూయిస్ వాన్ హెక్కే (34వ నిముషం) గోల్ చేయడంతో బెల్జియం ఆధిక్యంలోకి వెళ్లింది. భారత్ తిరిగి పోరాడుతూ వచ్చింది, సోనమ్ (40వ నిముషం) స్కోరును సమం చేసింది. భారత్ దాడిని కొనసాగించడంతో ఆ ఒత్తిడి ఫలించింది, ఆ



తర్వాత లాల్తాంట్లు వాంగి (45వ నిముషం) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చింది. ఆ తర్వాత, భారత జూనియర్ మహిళల హాకీ జట్టు బెల్జియంకు మరో గోల్‌ను సమం చేయనివ్వకుండా విజయంతో నిష్క్రమించింది. ఇక ఈ నెల 10న జరిగే యూరోపియన్ పర్యటనలో భారత్ తన రెండవ మ్యాచ్‌లో బెల్జియంతో తలపడనుంది.

## నేషన్స్ లీగ్ ఛాంపియన్‌గా పోర్చుగల్

న్యూఢిల్లీ: స్పెయిన్‌పై నాటకీయ షూటౌట్ విజయం తర్వాత పోర్చుగల్ నేషన్స్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచింది. 2024-2025 యుఇఎఫ్ఎ నేషన్స్ లీగ్ ఫైనల్ పోర్చుగల్ మరియు స్పెయిన్ మధ్య సోమవారం ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ట్రోఫీని జోడించాలని లక్ష్యంగా క్రిస్టియానో రొనాల్డో నేతృత్వంలోని పోర్చు గల్, స్పెయిన్ పోటీ పడ్డాయి, పెడ్రి మరియు నికో విలియమ్స్ ద్వారా స్పెయిన్ పోర్చుగల్‌తో తలపడటంతో ఈ ఉత్కంఠభరితమైన పోరు ప్రారంభమైంది. ఈ జంట గోల్‌తో పోర్చుగల్‌కు దగ్గరగా వచ్చారు. కానీ ప్రతిష్టంభనను ఛేదించలేకపోయారు. తొలి అర్ధభాగంలో 21వ నిమిషంలో జుబిమెండి గోల్ చేయడంతో స్పెయిన్ ఆధిక్యంలోకి వెళ్లింది. కేవలం ఐదు నిమిషాల తర్వాత, 26వ నిమిషంలో, నునో మెండిస్ అద్భుతమైన గోల్ చేసి పోర్చుగల్ స్కోరును సమం చేశాడు. తొలి అర్ధభాగం చేయడంతో స్పెయిన్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. రెండవ అర్ధభాగంలో, స్పెయిన్ పెద్దగా అవకాశాలను సృష్టించలేకపోయింది. క్రిస్టియానో రొనాల్డో గోల్ చేసి పోర్చుగల్‌ను 2-2తో




తిరిగి తీసుకువచ్చాడు. ఆట చివరి క్షణాల్లో, రొనాల్డో గాయపడ్డాడు. అతనికి ప్రత్యామ్నాయంగా ఆడాల్సి వచ్చింది. 90 నిమిషాల తర్వాత కూడా ఆట టైగానే ఉంది. దీంతో అదనపు సమయంలో మొదటి అర్ధభాగంలో గోల్స్ నమోదు కాలేదు. అదనపు సమయంలో రెండవ అర్ధభాగంలో, యమల్‌ను ప్రత్యామ్నాయంగా ఆటలోకి తీసుకున్నారు. అదనపు సమయంలో కూడా గోల్స్ నమోదు కాకపోవడంతో, మ్యాచ్ పెనాల్టీలకు దారితీసింది. దీంతో డియోగో కోస్టా అల్వారో మొరాటా నుండి షూటౌట్ సేవ్ చేయడం ద్వారా 5 -3 షూటౌట్ విజయాన్ని సాధించింది.

## ఆర్చరీ ప్రపంచ కప్.. తొలిసారి ఒక్క పతకం లేకుండా
# భారత్ ఆర్చర్ల రిటర్న్

న్యూఢిల్లీ: ఆర్చరీ ప్రపంచ కప్-2025, స్టేజ్ 3లో భారత ఆర్చర్లు ఘోర వైఫల్యం చెందారు. చెత్త ప్రదర్శనతో వారు పోటీ నుండి ఒక్క పతకం కూడా గెలుచుకోకుండానే తిరిగి వచ్చారు. మహిళ, పురుషుల ఆర్చరీ జట్లు తొలిసారి ఒక్క పతకాన్ని కూడా సాంధించకపోవడం గమనార్హం. టర్కీలోని అంటాల్యాలో ముగిసిన ఈ ఈవెంట్‌లో ధీరజ్ బొమ్మదేవర, అతాను దాస్, పార్థ్ సలుంఖేలతో కూడిన పురుషుల రికర్వ్ జట్టు, మధుర ధమన్‌గోంకర్, చికిత తనిపర్తి, జ్యోతి సురేఖ వెన్నంలతో కూడిన మహిళల కాంపౌండ్ త్రయం ఈ పోటీలో పేలవ ప్రదర్శన ఇచ్చిన భారతీయులుగా నిలిచారు. కనీసం వారు కాంస్య పతక పోటీల్లో కూడా విజయం సాధించ లేక ఓటమిపాలయ్యారు. వ్యక్తిగత ఈవెంట్లలో చూస్తే, సిమ్రాన్‌జీత్ కౌర్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న ఏకైక రికర్వ్ ఆర్చర్, అక్కడ ఆమె 2020 టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్ దక్షిణ కొరియాకు చెందిన అన్ సాన్ చేతిలో 5-6 తేడాతో ఘోరంగా ఓడిపోయింది. కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్లలో మధుర ధమన్‌గోంకర్, అదితి స్వామి, రిషబ్ యాదవ్ అందరూ క్వార్టర్ ఫైనల్స్‌లోనే ఓడిపోయారు. 2022లో కొలంబియాలోని మెడెల్లిన్‌లో జరిగిన స్టేజ్ 4 తర్వాత భారతదేశం ఆర్చరీ ప్రపంచ కప్ నుండి పతకం లేకుండా తిరిగి రావడం అంటాల్యలో జరిగిన ప్రపంచ కప్‌లో మొదటిసారి. అప్పటి నుండి భారత్ 2023లో నాలుగు ప్రపంచ కప్ దశల్లో, 2024లో మూడు దశల్లో మరియు ఈ సంవత్సరం ప్రారంభంలో అంటాల్యకు ముందు రెండు దశల్లో పోడియంపై ఎల్లప్పుడూ ఒక ఆర్చర్‌ను సాధించింది, పోడియం ముగింపుతో వరుసగా తొమ్మిది ప్రపంచ కప్‌లను సాధించింది. ప్రపంచ కప్ ఫైనల్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటే, భారత్ వరుసగా 11 పోడియం ఫినిషింగ్‌లను సాధించింది. 2022లో మెడెలిన్ స్టేజ్ 4 తర్వాత, మెక్సికోలోని త్లాక్స్‌కాలాలో జరిగిన 2022 ప్రపంచ కప్ ఫైనల్‌లో కూడా భారత్ ఆర్చర్లు పతకం గెలవలేదు.




# పివిఎల్ వేలంలో కాసుల వర్షం

## అత్యంత ఖరీదైన ప్లేయర్లుగా వినీత్
## రూ.22.5 లక్షలకు చెన్నై సొంతం
### శిఖర్‌ను రూ.16 లక్షలకు కొన్న హైదరాబాద్

న్యూఢిల్లీ: ప్రైమ్ వాలీబాల్ (పీవీఎల్) నాలుగో సీజన్ వేలంలో ఆటగాళ్లపై కాసుల వర్షం కురిసింది. ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు పోటీలు పడ్డాయి. కాలికట్ వేదికగా జరిగిన ఈ వేలంలో హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు ప్లాటినం కేటగిరీ నుంచి శిఖర్ సింగ్‌ను రూ.16 లక్షలకు దక్కించుకుంది. అలాగే, అమన్ కుమార్, దీపు వేణుగోపాల్‌ను వరుసగా రూ.11.5 లక్షలు, రూ.5.75 లక్షలకు కొనుగోలు చేసింది. వేలంలో జెరోమ్ వినీత్ సి అందరి దృష్టిని ఆకర్షించాడు. ప్లాటినం కేటగిరీలో అతడిని రూ. 22.5 లక్షలకు చెన్నై బ్లిట్జ్ కొనుగోలు చేసింది. దాంతో లీగ్‌లో తను అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. కాలికట్ హీరోస్ స్థానిక ఆటగాడు షమీముద్దీన్‌ను రూ. 22.5 లక్షలకు దక్కించుకుంది. కొచ్చి బ్లూ స్పైకర్స్ వినీత్ కుమార్‌ను అదే మొత్తానికి కొనుగోలు చేసింది. వేలంలోకి ఆలస్యంగా వచ్చిన బెంగళూరు టార్పెడోస్ గోల్డ్ కేటగిరీ నుంచి జిష్ణు పీవీని రూ.14 లక్షల భారీ మొత్తానికి దక్కించుకుంది. అలాగే, జోయెల్ బెంజమిన్. జె ని రూ.6.5 లక్షలకు కొనుగోలు చేసింది. ఇబిన్ జోస్, రోహిత్ కుమార్ చెరో రూ.5 లక్షలతో అదే జట్టులో చేరారు. చెన్నై బ్లిట్జ్, బెంగళూరు టార్పెడోస్, కోల్‌కతా థండర్ బోల్ట్స్ మధ్య జరిగిన బిడ్డింగ్ వార్ తర్వాత గతంలో కాలికట్ హీరోస్ తరపున ఆడిన వినీత్‌ను చెన్నై రూ.22.5 లక్షలకు దక్కించుకుంది. ప్లాటినం కేటగిరీ నుంచి చెన్నై ఎం. అశ్విన్ రాజ్, సమీర్ చౌదరి (రైట్ టు మ్యాచ్) ఒక్కొక్కరిని రూ.8 లక్షలకు తమ జట్టులో చేర్చుకుంది. అమల్ కె థామస్ రూ.6.5 లక్షలకు కొచ్చి బ్లూ స్పైకర్స్ జట్టులో చేరగా, జస్‌జోధ్ సింగ్‌ను గోల్డ్ కేటగిరీ నుంచి రూ.14.75 లక్షలు పలికాడు. అహ్మదాబాద్ డిఫెండర్స్ షాన్ టి జాన్‌ను (రైట్ టు మ్యాచ్) అట్టిపెట్టుకోవడానికి రూ.11.5 లక్షలు వెచ్చించగా, అంగముత్తు, అఖిన్ జీఎస్ వరుసగా రూ.11 లక్షలు, రూ.10.5 లక్షలకు అదే జట్టులో చేరారు. ఢిల్లీ తూఫాన్స్ జట్టు ప్లాటినం కేటగిరీలో రూ.9 లక్షలకు ఆయుష్‌ను దక్కించుకుంది. గోల్డ్ కేటగిరీలో జార్జ్ ఆంటోనీ రూ.5 లక్షలకు ఢిల్లీ జట్టులో చేరగా, మన్నత్ చౌదరి రూ.6.5 లక్షలకు ఆ టీమ్ సొంతమయ్యాడు. కార్తీక్.ఎ, ల్యాడ్ ఓం వసంత్‌ను ప్లాటినం కేటగిరీలో ముంబై మెటియోర్స్ చెరో రూ.8 లక్షలకు దక్కించుకోగా, గోల్డ్ కేటగిరీలో విపుల్ కుమార్‌ను ముంబై (రైట్ టు మ్యాచ్) రూ.6.25 లక్షలు, సోను, నిఖిల్‌ను ఒక్కొక్కరిని రూ.5 లక్షలకు కొనుగోలు చేసింది. ప్రిన్స్, రామానథన్ ప్లాటినం కేటగిరీ నుంచి రూ.8 లక్షలకు గోవా గార్డియన్స్ జట్టులో చేరారు. అమిత్ ఘోకర్ (రూ.5 లక్షలు) కూడా ఆ జట్టు సొంతమయ్యాడు. పంకజ్ శర్మను కోల్‌కతా థండర్ బోల్ట్స్ గోల్డ్ కేటగిరీలో రూ.6 లక్షలకు కొనుగోలు చేసింది. సృజన్ శెట్టి రూ.5 లక్షలకు కోల్‌కతా టీమ్‌లో చేరాడు.


## ఎటిపి ర్యాంకింగ్స్‌లో
# వరల్డ్ నంబర్ వన్‌గా సిన్నర్
### దిగజారిన భారత్ డబుల్స్ రోహన్ బోపన్న

న్యూఢిల్లీ: ఫ్రెంచ్ ఓపెన్ 2025 ఫైనల్‌లో కార్లోస్ అల్కరాజ్ తన టైటిల్‌ను నిలబెట్టుకున్న తర్వాత, స్పెయిన్ ఆటగాడు అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ర్యాంకింగ్స్‌లో రెండవ స్థానంలో కొనసాగగా, రన్నరప్ జానిక్ సిన్నర్ ప్రపంచ నంబర్ 1గా నిలిచాడు. దీంతో కార్లోస్ అల్కరాజ్ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక భారత్ టెన్నిస్ ప్లేయర్లు గతంలో కంటే ఈ సారి కిందికి పడిపోయారు. భారత్ డబుల్స్ యూకీబాంబ్రీ 6 స్థానాలు ఎగబాకగా, రోహన్ బోపన్న 20 స్థానాలు దిగజారాడు. ఈ మేరకు (ఎటిపి) సోమవారం ర్యాంకింగ్‌ల జాబితాను విడుదల చేసింది. దీని ప్రకారం జాక్ డ్రేపర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ కంటే నాల్గవ స్థానానికి ఎగబాకగా, మూడుసార్లు రోలాండ్ గారోస్ విజేత అయిన నోవాక్ జొకోవిచ్ ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఎపిటి ర్యాంకింగ్స్ టాప్ 10లో జన్నిక్ సిన్నర్ 10880 పాయింట్లతో ప్రపంచ నెంబర్ వన్ స్థానానికి చేరుకోగా, కార్లోస్ అల్కరాజ్ 8850 పాయింట్లతో రెండో స్థానంలోను, 6385 పాయింట్లతో మూడో స్థానంలో అలెగ్జాండర్ జ్వెరెవ్, 4800 పాయింట్లతో జాక్ డ్రేపర్, 4630 పాయింట్లతో నోవాక్ జకోవిచ్ 5వ స్థానంలో, 4560 పాయింట్లతో టేలర్ ఫ్రిట్జ్ 6వ స్థానం, 4485 పాయింట్లతో లోరెంజో ముసెట్టి 7వ స్థానం, 3510 పాయింట్లతో టామీ పాల్ 8వ ర్యాంక్‌లో, 3440 పాయింట్లతో హోల్గర్ రూన్ 9వ ర్యాంక్, 3285 పాయింట్లతో అలెక్స్ డి మినార్ 10వ స్థానంలో ఉన్నాడు. ఇక భారత్ విషయానికి వస్తే డబుల్స్‌ప్లేయర్‌యుకీ బాంబ్రీ 6 స్థానాలు ఎగబాకి 35వ ర్యాంక్‌లో, రోహన్ బోపన్న 20 స్థానాలు పడిపోయి 53వ ర్యాంక్, నాలుగు స్థానాలు దిగజారి 72 ర్యాంక్‌లో ఎన్ శ్రీరామ్, రెండు స్థానాలు జారుకుని 77వ ర్యాంక్‌తో బొల్లిపల్లి రిత్విక్, మూడు స్థానాలు దిగజారి 100వ స్థానంలో విజయ్ సుందర్ ప్రశాంత్, సింగిల్స్‌లో 63 స్థానాలు దిగజారిన సుమిత్ నాగల్ 233వ ర్యాంకు, 8 స్థానాలు ఎగబాకిన ముకుంద్ శశికుమార్ 430వ ర్యాంక్, 15 స్థానాలు ఎగబాకిన కరణ్ సింగ్ 445వ ర్యాంక్‌లోను, 21 స్థానాలు దిగజారిన అర్యన్ షా 483వ ర్యాంక్‌లో ఉన్నారు.



# నాలుగో రోజూ స్టాక్ సూచీలకు లాభాలే..


ముంబై, జూన్ 9: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం సూచీలకు బూస్ట్ ఇచ్చింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ రాణించాయి. దీనికితోడు భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికాలో మెరుగైన జాబ్ డేటా, అమెరికా చైనా మధ్య జరగబోయే వాణిజ్య చర్చల్లో సానుకూల నిర్ణయం వెలువడవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ 25,100 ఎగువన స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల



సంకేతాలతో ఉదయం 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 82,669 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 100 పాయింట్లు లాభంతో 25,103.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 3340 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## జెఎస్‌డబ్ల్యూ నుంచి ఎల్అండ్‌టి ఆర్డర్

ముంబై, జూన్ 9: లార్సెన్ టూబ్రో(ఎల్‌టీ)కు సంబంధించిన హెవీ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ రోజు (సోమవారం) మహారాష్ట్రలో భవాలీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనుల కోసం జెఎస్ డబ్ల్యూ ఎనర్జీ నుంచి భారీ వర్క్ ఆర్డర్‌ను పొందింది. 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్ట్‌లో రిజర్వాయర్లు, సొరంగాలు, భూగర్భ పవర్‌హౌస్‌తో సహా విస్తృతమైన సివిల్ వర్క్స్ ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ మహారాష్ట్రలోని నాసిక్, థానే జిల్లాల్లో ఉంది. వివిధ




చిన్న యూనిట్లను కలిగి ఉన్న ఈ ప్రాజెక్ట్ మొత్తం 1500 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉండేలా రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ పనిలో అప్రోచ్ రోడ్లు, జలాశయాలు, వాటర్ కండక్టర్ సిస్టం, ప్రెషర్ టన్నెల్స్, భూగర్భ పవర్ హౌస్ యూనిట్ నిర్మాణంతో సహా ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని సివిల్ వర్క్స్ ఉంటాయి.

# డార్క్ మోసాలకు చెక్..డార్క్ పాటర్న్స్‌పై కేంద్రం ఫోకస్!

ముంబై, జూన్ 9: ఇ-కామర్స్ సైట్‌ల మాయాజాలానికి చెకపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇ-కామర్స్ సంస్థలకు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. వినియోగదార్లను తప్పుదోవ పట్టించేలా తమ వెబ్‌సైట్‌ల్లో ఏమైనా ప్రకటనలు ఉంటే వాటిని గుర్తించి, తొలగించేందుకు స్వీయ ఆడిట్‌ను నిర్వహించుకోవాలని ఇ-కామర్స్ సంస్థలను సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఆదేశించింది. మూడు నెలల్లోగా ఈ ప్రక్రియ అమలుచేయాలని తెలిపింది. ఈ చర్యల వల్ల ఇకామర్స్ సంస్థలపై వినియోగదారుల్లో విశ్వాసం మరింత బలపడుతుందని తెలిపింది. అనైతిక వాణిజ్య మార్గాలు పాటించడం లేదా వినియోగదార్ల ఎంపిక నిర్ణయాన్ని ప్రభావం చూపించే విధానాలకు తమ ప్లాట్‌ఫామ్‌లు వేదికగా ఉన్నాయా? అనే విషయాన్ని కూడా ఇకామర్స్ సంస్థలు తప్పక పరిశీలించుకోవాలని వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. డార్క్ ప్యాటర్న్స్ నియంత్రణకు సంబంధించిన మార్గదర్శకాలను ఉల్లంఘించాయని కొన్ని ఇకామర్స్ సంస్థలు



ఇప్పటికే సీసీపీఏ నోటీసులు జారీ చేసింది. ఏయే కంపెనీలకు జారీ చేసిందీ మాత్రం వెల్లడించలేదు. వస్తువు లేదా సేవలను అంటగట్టేందుకు అనుసరించే వివిధ పద్ధతులే డార్క్ పాటర్న్స్‌గా వ్యవహరిస్తారు. వినియోగదారుల నిర్ణయాన్ని ప్రభావితం చేయడం, వారిని గందరగోళానికి గురిచేయడం, బలవంతంగా షాపింగ్ చేయించడమే వీటి లక్ష్యం. ఇలాంటి 13 రకాల డార్క్ పాటర్న్స్‌ను సీసీపీఏ గతంలోనే గుర్తించింది. అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఇకామర్స్ సంస్థలకు సూచించింది. ఏదైనా వస్తువును నిర్దేశిత సమయంలో కొనుగోలు చేయకపోతే ఆఫర్‌ను కోల్పోతామని యూజర్‌ను గందరగోళంలోకి నెట్టేయడం ఈ పాటర్న్ ముఖ్య ఉద్దేశం. కొన్ని ప్లాట్‌ఫామ్‌లు యూజర్ల అనుమతి లేకుండా కొన్ని వస్తువులు లేదా సేవలను అదనంగా షాపింగ్ కార్ట్‌కు జోడిస్తుంటాయి. లేదా డొనేషన్, చారిటీ అంటూ పేమెంట్ చెక్‌బాక్స్‌ను యాడ్ చేస్తాయి. ఇవన్నీ కస్టమర్‌కు తెలియకుండానే తన పేమెంట్‌కు జమ అయి తాను కొన్న వస్తువు రేటు కంటే ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. వినియోగదారులకు సేవల కోసం సైన్ అప్ చేసుకోమని సూచించడం, ఆపై దాన్ని రద్దు చేయడానికి వీలు కాకుండా చేయడం మరో ఎత్తుగడ. ఒకవేళ క్యాన్సిల్ చేయడానికి ప్రయత్నించినా అనేక దశలు దాటుకుంటూ వెళ్లాల్సి వస్తుంది. ఫోర్స్‌డ్ యాక్షన్: ఇదోతరహా ట్రిక్కు. కొన్నిసార్లు యూజర్లు అదనంగా వస్తువులను కొనేలా బలవంతం చేస్తారు. లేదా అక్కర్లేని సర్వీసుకు తనకు ఇష్టం లేకపోయినా అంటగడతారు. వారెంటీ, సబ్‌స్క్రిప్షన్ వంటివి ఈ కోవలోకి వస్తాయి. వస్తువును కొనే క్రమంలో వ్యక్తిగత సమాచారాన్ని అవసరం లేకపోయినా తప్పనిసరిగా షేర్ చేయడం కూడా ఫోర్స్‌డ్ యాక్షన్ కిందకే వస్తుంది. కన్ఫామ్ షేమింగ్: ఆడియో, వీడియో, పద బంధాల రూపంలో యూజర్‌ను షేమ్ చేయడం. ఇన్సూరెన్స్ తీసుకోకపోతే ఫ్యామిలీని రిస్క్ పెడుతున్నాం దాతృత్వం పెద్దలకే అనే డైలాగులతో యూజర్‌ను కొనుగోలుకు ప్రేరేపించడం మరో తరహా మోసం. ఏదైనా వెబ్‌సైట్ తమ యాప్ డౌన్లోడ్ చేసుకోమని పదే పదే అడగడం, నోటిఫికేషన్లు ఆన్ చేసుకోమని పదే పదే కోరడం వంటివి ఈ పద్ధతి కిందకు వస్తాయి. ఇంటర్ఫేస్‌లో మార్పుల ద్వారా వినియోగదారుడిని తప్పుదోవ పట్టించడం. తమకు కావాల్సిన యాక్షన్‌కు మాత్రమే కలర్ ఇచ్చి హైలైట్ చేయడం వంటివి ఈ ప్యాటర్న్ కిందకు వస్తాయి.

# ఫుడ్ డెలివరీలోకి ర్యాపిడో..

ముంబై, జూన్ 9: ఫుడ్ డెలివరీ విభాగంలో స్విగ్గీ, జొమాటోలదే రాజ్యం. గతంలో కొన్ని కంపెనీలు ఈ విభాగంలో అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నం చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల పోటీలో నిలవలేకపోయాయి. ఇప్పుడు క్యాబ్ సేవలందిస్తున్న ర్యాపిడో ఈ విభాగంలో ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ కంపెనీ అనుసరించబోయే ఫిక్స్‌డ్ కమీషన్ మోడల్ స్విగ్గీ, జొమాటోను కలవరపరుస్తున్నాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లు నేడు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ప్రస్తుతం ఓలా, ఉబర్ తరహాలో క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ర్యాపిడో ఫుడ్ డెలివరీ విభాగంలోకి త్వరలో అడుగుపెట్టనుంది. ఇందులో భాగంగా రెస్టారంట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం రూ.400లోపు ఆర్డర్లపై రూ.25, రూ.400పైబడిన ఆర్డర్లపై రూ.50 చొప్పున హోటళ్లు/ రెస్టరంట్ల నుంచి కమీషన్ తీసుకోనుంది. అంటే కమీషన్ 815శాతం మధ్య ఉండనుంది. ప్రస్తుతం స్విగ్గీ, జొమాటో 1630 శాతం కమీషన్‌తో పోలిస్తే దాదాపు సగం కావడం గమనార్హం. జులై నెలలో బెంగళూరులో ప్రయోగాత్మకంగా ఈ సేవలకు ర్యాపిడో శ్రీకారం చుట్టనుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ర్యాపిడో యాప్‌లోనే రెస్టారంట్ల లిస్ట్ కూడా కనిపించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఫుడ్ డెలివరీ విభాగంలో స్విగ్గీ, జొమాటో గుత్తాధిపత్యానికి ర్యాపిడో ఫిక్స్‌డ్ కమీషన్ మోడల్ చెక్ పెట్టే అవకాశం ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీంతో మార్కెట్ పాజిటివ్‌గా ఉన్నప్పటికీ.. రెండు కంపెనీల షేర్లు మాత్రం నేడు నష్టాల్లో ముగిశాయి. జొమాటో మాతృ సంస్థ ఎటర్నల్ షేరు విలువ ఎన్ఎస్ఈలో దాదాపు 2 శాతం నష్టంతో రూ.256 వద్ద ముగిసింది. స్విగ్గీ షేరు విలువ 2.63 శాతం నష్టంతో రూ364.90 వద్ద స్థిరపడింది.




# వాణిజ్యం

## సిఇఒకు సహాయకారిగా ఎఐ

ముంబై, జూన్ 9: గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కంపెనీ భవిష్యత్తు నాయకత్వం పనితీరుపై ఆసక్తికర ప్రకటన చేశారు. బ్లూమ్‌బర్గ్ కాన్ఫరెన్స్‌లో పిచాయ్ పాల్గొని మాట్లాడారు. సంస్థ సిఇఒ తదుపరి నిర్ణయాలు తీసుకోవడానికి రోజువారీ కార్యకలాపాల్లో సహాయపడడానికి కృత్రిమమేధ తోడుంటుందని చెప్పారు. ఈ ప్రకటన కృత్రిమ మేధ ఆధారిత ఉత్పాదకత పట్ల గూగుల్ నిబద్ధతను నొక్కి



చెబుతుంది. కృత్రిమ మేధ మానవ నాయకత్వాన్ని భర్తీ చేయడానికి బదులుగా దాన్ని మెరుగుపరుస్తుందనే భావనను పిచాయ్ ప్రకటన బలపరుస్తుంది. ఎగ్జిక్యూటివ్ స్థాయి నాయకత్వంలో కృత్రిమ మేధను వాడడం, శ్రామిక శక్తి అంతటా ఎఐను ఏకీకృతం చేసే గూగుల్ విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ ప్రకటన ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. పిచాయ్ తెలిపిన వివరాల ప్రకారం కార్య నిర్వాహక నిర్ణయాలను ఆటోమేట్ చేయడానికి బదులుగా ఎఐ వ్యూహాత్మక సలహాదారుగా పనిచేస్తుంది. పెద్ద మొత్తంలో డేటాను సేకరించడానికి, వర్క్ ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడానికి, సృజనాత్మక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అన్వేషించడానికి నాయకులను ఎఐ సహాయపడుతుంది. పిచాయ్‌స్వయంగా రిప్లిట్, కర్సర్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కోడింగ్ సాధనాలతో ప్రయోగాలు చేస్తున్నారు. వాటిని వైబ్ కోడింగ్ అని పిలుస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణ ప్రాంప్ట్‌లతో కస్టమ్ వెబ్ పేజీలను సృష్టించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.